Registered No. 1118

ఆంధ్రపత్రిక

విడిప కి అణా.

Founder
K NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S SAMBHU PRASAD

Vol. 28 మదరాసు 26-11-41 బుధవారము MADRAS, WEDNESDAY NOVEMBER 26 1941 ★ No. 234

టి. జి. వారు — ఇంగువ

కుటుంబము లన్నియూ వింగుగూడికి ఆనందముగా భోజనములను చేయుచున్నారు మీరుగూడ యేల చేయగూడదు? నేటినుండియే వాడుడు.

మిస్సర్ TG యింగువ

1 పా, ½ పా, ¼ పా, 1 శేరు, 1 పలం ప్యాకింగులలో వర్తకు లందరివద్ద దొరకును.

వల్లభదాస్ తేజ్‌పాల్,
మద్రాసు

గులాబీ కోల్డ్ క్రీం

అందమునకు, వికాసమునకు, ముఖ్యసాధనము.

ఫాన్సీ కొజాలలోను, ట్యూటులలోను దొరుకును.

BENGAL CHEMICAL,
Calcutta Bombay.

మద్రాసు ఏజంట్లు
యస్. దేశాయి గొండర్ అండ్ కో,
41, బందరు వీధి

చెడుదగ్గులకు త్వరలో ఉపశమనము:

ఎట్లు? దగ్గుపోవువరకు, క్రిములు గల కఫము పడిపోవువరకు గంట, గంటకు ఒక్క టీస్పూన్ "చేంబర్లేన్స్ కాఫ్ రెమిడి" సేవింపుడు మధురమైన రుచి గలది. మత్తుపదార్థములు కలియలేదు. పిల్లలకు, పెద్దలకు సుఖకరమైనది.

చేంబర్ లేన్స్
K కాఫ్ రెమిడీ.

శ్రేష్ఠమైన
కాఫీ, కాఫీపొడరు, టీ & నువ్వులనూనె.
వివరములకు వ్రాయుడు —
పతి కాఫీవర్క్సు, గుంతకల్

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్.

ఫిక్సెడ్ డిపాజిట్లు

3 మా॥ నుండి 6 మా॥ 3%
7 మా॥ నుండి 12 మా॥ 3½%

వడ్డీ చొప్పున తీసుకొనబడును.

ఇతరవివరములు, హెడ్ ఆఫీసుకు గాని, బ్రాంచీలకుగాని వ్రాసి తెలుసుకొనగలరు.

ఆఖరు 4 వ వారము

శ్రీదుర్గాకళామందిరము
బెజవాడ.

27-11-41 గురువారం
మొదలు

కస్తూరీవారి కొత్త తెలుగు టాకీ

అపవాదు

ఇందులో కీ॥ శే॥ శ్రీ సారేపల్లి శేషయ్యగారి నిర్యాణ రీలును, బ్రిటిషు న్యూస్‌లోను వారి తెలుగు యుద్ధవార్తా ఫిల్మ్ గూడ చూపబడును

10—12—41 మొదలు
ప్రతిభావారి తెలుగు టాకీ
పార్వతీ కళ్యాణము



మీ నోటిలో ప్రవేశించు క్రిములనుండి మీ ఆరోగ్యముకొరకై కాపాడుకొనుడ పామాలివ్ టూత్‌పేస్టును వాడుడు. దీనిలో క్రిమి సంహారిణియగు "టి-ట్రీ నూనె"యు, అధికముగా నురుగు కలుగజేయు యితర రహస్య దినుసులు గలవు.

టి-ట్రీ ఆయిల్, కార్బాలిక్‌కన్న నూరురెట్లు అధికమైన క్రిమిసంహారిణి ఐనను మంటపుట్టదు పామాలివ్ నురుగు అధిక గుణమిచ్చును ఏలనన, దానంతటది 350 రెట్లు అధికమగును.

అందువలననే పామాలివ్ టూత్‌పేస్టు, పండ్ల అన్నిభాగములను శుభ్రపర్చి, తెలుపుజేసి, పాలివ్ చేయుటే కాక నోటియందలి క్రిములను కూడ చంపును.

నేడే ఒక ట్యూబ్ కొనుడు. నెం. 3

శుభ్రమైన, తెలుపైన, ఆరోగ్యమైన పండ్లకు, చిగుళ్లకు

యీ క్రొత్తది వాడుడు.



పోడిమికి ¼ అ॥ ము మాత్రం బ్రష్‌మీదవేసి వాడుడ

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

తిరుత్తణిలో
కార్తిక కృత్తిక మహోత్సవము

భరణి దీపదర్శనము — సోమవారం 1-12-1941
కార్తిక దీపదర్శనము — మంగళవారం 2-12-1941

తిరుత్తణికి చౌక మూడవతరగతి రిటర్న్ టికట్లు దిగువ కనుబరచియుండు స్టేషనులనుండి తక్కువ చార్జీలకు యివ్వబడును.

యీ దిగువ కనుబరచిన స్టేషనులనుండి మూడవతరగతి రిటర్న్ చార్జీలు

	రూ.	అ.	పై.		రూ.	అ.	పై.
మదరాసు స్టేషనులు	1	13	0	తిరువళ్లూరు	0	14	0
పెరంబూరు	1	11	0	కడంబత్తూరు	0	12	0
పిల్లివాక్కం	1	8	0	మణూరు	0	9	6
కొరట్టూరు	1	7	0	తిరువాలంగాడు	0	8	6
అంబత్తూరు	1	6	0	మోసూరు	0	6	6
ఆవడి	1	4	0	అరక్కోణం	0	5	3
పట్టాభిరాం	1	3	0	నగరి	0	5	0
తిన్నూరు	1	2	0	పుత్తూరు	0	9	6
సెవ్వాపేట్ రోడ్డు	1	0	0				

ఈ టికెట్లు 1941 సంవత్సరం డిసెంబరు నెల 1,2 తారీఖులలో యివ్వబడును.

తిరుగు ప్రయాణము — టికెట్లు తీసిన రోజునుండి నాల్గవరోజు రాత్రి 12 ఘంటల లోపల ముగించుకొనవలయును.

ఈ టికెట్లు తీసుకొన్నవారు ప్రయాణీకులను తోసిపోవు అన్ని M S M. రైల్వే బండ్లలో ప్రయాణము చేయవచ్చును

3 సం॥లకు పైబడి 12 సం॥ లోపుగా వయస్సుగల పిల్లలకు అర్ధచార్జీ

ఏ ఏ స్టేషనులలో యాత్రీకపన్ను వసూలించబడునో అది పెద్దవారికి ఒక అణా చొప్పున పైచెప్పిన చార్జీలలో చేర్చబడియున్నది

తిరుత్తణి కృత్తిక మహోత్సవమునకు పోవు ప్రయాణీకుల సౌకర్యమును అనుసరించి మదరాసు సెంట్రల్ స్టేషన్‌నుండి సాయంత్రం 6-25 ఘంటలకు బయలుదేరు నెం 37 అరక్కోణం పాసెంజర్ 1941 డిసెంబరు నెల 1-వ తేది సోమవారమునాడు అరక్కోణంలో నిలుపుదలలేక తిరుత్తణికి 9-10 ఘంటలకు చేరునట్లు యేర్పాటు చేయబడి యున్నది

తిరుత్తణికి కార్తిక కృత్తికప్పుడు విజయం చేయండి

కొ క్కొ రో కో
కొ క్కొ రో కో

REGD
KOLA
TRADE MARK

నాడు - నేడు
అనాదిని
కొండల కరిగి
కోనలు తిరిగి
అమూలిక
కనుగొనబడెను.

నేడు
అవని అంతా
అలముకొన్నది
అదియే 'కోలా'

మానవలోకానికి
ఇదే మేలుకొలుపు
మానవదేహానికి
ఇదే తొలి తలపు

తొలిసే బుట్టెన్
ఇలవేల్పై
విలసిల్లెడు "కోడి" మార్కు
'కోలా యూక్లిప్టస్'

కోలా యూక్లిప్టస్
వాడుకతో
ఎటువంటిబాధలూ
తప్పక పోవును.

ఏవ్యాధి కైననూ
పైకి పూయుట
లోనికి సేవించుట.
అంతే!
సుగుణం

●నకిలీలకుపోయిన నల్లడు తిప్పం●

కోలా యూక్లిప్టస్ ఆయిల్

అసలైన - సిసలైన అనాదైన అద్భుత ఔషధం
తరతరాలుగా భూలోకాన్ని ఉద్ధరిస్తున్న అమూల్యరత్నం

హక్కుదారులు —
తటవర్తి నారాయణమూర్తి & సన్సు, ఓబులవరం (ప॥ గో॥)

వాడినవారికి
మంచిలాభము కలుగును



ఎద్దులు లాగుటకు
పవరుతో పనిచేయించుటకు
వీలగునట్లు
తయారుచేయబడినవి

కిర్లోస్కర్ కేన్ క్రషర్సు

ప్రతి విషయములోను నిర్దుష్టముగా తయారుచేయబడి కిర్లోస్కర్ కేన్ క్రషర్లు మిక్కిలి యుత్కృష్టముగా పనిచేయును.

సచిత్రమగు కాటలాగునకు వ్రాసి తెప్పించుకొనుడు —

KIRLOSKAR BROTHERS, LTD.,
KIRLOSKARVADI.

స్టాకిస్టులు—మెస్సర్సు ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్, మద్రాసు అండ్ బెజవాడ బ్రాంచి, మెస్సర్సు కిర్లోస్కర్ బ్రదర్సు లిమిటెడ్, బ్రాంచీ, బెంగుళూరు. మెస్సర్సు రెడ్డిఅండ్ కంపెనీ, తాడిపత్రి మెస్సర్సు వెంగన్న చెట్టి అండ్ బ్రదర్స్, హోస్పేట.

"అబలా-కల్పమ్" స్త్రీవ్యాధులకు అత్యుత్తమమైన ఔషధము

ఎటువంటి దీర్ఘమయిన మట్టుపట్టు ఉసుమువ్యాధులు నివారిస్తుంది. మట్టుకుట్టు నొప్పులకు, గుహ్యాంగములో అప్పుడప్పుడు వచ్చేనొప్పులకు, నడుములలో నొప్పులకు, తలదిమ్ములకు, ఇంకా స్త్రీలు బయటవున్నప్పుడు కలిగే అన్నివ్యాధులకున్నూ దివ్యౌషధము. గర్భస్రావములు కాకుండా చేస్తుంది ఉసుమువ్యాధిని, నిస్సత్తువనూ, అతిగా బయటతిరుగుడాన్నీ, నీళ్లాకిన తరువాత వచ్చే దౌర్బల్యాన్ని పోగొడుతుంది. వెల —12 ఔన్సుల సీసా రు 2—8—0

బల్లారి యేజంటు పుల్లపంత్ రామచంద్రయ్యగారు, జమ్మిమీదు వీధి
మద్రాసు ఆయుర్వేదిక్ ఫార్మసీ, లిమిటెడ్ పో బా 151, యెస్ ప్లనేడ్, మద్రాసు.

కామాగ్నిరసాయనం

మూత్రముతో పోయెడి శుక్లమును నిలిపి, పలుచబడిన వీర్యమును గట్టిపరచి రక్తశుద్ధి, వీర్యవృద్ధి, కండపుష్టి, నరములబిగి, రతి దారుఢ్యమును గలిగించును సీసా 1-కి రు 2-8-0 పోస్టేజితో.

పి. ఆర్. మెడికల్ హాల్, రామచంద్రపురం, తూర్పుగోదావరి

WANTED

WANTED 30 PAID AGENTS throughout Guntur, Narasaraopet, Vinukonda, Sattanapally and Gurzala Tqs, on Rs 30-2½-50 under our Branch Manager Mr P V L Narasimha Sastry, M B (Cal) Registered Physician and Surgeon, Kottapeta, Guntur Apply to The Indian Investment Trust Limited, Ottapalam

అమ్మకము

ఆంగిలో ఐరన్ ¼" × 2½" × 2½" సైజు ఘమారు 90 cwt ల వాసములుగా ఉపయోగింపదగినవి 18 × 25 అ॥ వి 120 కమ్మలు కలవు. పాడవు 2400 రనింగ్ ఫీట్. వివరములకు నెం 1195 c/o ఆంధ్రపత్రిక, మద్రాసు

వేలము

శ్రీ విరుపాక్షేశ్వరస్వామి ఫలపూజా డబ్బియాలం

30-11-41వ తేది సాయంత్రము 3 గంటలకు హంపిలో శ్రీ దేవస్థానము మధ్య రంగమునందు వేయబడును.

హంపి 25-11-41 } వై. నరసింహశాస్త్రి, కర్యకర్తలవారి మేనేజరు

టెండరులు

అనకాపల్లి - చిట్టివలసరోడ్డు 55/0 మొదలు 57/6 మైళ్ల వరకు 2 అంగుళముల మందమున బిటుమెన్ సెమిగ్రౌట్ పైభాగమున వేయుటకు విశాఖపట్టణం (దక్షిణ) జిల్లాబోర్డు ఇంజనీరుగారి చే 1 12 41 వ తేదీ సాయంత్రం గం 5 ల వరకు క్రొత్తగా నీళ్లు టెండర్లు తీసుకొబడి వెంటనే తెరువబడును ఇతర వివరములకు వ్రాసుకొనుడు. జిల్లాబోర్డు ఇంజనీరు, విశాఖపట్టణం (దక్షిణం,) మహారాణిపేట పోస్టు, విశాఖపట్టణం

1942
HOE'S DIARIES
For all— Businessmen, Officers Students, Lawyers & Travellers
— FULL OF — USEFUL INFORMATION
POPULAR AND CHEAP
V. PERUMALL CHETTY & SONS,
Stringer's Street, G T, MADRAS

నోటీసు

చిత్తూరు జిల్లా జడ్జి కోర్టులో
O P No 51 of 1941
మనవుదారు —పాడి యశోదమ్మ.
రెస్పాండెంటు - పాడి మునిరామస్వామిశెట్టి.

పై నెంబరులోని పిటీషనరు మరణించిన తన పెనిమిటికి రావలసిన బాకీలను వసూలు చేయుటకుగాను ఇండియన్ సక్సెషన్ ఆక్టు (925) 372 సెక్షన్ మేరకు తనకు వారసర్టిఫికేట్టు యిప్పించవలెనని కోరుచు మనవు దాఖల్ చేసియున్నందున, సదరు మనవు 2-12-41 తేదీకి విచారణకు వేయబడియున్నది. ఆక్షేపణలున్నవారు తెలుపుకోవచ్చును

చిత్తూరు 25-11-41 } ఎ వెంకటాచార్లు, మనవుదారు ప్లీడరు.

"ఉచితము"

మునేశ్వరుల మహిమ తెలుసుకొనగోరువో మీ యిష్టమైన 5 ప్రశ్నలకు "మహాశక్తి" పూజాఫలన సరియగు జవాబులకు రు 1-4-0 సర్వసిద్ధికి తెలిపెడు పూజా ఖర్చు రు 1/- "మునీశ్వరుల మహత్యం" పుస్తకం

శ్రీ మహాంకాళీ ప్రసన్ మందిర్,
అమదాలవల్స పోస్టు. B N Ry

మహాసూర్యావర్తి

పైత్యరోగాలకు మంచిది
తం॥ 1-కి రు. 5.
ఆర్షరసాయనశాల, ముక్త్యాల.

ఘనసార చందిని

శరీరోగమునకు వజ్రాయుధము ఎరుపు, తెలుపు, పసిమి మొదలగు అంటు శరీరోగములను స్త్రీల కుసుమవ్యాధులను ఖండించును. సీసా 1-కి రు. 1-4-0 పోస్టేజి ప్రత్యేకం. అనుపానమునకు చందినిఅత్తరు సీసా రు 0-8-0

పి. శి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేదసమాజం పెరిదేపి, నెల్లూరుజిల్లా.
నెం. (3)

సంతోషకరమయిన బాల్యము

సంతోషకరమైన బాల్యములో ముఖ్యముగా ఆరోగ్యము కలిగియుండవలెను ఆరోగ్యమైనబిడ్డ ఎల్లపుడు సంతోషముగా నుండును సత్రమవిరేచనమైన ఆరోగ్యముగా నుండును.

Ba Ba Water

బిడ్డలకు సంజీవి
అన్నిచోట్ల అమ్మబడును
ది బాబా వాటర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ
హైదరాబాదు, దక్కన్

నోటీసు
ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

1941 సం॥ డిసెంబరు 1 వ తేదీ లగాయతు యీక్రింది రైళ్లు రద్దుచేయబడును
నెం. 69 అప్ - మచిలీపట్నమునుండి నడివాడకు.
నెం 70 డౌన్ - నడివాడనుండి మచిలీపట్నమునకు
నెం 57 అప్ - మచిలీపట్నమునుండి బెజవాడకు
నెం. 58 డౌన్ - బెజవాడనుండి మచిలీపట్నమునకు

అదే తేదీనుండి మచిలీపట్నమునుంచి బెజవాడకు పోవు నెం 53 అప్ పాసెంజరు మచిలీపట్నములో గం॥ 18-40 లకు బయలుదేరి గం॥ 21-52 లకు బెజవాడచేరును అది ఆ బ్రాంచిలో అన్నిస్టేషన్లవద్దను ఆగును. నెం 48 డౌన్ బెజవాడలో మామూలుగానే గం॥ 18-50 లకు బయలుదేరును కాని మచిలీపట్నమునకు గం॥ 21-50 లకు చేరును ఈ రైలుగూడ ఆ బ్రాంచిలో అన్నిస్టేషన్లవద్దను ఆగును. నర్సారావుపేటనుండి మచిలీపట్నమునకు ప్రయాణముచేయు నెం 44 డౌన్ పాసెంజరు యేమిమార్పు లేకుండ మామూలుగా వడ్లమన్నాడువరకు నడచును కాని పెడనకుండా గం॥ 17-55 లకు, చిలకలపూడినుండి గం॥ 18-6 లకు బయలుదేరి గం॥ 18-13 మచిలీపట్నము చేరును

నెలకు రూ 700/- లు సంపాదించుకొనుడు

మీరు నెలకు రూ 700 లు సంపాదింపవలెననో అమెరికన్ న్యూగోల్డు పజ్నీని సంపాదించుడు ఈ బంగారం గీటురాయిపై బంగారంవలెనుండి, పళ్లెములుగను, తీగలుగాను సాగగొట్టవచ్చును ఈ బంగారంతో చేయబడిన అన్నిరకములు ఆభరణములు మూడ్డ దొరకును పజ్నీకి వెంటనే వ్రాయుడు అభరణముల పూర్తి కాటలాగు, 6 రకములు అమెరికన్ న్యూగోల్డు, ఒరజత ఫార్సీగజలు, ఒరజత గుండీలు, రెండు బొంబాయిఫ్యాషన్ ఉంగరములు, ఒరజత లెబిపోసులు, శాంపిల్సుగా పంపబడును

పల్లు॥ ఉ, ఉల్సాహముగల యేజంట్లకు అన్నిఎఖములు సౌకర్యము లొనంగబడును
పజ్నీకరములు వెంటనే వ్రాయుడు (2-146)

MANAGER,
AMERICAN CORPORATION (M S.) (A Pt M) Amritsar

ఆంధ్రదేశ వార్తలు

కోవెలకుంట్ల

నవంబరు 22 — మొన్నటిదినం జరిగిన కోవెలకుంట్ల పంచాయతీబోర్డు సమావేశంలో శ్రీ కామిని వెంకటరెడ్డిగారు అధ్యక్షులుగను శ్రీ సువ్వల యల్లారెడ్డిగారు ఉపాధ్యక్షులుగను ఏకగ్రీవముగ ఎన్నుకోబడిరి. (స్వ. వి.)

పాలకొండ

నవంబరు 23 — పాలకొండ తాలూకా ఉంగరాడ ప్రాప్రయిటర్సు సుమారు 40 వత్సరములు ప్రాయముకల శ్రీ ఇనుగంటి వెంకట సూర్యారావు బహద్దరువారు సన్నిపాతజ్వర పీడితులై 20 తేదీ సాయంకాలము స్వర్గస్థులైరని తెలుపుటకు చింతిల్లుచున్నాను. (స్వ. వి)

కైకరం

నవంబరు 22 — కైకరం పంచాయతీ బోర్డు స్పెషలు ఆఫీసరు శ్రీ పుల్లెల లక్ష్మీ నరసప్పగారు ఛీమడోలుకు బదిలీ చేయబడిన సందర్భమున ఈనెల 20 వ తేదివ వారికి మిత్రులు అల్పాహారవిం దొసగిరి. శ్రీ లక్ష్మీ నరసప్పగారిని ప్రశంసించుచు పలువురు మాట్లాడిరి. (ఒ. వి.)

ఉప్పులూరు

నవంబరు 20 — కడచినవారం భీమవరం తాలూకా ఉప్పులూరులో విశ్వబ్రాహ్మణ సంఘమున ఒక చితంతు వివాహము జరిగెను. వరుడు బొగడకుర్తి వీరభద్రయ్యగారి కుమారుడు సుబ్బయ్యగారు, వధువు పేరవరం కాపురస్తులు చెట్లూరుసుబ్బయ్యగారికొమార్తె సూరమ్మగారు (ఒ. వి.)

మదనపల్లి

నవంబరు 23 — నేటిదినము సాయంత్రం 5 గంటలకు శ్రీయుత ఇ. యస్. సుబ్రహ్మణ్యము యం. ఎ. గారి అధ్యక్షతను జరిగిన సభలో శ్రీయుత జోగన్ప్రసాద్ రావల్ జీ యం. ఎల్. ఎ. (యు. పి) "సయిని" సంపాదకుడు పత్రికల యభివృద్ధిని, తన స్వానుభవమును గూర్చి విపులముగ నుపన్యసించిరి. (స్వ. వి)

గుంటూరు

నవంబరు 23 — శ్రీ ధన్వంతరి జయంత్యుత్సవములు ఈ పట్టణమునందు 17-11-41 మొదలు 21-11-41 తేదీవరకును పంచాహ్నికదీక్షతో, ఈ సంవత్సరమే నూతనముగా నిర్మింపబడిన శ్రీ రామమోహనాయుర్వేదకళాశాల భవనమున తత్కార్య నిర్వాహకవర్గము వారిచే జయప్రదముగా జరుపబడెను (స్వ. వి.)

తిరుత్తని

నవంబరు 24 — చిత్తూరు జిల్లాబోర్డుఅధ్యక్షులగు శ్రీయుతులు టి. యస్. రామకృష్ణారెడ్డి ఎం ఎల్.ఏ.గారు నిన్నటిదినము సాయంత్రము 3 గంటలకు తిరుత్తని తాలూకాలోని ఆర్కాడుకుప్పము గ్రామమునకు విచ్చేసిరి. ఆర్కాడుకుప్పముతోబాటు పరిసర గ్రామములనుండియు, సుమారు నాలుగైదు వందల ప్రజలు శ్రీ రెడ్డిగారి నెదురొక్కని ఘనమగు స్వాగతమొసంగి సన్మానపత్రమును సమర్పించిరి. (స్వ. వి.)

తిరుచానూరు

నవంబరు 24 - తిరుచానూరులో శ్రీపద్మావతి తాయారు తిరునాళ్లు బ్రహ్మోత్సవము నిన్నటితో పూర్తియైనది. ఆంధ్రపత్రికా కార్యాలయోద్యోగి శ్రీ నీలి సుందరరాజులుశెట్టిగారు మామూలుప్రకారం ఈ సంవత్సరమునుంగు కూడ తాయార్లవారికి నిన్నటిదినం తోటవుల్సవం జరిపించిరి. మద్రాసునందలి అఖిలభారత వైశ్యసంఘమువారు ఈ పదిదినములు వైశ్యులకు సమారాధనలు జరిపిరి (స్వ. వి)

మార్కాపురం

నవంబరు 24 — నిన్నటి సాయంకాలము స్థానిక శ్రీ కొప్పరపు వెంకటక్రిష్ణనిలయం పురపాలయమందు స్థానిక డిస్ట్రిక్టు మునసబు శ్రీ ఎ సాంబశివరావు బి. ఎ. బి. యల్. గారియధ్యక్షతను పై పురపాలయ సభ్యులు సమావేశమై స్థానిక అసిస్టాంటు యెక్సయిజు యిన్స్పెక్టరుగనుండిన శ్రీ జె. యస్ శర్మగారి అకాలమరణమునకు చింతించుచు వారికుటుంబమునకు సానుభూతి తెల్పుచు తీర్మానించిరి.

నిన్నటి సాయంకాలము 5 30 గంటలకు ఈపురం జార్జిస్కూల్ వద్ద స్థానిక డిస్ట్రిక్టు మునసబు శ్రీ ఎ సాంబశివరావుగారి యధ్యక్షతను జరిగిన కోన సత్యనారాయణ స్మారకడా॥ సి. హెచ్ క్రిష్ణమూర్తి, యీదుల నరసిరెడ్డి (అడ్వొకేటు) డా॥ టి. యం తంబుస్వామిపిళ్లై వి. వి. రామచంద్రరావు ప్లీడరు ఏ జార్జిగార్లు ప్రస్తుత మహాసంగ్రామమును గూర్చి విశదీకరించుచు సాన్నిహిత్యమైనన్ని విగ్రహముల ప్రతి ఒక్కరును గూడ ప్రయత్నములలో సహాయపడమని కోరుచు ఉపన్యసించిరి. (స్వ. వి.)

పాలకొల్లు

నవంబరు 24:— పాలకొల్లు మున్సిపల్ ఏరియాలో నర్సాపురం మెయిన్ కెనాల్ రోడ్డు సిమెంటు కాంక్రీటు వేయుటకు గవర్నమెంటువారు శ్రీ కాంట్రిబ్యూషన్ చొప్పున మునిసిపాలిటీవారికి రు 16853 లు గ్రాంటుక్రింద యిచ్చుటకున్నూ సదరు మొత్తములో సగము 31-3-42 తేదీలోగా నున్నూ, మిగతా బాలన్సు 1942-43 సం॥ రములో యిచ్చుటకున్ను గవర్నమెంటువారు ఉత్తరువులు జారీచేసివున్నారు. (స్వ. వి.)

గిద్దలూరు

నవంబరు 23:- నిన్నటిరాత్రి శ్రీ లలిత కళాసభవారి యాజమాన్యమున నొకసంగీత ప్రదర్శనము జరిగినది. అందు నూర్కాపురం వాస్తవ్యులు శ్రీయుత యం. నాగరాజుగారు, ఆంధ్ర, కర్ణాటక, హిందుస్థానీరాగములను వినిపించి ప్రేక్షకజనాదరము నొందిరి.

నిన్నటిరాత్రి తాలూకా ఆఫీసునందు నూర్కాపురం డిప్యూటికలెక్టరుగారి అధ్యక్షతమ జరిగినసభలో కర్నూలువాస్తవ్యులు శ్రీయుత పీటర్సుగారు, యుద్ధపరిస్థితులను వరించి ఉపన్యసించిరి. (స్వ. వి)

ఉరవకొండ

నవంబరు 24: — మూడురోజులుగా జిల్లాకలెక్టరయిన శ్రీ టి. భాస్కరరావు నాయుడు ఐ. సి. యస్. గారు ఇచట కువచ్చి రైతుల స్థితిగతులను పంటలను గుఱించి విచారించిరి. స్థానిక హరిజన హాస్టలు మేనేజింగు కమిటీతో మాట్లాడి వ్యవహారములలోతమ సలహాల నిచ్చి యెంతో యుత్సాహమును గనుపఱచిరి.

నిన్నటిదినం శ్రీపాకం యెర్రప్ప మెమోరియల్ కమిటీవారు సమావేశమై యీ సంవత్సరము డిశంబరునెల ఆఖరువారంలో బాడ్మింటను పోటీ పందెములు జరుపుటకు నిశ్చయించిరి. (స్వ. వి.)

నర్సరావుపేట

నవంబర్ 24:—నిన్న సాయంత్రం 2 గంటలనుండి నర్సరావుపేట శ్రీవిద్యాభివర్ధిని సమాజ తృతీయవార్షికోత్సవము అతివైభవముగ సమాజమందిరమున జరిగినది. శ్రీమతి పి. వి.రంగనాయకమ్మాళు గారు అధిపత్యము వహించిరి. ప్రార్థనానంతరం కే. కనకవల్లి గారు ఆహ్వానసంఘాధ్యక్షురాలు స్వాగతోపన్యాసమొసంగిరి. కార్యదర్శిని తనివేదిక చదవినతరువాత బాలికలనాట్యము గొబ్బిట్టుటయు జరిగెను. బాడట్లవాస్తవ్యులైన శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మగారు శ్రీసంస్థలు, శ్రీవిద్యావశ్యకతవోటింగుసాక్షు మొదలగు విషయములను గురించి యుపన్యసించిరి. ఆటపాటలలో గెలుపొందిన బాలికలకు బహుమతులను ఒసంగిన తర్వాత శ్రీమతి రంగనాయకమ్మాళ్ గారి అంత్యోపన్యాసముతో సభ ముగిసెను. (స్వ. వి.)

నరసాపురం

నవంబరు 24:- ఈమధ్య కురిసినవర్షమ చేత కాబోలు చలిగాలి చాలా ఎక్కువగా వీచుచున్నది. ఈ రోజు ఉదయమున దెరామిటరులో 69 డిగ్రీలువరకు ఉష్ణము తగ్గిపోయి కనపించినది.

నరసాపురములోని హిందూ స్త్రీ పునర్వివాహ సహాయక సంఘముతరపున యిచ్చటి చితంతు శరణాలయములో శ్రీ బొండాడ వెంకటరత్నముగారి సమక్షమున విజయనగరం కాపురస్థులు శ్రీయుత ఉపద్రష్ట భీమయోగి శాస్త్రిగారి పుత్రికయగు శ్రీమతి సూర్యనారాయణమ్మకును, బెజవాడ కాపురస్థులగు తంగెడ రామేశ్వరరాయుడుగారికిని నిన్నరాత్రి పరిణయము శాస్త్రయుక్తముగా జరిగియుండెను. ఉభయులును బ్రాహ్మణ కుటుంబములకు చెందినవారే. అనేకులగు గ్రామస్థులు హాజరై వధూవరులను ఆశీర్వదించిరి. (స్వ. వి)

తాడేపల్లిగూడెం

నవంబరు 24: — ఇచట స్పోర్ట్సక్లబ్బు ప్రారంభోత్సవం సీనియర్ డివ్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్సు పెమ్మరాజు రామచంద్రరావుగారు జరిపినారు. పి. సూర్యనారాయణగారు కాప్టెన్ గా ఎన్నుకోబడిరి.

ఇచట సబుమేజస్ట్రేటుగా ఉన్న వి. డి. మాణిక్యమణి గారి కిచటనే అసిస్టాంటు కమ్మర్షియల్ టాక్సు ఆఫీసరుగా నూర్పు జరిగెను. పి. సత్యనారాయణగారు సబుమేజస్ట్రేటుగా ఛార్జి తీసుకొనిరి. అసిస్టాంటు కమ్మర్షియల్ టాక్సు ఆఫీసరు సి. సూర్యరావునాయుడుగారు ఏలూరు హుజూరు హెడ్ క్లార్కుగా వెళ్లిరి. వారిస్థానంకి మాణిక్యమణిగారు ఛార్జి పుచ్చుకొనిరి. ఈ సందర్భములో యిచటి బాక్ అసోసియేషను వారు గణపవరం వర్తకసంఘంవారుసిబ్బంది యిచటి దివ్యజ్ఞానసమాజంవారు అల్పాహార విందులొనర్చిరి. (స్వ. వి.)

గుంటూరుజిల్లా వ్యవసాయ కూలీలసంఘం

కార్యవర్గ సమావేశము

ఈమని, నవంబరు 24: — ది 23-11-41 వ తేదీ మధ్యాహ్నము తెనాలి కాంగ్రెస్ ఆఫీసులో కాబోతు రామస్వామిగారి అధ్యక్షతక్రింద గుంటూరు జిల్లా వ్యవసాయ కూలీసంఘ కార్యనిర్వాహక కమిటీ సమావేశమై జిల్లాలోని వ్యవసాయ కూలీలను, సభ్యులనుగా చేర్పించుటకు గాను ది 2.2 42 వ తేదీ వరకు గడువుగల్గ యించుచును, వీలైనచోట్లల్లో వెంటనే లేబరు సహకార సంఘాలు పెట్టుటకును, ప్రభుత్వమువారు (తెనాలి ఆర్. డి ఓ గారు) ఏర్పరచిన చిల్లరకొట్టు మాదిరి) చిల్లరకొట్లను, జిల్లా అంతట కొన్ని గ్రామాలకు కూడలిగా యుండేచోట్ల, అలా దుకాణాలు పెట్టి బీదలకు సహాయపడవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుచును, యిప్పటికి షుమారు నెలరోజులనుంచి, ధియోలీ క్యాంపులో యున్న, రాచకీయ ఖైదీలు, పౌరసత్వ హక్కులకు, న్యాయమైన కోరికల కొరకు, ఉపవాసముచున్నందులకు, సానుభూతిని తెలియజేస్తూ, వెంటనే వారి కనీస కోర్కెలను నెరవేర్చవలసినదిగా, ప్రభుత్వమువారిని కోరుచు తీర్మానముల జేసి తెనాలిలో డిసెంబరు 1 న జరుగబోయే ఆదిరాంధ్ర క్రైస్తవ మహాసభ యీ కూలీల ఉద్యమానికి చేదోడుగ ఉంటుందని ఆశిస్తూ ఒక తీర్మానం చేసారు. (ఒ. వి.)

నెల్లూరుకు మద్రాసు హిందుమహాసభనాయకుల రాక

నెల్లూరు, నవంబరు 23:— మద్రాసు హిందూమహాజనసభ ఆఫీసు నుంచి శ్రీయుతులు (1) గణపతి (అడ్వకేటు) (2) పరశురాం జితానంద్ (3) పాండురంగరావు (4) రామనాథంగార్లు నెల్లూరుకువచ్చి హిందూమహమ్మదీయుల ప్రదేశములను యావత్తు శ్రీ పైడా సుబ్బరామయ్య నగైరాలతో సహా గలాటాలు లూటీలు తగలబడిన ఇండ్లు 22-11-41 తనికిచేసి తిర్గి శుద్రాసుకు వెళ్లినారు.

చాకలిపిధిలో పొట్టిపాళెం వీరాస్వామిని యీదినం అరెస్టుచేసినారని తెలుస్తున్నది.

నిన్న నెల్లూరు సబుడివిజనలు మేజస్ట్రేటువారు 38 మంది హిందువులను బేషరతుగా విడుదలచేసినారు.

20 మంది మహమ్మదీయులనుకూడా బేషరతుగా విడుదల చేసినారు. (స్వ. వి.)

వెనుకొండ

నవంబర్ 23:— ఈ డివిజన్ సబ్ కలెక్టరుగానుండిన శ్రీ కె. యం. రాజగోపాలన్, ఐ. సి. యస్. గారు సెలవుపై వెళ్ళినందున, వారిస్థానమునకు నియమింపబడిన, దక్షిణ ఆర్కాడుజిల్లా విళుపురం తాలూకా తహశీల్దారుగానున్న శ్రీ డి. బాలసుందరం పిళ్ళైగారు నిన్నటి యిచటికివచ్చి పనిలో ప్రవేశించిరి.

21-11-41 తేదీరాత్రి 11 గం॥నుండి, తెల్లగారువరకు వర్షము కురిసినది. సుమారు 11/2 పదునల వర్షము వచ్చినది. సుమారువారము రోజులుగాసూర్యరశ్మిలేనట్లే చెప్పవచ్చును అప్పుడప్పుడు తుంపరలు పడుచునే యున్నవి. (స్వ. వి.)

కాకినాడ

నవంబరు 24:- కృశించిపోవుచున్న వేదవిద్య విషయమై చంద్రున కొక నూలుపోగు అనుసామ్యమున వేదమునం దాదరభక్తిసూచనార్థముగా కాకినాడపౌరులు సమర్పణముచేసిన 116 రూపాయలు వేదవిద్యాపారంగతులై వేదార్థప్రవచనమును రమారమి 10 బహిరంగస్థలములో మనోహ్లాదకరముగ గావించిన శ్రీ వేదమూర్తులైన బ్రహ్మశ్రీ ఛిమిడిపాటి సూర్యనారాయణ శాస్త్రుల వారికి నిన్నసాయంకాలము ఈశ్వరపుస్తక భాండాగారములో జరిగిన పౌరమహాసభా సమక్షమున సభాధ్యక్షులును భాండాగారాధ్యక్షులును అగు శ్రీ వెంపటి రామబ్రహ్మంగారు (వకీలు) పారితోషికముగా నొసంగిరి.

నిన్న సాయంకాలము 5 గంటలకు కాకినాడ ఈశ్వరపుస్తక భాండాగారమునందు తత్సంఘాధ్యక్షుడైన శ్రీ వెంపటి రామబ్రహ్మం బి. ఏ బి. ఎల్. గారి యధ్యక్షతక్రింద పౌరమహాసభ జరిగినది తర్కశాస్త్రపారంగతులైన బ్రహ్మశ్రీ శ్రీపాద లక్ష్మీనరసింహశాస్త్రులవారు స్వర్గీయులైనందులకు సభవారి విచారమును తెలియబరచుచు కుటుంబమునకు సానుభూతిని వెలిబుచ్చుచు అధ్యక్షులొకతీర్మానముపఠింపగా అందఱు లేచి ఆమోదించిరి. దేశమునకు ఇటువంటి మహామహులు పోవుచుండుట చాలనష్టమని అధ్యక్షుడును, బ్రహ్మశ్రీ భ. సూర్యనారాయణశాస్త్రులుగారును, శ్రీ బులుసు వెంకటేశ్వర్లుగారును ఉపన్యాసముల జేసిరి. (స్వ. వి.)

వ్యాయామక్రీడలు

కర్నూలు ఆటపందెములు

బహుమతుల ప్రదానము

(స్వకీయవిలేఖరి)

కర్నూలు, నవంబరు 24:— కర్నూలుజిల్లాలోనున్న వివిధపాఠశాలల ఆటపోటి పందెములు మొన్నటిదినం సాయంత్రం ఆఫీసరు క్లబ్బు మైదానములో జరుపబడెను. మదరాసు పోలీసు ఇనస్పెక్టరు జనరలుగారగు ఏ. జే. హాపల్ గారు యీ ఊరిలో మకాం చేయుచున్నందున వారు కూడ ఆటలు చూచుటకు వచ్చియుండిరి. ఆటలలో యెక్కువ వాటియందు గెలుపొందినవారికి యివ్వబడు గ్రిగ్ మెమోరియల్ చాంపియన్ షిప్ కోల్సు హైస్కూలులో చదువు వైమను అను విద్యార్థికి లభించెను. అన్ని పాఠశాలలో ప్రథమస్థానము లభించినందులకు యివ్వబడు పెంట్లండు షీల్డు కూడ కోల్సు హైస్కూలుకే లభించెను. వీరు యీ కప్పును గత 20 సంవత్సరములనుండి గెలుపొందుచున్నారు. జిల్లాజడ్జిగారి భార్యయగు శ్రీమతి రాజం శివరామకృష్ణన్ గారు గెలుపొందినవారికి బహుమతులను పంచిపెట్టిరి.

100 యార్డ్సు డ్యాష్:—1. వైమను (కోల్సు హైస్కూలు కర్నూలు) 2. దేవానందం (మార్కాపురం హైస్కూలు) 3. సూసుం సాహెబు (నంద్యాల మ్యునిసిపలు హైస్కూలు).

2. హడ్లుల్సు:—1. రహింతుల్లా 2. పి. జే. మోసస్ 3. కోటయ్య (కోలుహైస్కూలు, కర్నూలు).

3. క్రికెట్టుబాల్, త్రోయింగ్:—1. టి. సి. మాదన్న (ఆత్మకూరుబోర్డు హైస్కూలు) 2. యం. జే. రామమూర్తి 3. పి. వి. గోపీనాథ్ (కర్నూలు మున్సిపల్ హైస్కూలు)

4. క్వార్టర్ మైలురేసు: 1. వైమను 2. టి. కోటయ్య (కోల్సు హైస్కూలు కర్నూలు) 3. టి. సామ్యుయల్ (కంభం హైస్కూలు)

5. లాంగ్ జంప్:— 1. వెంకటేశ్వర్లు (కర్నూలుమున్సిపల్ హైస్కూలు) 2. జాలచిన్నయ్య (ఆత్మకూరు బోర్డు హైస్కూలు) 3. బాబురావు (కర్నూలుకోల్సుహైస్కూలు)

6. హైజంప్:— 1. యం. జే. రామమూర్తి (కర్నూలు మున్సిపల్ హైస్కూలు) 2. వెలుకొండయ్య (మార్కాపురం బోర్డు హైస్కూలు) 3. (a) బెంజిమిన్ (యస్. పి. జి. హైస్కూలు నంద్యాలు) (b) రహింతుల్లా (కోలుహైస్కూలు కర్నూలు)

7. ఆప్ మైలురేసు:— 1. వైమను (కర్నూలు కోల్సుహైస్కూలు) 2 టి. కోటయ్య, 3. అబ్దుల్ రషీద్ (యస్. పి. జి. హైస్కూలు నంద్యాలు)

8. పుటింగు ది షాట్:— 1. భూమిరెడ్డి (కంభం బోర్డు హైస్కూలు) 2. జావర్ బేగు, 3. బాలచిన్నయ్య, (ఆత్మకూరు బోర్డు హైస్కూలు)

రిలేరేసు:— 1. కర్నూలు కోల్సు హైస్కూలు. 2. నంద్యాలు యస్. పి. జి. హైస్కూలు. 3. కంభంబోర్డు హైస్కూలు.

* * *

భీమవరం ఆటపందెములు

నవంబరు 24:—భీమవరం యు. యల్. సి. యం, హైస్కూలుయొక్క యాజమాన్యమున, భీమవరంపట్టణముకున్నూ, స్కూలుటీముకున్నూ, ఫుట్ బాల్ ఆటపందెములు జరిగెను. స్కూలుటీము, టౌన్ టీమును ఓడించెను. ఆటదమయనమున, శ్రీ డి. గోవిందరాజులునాయుడు (డిస్ట్రిక్టుమునసబు) వి. వెంకటేశ్వరరావు (సర్కిల్ ఇనస్పెక్టరు) గార్లు దయచేసిరి.

భీమవరంటౌన్ హైస్కూలు టీముకున్నూ, రాజమండ్రి గవర్నమెంటు ట్రైనింగుస్కూలుటీముకున్నూ, 'వాలీబాల్' పోటీ పందెములు జరిగెను. (స్వ.వి.)

* * *

అనంతపురం గ్రిగ్ మెమోరియల్ పందెములు

నవంబరు 28:—అనంతపురంజిల్లా సెకండరీ స్కూళ్ల అథిలెటిక్ అసోసియేషన్ వారి యాజమాన్యమున ప్రతిసంవత్సరము జరుగుచుండినట్లే ఈ సంవత్సరంగూడ పదిరోజులుగా జరుగుచుండిన ఆటలపందెములు నిన్నటితో ముగిసెను. జిల్లాలోగల సెకండరీ మిడిలుస్కూళ్లు అన్నిటినుండి విద్యార్థులు వచ్చి ఆటలలో పాల్గొనిరి. అనంతపురం మునిసిపల్ హైస్కూలువారు హాకీ, ఫుట్ బాలు, వాల్ బాల్, క్రికెట్ మొదలగు ఆటలన్నిటియందును గెల్చి జేర్యేరుకప్పులు సంపాదించుటే గాక ఛాంపియన్ షిప్షీల్డు గూడ బడసిరి. వ్యక్తిగా ఎక్కువ ఆటలలో గెలుపొందిన ధర్మవరము హైస్కూలు విద్యార్థి రంజిత్ సింగు అను నతనికి ఈ సంవత్సరము మేటి పతకము లభించినది. బ్యాడ్ మింటన్ కప్ గూడ ధర్మవరము హైస్కూలు పొందెను. అర్ధ మైలు పరుగులో రంజిత్ సింగు మొదటివాడుగను, కోటిబశేసు రెండవవాడుగను పరుగెత్తిరి.

వివిధ పందెములలో గెలుపొందినవారికి నిన్న సాయంకాలము జిల్లా జడ్జి భార్య శ్రీమతి రాజం రామస్వామిగారి అధ్యక్షతను జరిగిన సభలో శ్రీమతి లక్ష్మీభాస్కరరావుగారు బహుమానములు పంచిపెట్టిరి. (స్వ. వి.)

"ఓవల్టిన్"

మీకు శక్తిని, బలమును యిచ్చును

మీరు సరియైన పోషణతో శరీరము, మెదడు, నరములకు బలము సమకూర్చినచో మంచి ఆరోగ్యముగాను, బలిష్టముగాను నుందురు.

ప్రతిదినము ఒక కప్పు "ఓవల్టిన్" పుచ్చుకొనిన బలమగు పోషణ నిచ్చును. అందువలననే "ఓవల్టిన్" ప్రపంచములో వేలకొలది ప్రజలకు ప్రియమైనది. అది వారికి ఆరోగ్యమును, బలమును చేతనత్వము నిచ్చును. కొద్ది దినములు జు ఒక కప్పు "ఓవల్టిన్" పుచ్చుకొని దాని మహత్త్వమును గమనించుడు. "ఓవల్టిన్" మిమ్ముల జబ్బుల నుండి కాపాడు కవచమని జ్ఞాపకముంచుకొనుడు.

శ్రేష్టమైన నానబోసిన బార్లీ, శుద్ధమైనఆవుపాలు, ప్రకృతి సిద్ధమగు మంచి విటమిన్లు గల ఆహారపదార్థములతో తయారుచేయబడిన ప్రకృతి సిద్ధమగు ఆహారము. ఇతర పానీయములను పుచ్చుకొనకుడు.

"ఓవల్టిన్" రుచికరమగు పానీయము. దానిని చల్లగా గాని, వేడిగా గాని పుచ్చుకొనవచ్చును. అంతియే కాక దానిని తయారుచేయుట అతి సులభము. ప్రతి టిన్నులోను దీనిని తయారుచేయువిధము గలదు.

అన్ని స్టోర్లలోను కెమిస్టులవద్దను దొరకును.

'ఓవల్టిన్'

'OVALTINE బలము నొసంగు ఆహార పానీయము'

డిస్ట్రిబ్యూటర్లు:— గ్రహామ్సు ట్రేడింగు కంపెనీ (ఇండియా) లిమిటెడ్, కెయిత్ కెస్ హౌస్, 310/311 లింగిచెట్టివీధి, మద్రాసు, మరియు కలకత్తా, బొంబాయి, కరాచీ, రంగూన్.

OV/49/40

పిల్లలు ఈ అదనపు రక్షణ కోరెదరు

పోడిమికి వెద్ద ట్యూబు కొనుడు

కొలినాస్ (Kolynos) లో జంతువుల క్రొవ్వు లేదు. తయారుచేయునప్పుడు అది మానవ హస్తములతో స్పృశింప బడదు.

పైరిగే పిల్లలకు నోటిలోని క్రిముల ద్వారా దంతములు చెడిపోవు అపాయము ఎల్లప్పుడు ఉండును. ఈ రీతిగా జరుగకుండా మీరు రక్షణ చేకూర్చ వచ్చును. మీ పిల్లలు నిత్యము కొలినాస్‌తో (Kolynos) దంతములను తోముకొనుచుండిన శాస్త్రీయ క్రిమిసంహారి అగు ఈ టూత్ పేస్టు మనోహరముగా శీఘ్రముగా దంతములను పరిశుభ్రపఱచుటే కాకుండా, ప్రాణాపాయకరమగు క్రిములను నిర్మూలము చేయును. కొలినాస్ (Kolynos) టూత్ పేస్టు మనోహరమైన రుచి గలది. అందుచే పిల్లలకు దీనిపై ఇష్టత సులభముగా ఏర్పడును. 323

KOLYNOS
the economical
DENTAL CREAM



ఆంధ్ర ఇన్‌స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్‌లో ఇన్‌సూరు చేయుడు

1941 వ్యాలుయేషన్ సంవత్సరము

అమలులోనున్న వ్యాపారం 1½ కోట్లు

అన్నుల విలువ 34 లక్షలు పైగా

లైఫ్ ఫండు 31 లక్షలకు పైగా

బోనస్ సం॥ 1000-కి రూ. 15లు.

షార్టు అఫీసు:- మచిలీపట్నం.

ఆఫీసులు అన్ని ముఖ్యకేంద్రములలోయున్నవి.

మద్రాసుబ్రాంచి: ఆంధ్ర ఇన్‌స్యూరెన్సు బిల్డింగ్సు, తంబుచెట్టివీధి.

మృత్యువునోటనుండి వెలువడిన విద్యార్థికథ

"కలయో వైష్ణవమాయయో" అన్నట్లుగా ఉంది

కాకినాడ ఉదంతం

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, నవంబర్ 24:—

మృత్యువునోటనుండి వెలువడిన 14 సంవత్సరముల స్కూలుఫైనలు విద్యార్థి కథ నాల్గురోజులనుండి కాకినాడనగరమున వింత వింతగా చెప్పుకొనబడుచున్నది. ఈనిగూఢ కథకు తగుకారణము అగ్రాహ్యమగుచున్నది. 19 వ తేదీ నాటి రాత్రి ఉఱుములు మెఱుపులతోగూడిన వర్షపాత మధికముగానున్న సమయమున, మల్లాది సత్తిలింగం ధర్మముల మేనేజరు శ్రీ శిష్టావఝుల వైద్యనాథంగారి దౌహిత్రుడు కీ॥ శే॥ రావళికొండ సుబ్బారావు ఎం. ఏ. గారి ద్వితీయపుత్రుడు ఆ నిశీథమున తానొక్కడుగా నిద్రించుచుండిన ఏకగదిగల గృహమునుండి లఘుశంకకై బయటికివచ్చిన సమయమున మెఱుపునందు ఒక మనుజునిచూచి జడిసి తిరుగ గదిలోనికిపోయి తలుపుకు గడియవేసికొని పరుండినవాడై యుండినప్పుడు, ఎవరో తలుపుగడియ విరుగజేసి లోపలకు ప్రవేశించెననియు, అటుతరువాత ఏమిజరిగెనో తనకు తెలియదనియు, భూగర్భగదిలో తానుండినట్లు తెలిసికొన్నవాడయ్యెననియు, అచ్చట కత్తులు మొదలగుభయంకరదృష్టి కల్గెననియు, పెద్దగెడ్డముగల మహమ్మదీయునివంటివా డొకడు అతనిని గద్దించి యీ (20 వ తేదీ) రాత్రి చంపివేయుదుమనియు, ఆ కుఱ్ఱవాని తండ్రి వెనుక ఎప్పుడో (14 యేండ్లక్రిందట) యీ మనుజుని పిల్లవానికి పరీక్షలో సైన్సు విషయమునందు మార్కులు వేయలేదనియు ఆ కుఱ్ఱవాడు చనిపోయెననియు అందు చేత చంపుచున్నట్లు యీరాచకొండవారి యబ్బాయితో అమహ్మదీయుడు చెప్పి వెళ్ళిపోయెననియు, పిమ్మట ఘోరాగా నున్నవాని సహాయమున తల్లికి తెలుసున ఒక ఉత్తరము వ్రాసి ఆఫారా యిచ్చేవానిని పోస్టుచేసి పెట్టమనియు, ఈ యుత్తరము పోస్టగునో కాదో అనేసందేహముకల్గి తనకు మరణముధ్రువమని నిశ్చయించుకొని యింగ్లీషున తనయునికి మొదలగు వృత్తాంతమును వ్రాసికొని తన టేబులో వుంచెననియు, అటుపిమ్మట తురకలగోరీలమధ్య తనకు తెలివివచ్చెననియు, అప్పటికి (20 వ తేదీ) రాత్రి 9, 10 గంటలు కావచ్చునని యు, భయానకమున నెమ్మదిగాలేచి మార్గాన్వేషణుడై ఒకదీపము దూరమున కనబడి దానిని చేరి అక్కడనుండి మార్గములో పడెననియు, ఆఫ్లము చామర్లకోట అని ఒకరు తెలియజెప్పగా, తిన్నగా చామర్లకోటకైలుస్టేషనుకు వచ్చి డీసెల్ కారయెక్కి యింటికారాత్రి వచ్చెననియు, కథ చెప్పబడుచున్నది. పైజెప్పబడిన పోస్టు ఉత్తరము చామర్లకోట, కాకినాడ పోస్టు ముద్రలు వున్నవి. ఆ ఉత్తరము 21 వ తేదీ ఉదయమందినది. ఉత్తరమునందును అందరకు తెలియవలెనని వ్రాయబడిన ఇంగ్లీషు కాగితమునందును పైజెప్పబడ్డ వృత్తాంతము కలదు ఈపిల్లవాడు కదలలేని బలహీన స్థితిలో నున్నాడు. అతనిపర్టు, పార్టు తూట్లుపడియుండెను. అతని యెడమభాగము ద్రావకపుకాల్పులు చాల కలవు. రెండుపొదములు బొబ్బలుపొక్కి నిలబడలేనిస్థితిలోనున్నాడు. ఆయింట్లో యల్. ఐ. యం. డాక్టరు చికిత్స చేయుచున్నాడు.

గుంటూరుజిల్లా విద్యార్థులు

ఫాసిస్టు ప్రతికూలంరమహాసభ

శ్రీ కే. యస్. పెట్టిగారి అధ్యక్షత

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, నవంబరు 25:—

నిన్న సాయంకాలము టౌనుహాలులో గుంటూరుజిల్లా విద్యార్థి ఫాసిస్టు ప్రతికూలంరమహాసభ శ్రీయుత కే. యస్. పెట్టి అడ్వకేటు (మంగళూరు) గారి అధ్యక్షత్రక్రింద జరిగెను. శ్రీ యె. గోపాలకృష్ణమూర్తి ఎం. ఏ. ఎల్. ఎల్. బి. గారు సభను ప్రారంభించిరి. శ్రీ డి. నరసింహారావు, ఆహ్వానసంఘ ముతరఫున స్వాగత మిచ్చిరి.

శ్రీ డి. నరసింహారావు, తమ స్వాగతోపన్యాసమందు భారతదేశము పాశ్చాత్యదేశములు "ఫాసీజం" తత్వముతో విపరీతపరిస్థితులు కలుగజేసి ప్రజాసౌభాగ్యమును శాంతిని నాశనము చేయుచున్నదని చెప్పెను. అఖిల భారతవిద్యార్థిసభవారి వైఖరిని, భారతీయ కమ్యూనిస్టులు, ఫాసిజంకు అనుకూలురుగా పనిచేయుచున్నారని ఖండించెను. శ్రీ గోపాలకృష్ణమూర్తి, సభను ప్రారంభించుచు విద్యార్థులు ప్రస్తుత విషయములు బాగుగాచర్చించి, తమ బుద్ధికుశలతతో యే మార్గమవలంబించవలెనో వారే నిర్ణయించి, ప్రజలను అట్టిసన్మార్గములందు త్రిప్పవలెనని కోరిరి.

అధ్యక్షులు కే. యస్. పెట్టిగారు, ఈ సభను సమావేశపరచిన కర్తలను అభినందించుచు, విద్యార్థులు చదువుట మాత్రమేగాక ఈ క్లిష్టపరిస్థితులయందు దేశమును ఆవరించిన ఫాసిస్టు తత్వనిర్మూలనమునకు తోడ్పడవలెననియు, భారతీయ కమ్యూనిస్టువారి విచిత్రవైఖరిని ఖండించిరి. "గాంధి"తత్వము నశించినగాని స్వరాజ్యము చేకూరదని అభిప్రాయము వెలిబుచ్చిరి. కాంగ్రెసు నాయకుల వైఖరినికూడా ఖండించిరి. యుద్ధమున ప్రతివాడు పాల్గొని సహాయము చేసినగాని, ఫాసిజం నిర్మూలము కాదనియు నుడివిరి.

బహిరంగసభ

గుంటూరు, నవంబర్ 24:—

గుంటూరు పట్టణ రాడికలు డెమ్మాక్రటిక్ పార్టీవారి యాజమాన్యమున ప్రస్తుత రాజకీయవిషయముల గూర్చి నిన్న స్వరాజ్యమైదానంలో బహిరంగసభ జరిగెను. శ్రీ గామరాజు పుండరీకాక్షుడుగారు సభ కధ్యక్షత వహించిరి. కామ్రేడు కె. యస్. పెట్టి (మంగళూరు) ఉపన్యసించుచు ప్రస్తుత విషమపరిస్థితులలో కాంగ్రెసు సరియైన మార్గం చూపించనందుకు విమర్శించిరి. ఫాసిజం నాశనం కానిదే ప్రపంచంలో శాంతి వుండదు. ఈయుద్ధయావత్తు ప్రపంచానికి సంబంధించినదని, అందువల్ల భారతదేశము యుద్ధములో పాల్గొని ఫాసిజాన్ని నాశనం చేయాలని చెప్పిరి.

కార్యక్రమము ననుసరించి శ్రీయుతులు యస్. సుబ్రహ్మణ్యంగారు భూగోళశాస్త్రమునకు సంబంధించిన ప్రారంభవిద్యాప్రణాళికను గూర్చియు, తిరుపతి దేవస్థానం హైస్కూలు హెడ్మాష్టరు శ్రీ ఎం. ఎస్. కోటీశ్వరంగారు "ఉపాధ్యాయుడ" అనే విషయమును గూర్చియు, సైదాపేట టీచర్సు కాలేజినుండి వచ్చిన శ్రీ జగన్నాథంగారు "కిండర్‌గార్టెను" పద్ధతిని గూర్చియు శ్రీ విజయానందగారు "అంబులెన్సు కోర్సు"ను గూర్చియు మహోపన్యాసములాడంగ ప్రేక్షకులను మెప్పించిరి. తరువాత ఉపాధ్యాయుల కష్టనిష్ఠురములకు సంబంధించిన కొన్ని తీర్మానములు చర్చించి తీర్మానించుకొనిరి. సమావేశ ప్రారంభసమయమున జిల్లాబోర్డు అధ్యక్షులను శ్రీ రామకృష్ణారెడ్డిగారికిని, జిల్లావిద్యాశాఖాధికారులను సంతాన కృష్ణనాయుడుగారికిని ఉపాధ్యాయవర్గమువారు సన్మానపత్రములను గూడ సమర్పించియుండిరి.

22 వ తేదీ రాత్రి తిరుత్తని బోర్డు గర్ల్సుస్కూలు విద్యార్థినులు గయోపాఖ్యానమును ప్రదర్శించిరి.

కార్యక్రమానంతరం తిరుత్తని రెండు స్కూళ్ళ డెప్యూటీ యిన్సుపెక్టరువారగు శ్రీ యం. యస్. రామస్వామిమొదలియారు బి. ఏ. యల్. టి. గారి యొక్కయు, శ్రీ స్వామిదాసుగారియొక్కయు వందన సమర్పణములతో సభ 22 వ తేదీ రాత్రి 9 30 గంటలకు సాంతముగా ముగింపు గావింపబడింది. (స్వ. వి.)

ప్రాథమికపాఠశాలో పాధ్యాయులమహాసభ

తిరుత్తనిలో సమావేశము

తిరుత్తని, నవంబరు 23:—

చిత్తూరుజిల్లాలోని తిరుత్తనితాలూకా ప్రాథమికపాఠశాలోపాధ్యాయుల మహాసభ యీ నవంబరునెల 21-22 తేదీలు శుక్రశనివారములలో తిరుత్తనియందలి బోర్డు హైస్కూలుహాలులో మిగుల జయాపహముగ జరిగినది. చాలమంది ఉపాధ్యాయులు హాజరైరి.

చిత్తూరుజిల్లాబోర్డు అధ్యక్షులను శ్రీయుతులు టి. ఎస్. రామకృష్ణారెడ్డిగారు బి. ఎ. బి ఎల్. ఎం. ఎల్. ఏ. ప్రథమదివసమగు 21 తేది మధ్యాహ్నము 1-30 గంటకు సరిగా సభకు విచ్చేసి సభా ప్రారంభమహోత్సవమును నెరపి నేటివిద్యావిధానమునుగూర్చియు, ఉపాధ్యాయునికర్తవ్యమునుగూర్చియు గంభీరముగ నుపన్యసించిరి. చిత్తూరు జిల్లా విద్యాశాఖాధికారులగు శ్రీయుతులు టి. పి. సంతానకృష్ణనాయుడు బి-ఎ; ఎల్-టి; గారు ఏతత్వాపఠశా. లాభవనమున అన్ని సెంటరుల ఉపాధ్యాయవర్గముచే తయారించి ఏర్పాటుగావింపబడియుండిన వస్తుప్రదర్శనములకు ప్రారంభోత్సవము నెరపుచును, మహాసభకు రెండురోజులు అధ్యక్షత వహించియును కార్యక్రమములను విజయవంతముగ నెరవేర్చిరి. సమావేశమైన రెండురోజులలోని కార్యక్రమము ననుసరించి శ్రీయుతులు టి. ఎస్. రామకృష్ణారెడ్డిగారు బి. ఎ. బి ఎల్. ఎం. ఎల్. ఏ. ప్రథమదివసమగు 21 తేది మధ్యాహ్నము 1-30 గంటకు సరిగా సభకు విచ్చేసి సభా ప్రారంభమహోత్సవమును నెరపి నేటివిద్యావిధానమునుగూర్చియు, ఉపాధ్యాయునికర్తవ్యమునుగూర్చియు గంభీరముగ నుపన్యసించిరి. చిత్తూరు జిల్లా విద్యాశాఖాధికారులగు శ్రీయుతులు టి. పి. సంతానకృష్ణనాయుడు బి-ఎ; ఎల్-టి; గారు ఏతత్వాపఠశా. లాభవనమున అన్ని సెంటరుల ఉపాధ్యాయవర్గముచే తయారించి ఏర్పాటుగావింపబడియుండిన వస్తుప్రదర్శనములకు ప్రారంభోత్సవము నెరపుచును, మహాసభకు రెండురోజులు అధ్యక్షత వహించియును కార్యక్రమములను విజయవంతముగ నెరవేర్చిరి. సమావేశమైన రెండురోజులలోని

ఆంధ్రకాంగ్రెస్ ప్రచారకసమితి సమావేశము

(స్వకీయవిలేఖరి)

విశాఖపట్నం, నవంబరు 23:—

ఆంధ్రకాంగ్రెస్ ప్రచారకసమితి సమావేశము నిన్న ఉదయం 8 గంటలకు విశాఖపట్టణమున శ్రీ డి. వి. రామస్వామి M. L. A. గారి భవనమున శ్రీ యమ్. జగన్నాథరావు బి॥యో., యల్. యల్. బి. గారి అధ్యక్షతను జరిగెను. సభకు సమితిసభ్యులే కాక సుమారు 40 మంది ప్రసిద్ధప్రచారకులు కూడ హాజరైరి.

వ్యవహర్త శ్రీ రెబ్బాప్రగడ మందేశ్వరశర్మగారు ప్రచారకసమితి పక్షమున నింతవరకు జరిగిన కార్యక్రమమును వివరించుచు 13 నూలువడుకు కేంద్రములు ఆంధ్రదేశమున స్థాపించబడినవనియు, చనిపోయిన కాంగ్రెసు ప్రచారకుల సంస్మరణార్థము కొవ్వూరులో యథాశక్తితో నిర్మింపబడుతున్న మందిరము పూర్తియగుచున్నదనియు, గాంధీజయంతికి సమితిపక్షమున 33 వేల గజముల నూలు సమర్పించి ఆశీర్వచనము పొందినదనియు, జయిలులో నున్నట్టియు, ఇవతలఉన్నట్టియు ప్రచారకుల యోగక్షేమము లరయుటకు చేయుచున్నకృషి మున్నగు వివరముల తెలిపి సమితిపక్షమున ప్రచురింపబడిన అచ్చుప్రతులను సభవారికి పంచిపెట్టిరి.

తీర్మానములు

పీరసంస్మరణమందిర నిర్మాణ నిర్వహణమునకు శ్రీ మందేశ్వరశర్మగారికి సర్వస్వాతంత్ర్యమిచ్చుచును,

ప్రచారసమితి కార్యవర్గంలో సగమందైనా డైరీప్రకారం పనిచేసే ప్రచారకులుండవలెనని విధించుచును,

ప్రచారక సమితిలోని ప్రతిసభ్యుడును అధమం 200 గజములు స్వయంగావడికిన నూలును చందాగా యివ్వవలెనని నిబంధించుచు తీర్మానింపబడి సభవారిచే ఏకగ్రీవముగా ఆమోదింపబడెను.

ఆంధ్రకాంగ్రెస్ ప్రచారకుల, నిర్మాణకార్యక్రమసేవకుల సమావేశము

పిమ్మట ఉదయం 11 గంటలకు ఆంధ్రదేశమునగల కాంగ్రెస్ ప్రచారకులు, నిర్మాణ కార్యక్రమసేవకులు సమావేశమైరి. విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి మున్నగు జిల్లాలనుండి పెక్కుమంది ప్రచారకులు విచ్చేసిరి.

కాంగ్రెసు ప్రచారకుల ప్రస్తుత పరిస్థితులు నిర్మాణ కార్యక్రమము ఒక స్కీముపైన నిర్ణీతకాలంలో తగు ఫలితము లిచ్చునట్లు కాంగ్రెసు సేవకులను డైరీప్రకారం నిర్మించి నడిపించవలెను సూచన ప్రచారకులు చర్చించిరి.

తీర్మానములు

ఆంధ్రజిల్లాలలో కాలనియమము, ఫలితనియమములతో కూడిన ఒక స్కీము నరచించి ఆ ప్రకారం నిర్మాణకార్యక్రమమునందు ప్రచారకవర్గము నియోగించి నాయకవర్గము పనిచేయించవలసిన సమయము వచ్చినదని యిందునగూర్చి గాంధీజీకి స్వయముగా ప్రచారక దృక్పథమును తెలియజేసి అమలుజరుపుటకు వారిని కోరుటకు శ్రీ రెబ్బాప్రగడ మందేశ్వరశర్మగారిని కోరడమైనది. పైసభలో హాజరైనప్రచారకులము ఇందుకు సిద్ధంగాయున్నాము అను తీర్మానము గానించబడి ఏకగ్రీవముగా ఆమోదింపబడెను. ఈ తీర్మానము ప్రచారకులం సూచనగా గాంధీమహాత్మునికి తెలియపరచుచున్నారు.

ఆ-ధ్రరాష్ట్ర జమీన్ రైతు సంఘ సమావేశము

విశాఖపట్నం, నవంబరు 23:—

ఆంధ్రరాష్ట్ర జమీన్ రైతు సంఘ సమావేశము శ్రీ రెబ్బాప్రగడ మందేశ్వరశర్మగారి అధ్యక్షతను విశాఖపట్టణమున నేటి ఉదయం 8 గంటలకు శ్రీ డి. వి. రామస్వామి ఎం. ఎల్. ఏ. గారి భవనమున జరిగెను.

మునగాల ప్రాంతం నుండి శ్రీ రంగారావుగారు, పర్లాకిమిడి జమీన్ రైతు పక్షమున శ్రీ రుక్కా రాజంరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, గేదెల చంద్రయ్యనాయుడుగార్లు సదరసంఘాధ్యక్షులు శ్రీ కృష్ణమూర్తిగారు పిఠాపురం జమీన్ రైతుసంఘాధ్యక్షులు డా॥ టి. సత్యనారాయణగారు మున్నగు సభ్యప్రముఖులు హాజరైరి.

జమీన్ రైతుఉద్యమము, ఆయాయెస్టేట్లలోని పరిస్థితులు మునగాల మందసా మొదలగు యెస్టేట్లలో నేడు జరుగుచున్న అక్రమములు మున్నగు విషయములు యోచింపబడినవి.

తీర్మానము బు

(1) సంఘాధ్యక్షులు ఇటీవల గావించిన మందసా కొండజాతి పరిస్థితుల రిపోర్టును, మందసా జెల్లడి రైతుల రిపోర్టును, ఆమోదిస్తూ ప్రభుత్వము తక్షణమే వాటిని గూర్చి విచారణచేసి సదరు అక్రమములను తొలగించవలెననియు, లేనియెడల న్యాయధర్మమే కాక, తీవ్రమైన అసంతృప్తి కూడ యిందువలన కలుగుననియును,

(2) మునగాల పరిస్థితులను గూర్చి లోగడ బ్రహ్మాయ్యగారు చేసిన తీర్పు ప్రకారం పంచాయితీ నేర్పాటు చేసి వారి నిర్ణయ ప్రకారం అమలుజరుపుకోవలసినదిగా యిటీవల జిల్లా కలెక్టరుగారు గావించిన సూచనలుకూడ నిరాకరించిన యెస్టేటువారి చర్యను యీ సభవారు గర్హించుచు ప్రజావర్గములమధ్య న్యాయమును నిల్పుటకును ప్రజాశాంతిని కాపాడుటకును ప్రభుత్వమునకు గల ప్యారమౌంటుహక్కులను బట్టి తక్షణం ప్రభుత్వం యీ విషయంలో జోక్యం పుచ్చుకొని సదరు తీర్పును అమలుజరుపవలెననియు ఆలాజరుగని యెడల రైతులకు మహా అధర్మము కలుగుటయేగాక వారిలో అలజడి, ఆందోళన హెచ్చుగలవనియు యీసభవారు మదరాసు ప్రభుత్వమునకు తెలియజేసిరి.

(3) ప్రస్తుతపరిస్థితులలో గాంధీజీ ఆదేశమున నడచుచున్న కాంగ్రెసు నాయకత్వము తప్ప దేశమున కితర శరణ్యము లేదనియు, కిసాను ఉద్యమమునకు కూడ యిదిలాభకారియనియు, యీ సభవారు నమ్ముచు యీ సందర్భమున 20-10-41 తేదీని పాకాలలో సమావేశమైన అఖిల భారత కిసాన్ సంఘమువారు గావించిన తీర్మానముతో యీసభవారు అంగీకరించజాలరనియు, ఇందుమూలంగా తెలియజేయడమైనది. (సదరు తీర్మానములు అక్టోబరునెల 23, 24 తేదీలుగల ఆంధ్రపత్రికలో చూడవచ్చును.)

శ్రీ నెల్లూరు వెంకట్రామానాయుడుగారు (జమీన్ రైతు ఎడిటర్) సభకు రాజాలననియు, సభనిర్విఘ్నంగా జరుగవలెననియు, సందేశమును పంపిరి.

విద్యాపన్ను హెచ్చింప వీలులేదు

(౬)

ప్రభుత్వసూచనను విశాఖపట్నం జిల్లాబోర్డు నిరాకరించుట

(స్వకీయవిలేఖరి)

విశాఖపట్నం, నవంబరు 22:—

విశాఖపట్నం జిల్లాబోర్డు సాధారణసమావేశము అధ్యక్షులు శ్రీ పొట్నూరి స్వామిబాబుగారి అధ్వర్యమున నిన్నమధ్యాహ్నం జరిగెను.

కార్యక్రమమునకు ముందు సారిజనసభ్యులగు శ్రీ గోక తమ్మయ్యనాయుడుగారు ప్రసంగించుచు జిల్లాబోర్డుమాజీ అధ్యక్షులగు శ్రీ పి. యల్. యస్. రాజుగారు సత్యాగ్రహము పల్పి కారాగారశిక్ష నవభవించి, తిరిగి వచ్చిరనియు ఇతరజిల్లాబోర్డులలో తమ బోర్డు అధ్యక్షులు కారాగారమునుండి విడుదలయై వచ్చిన తక్షణం వారి పూర్వపు పదవి వారికి మరలనొసంగుచున్నారనియు, అటులనే శ్రీ. పి. యల్. యస్. రాజుగారికి మరల తమఅధ్యక్షుపదవి నిచ్చిసత్కరింపవలెనని శ్రీపొట్నూరి స్వామిబాబుగారిని (ప్రస్తుతఅధ్యక్షులు) యీ బోర్డు సభ్యులను కోరుచున్నాననిరి.

పిమ్మట కాంగ్రెస్ పార్టీకార్యదర్శి శ్రీ కందాళ సర్వేశ్వరశాస్త్రిగారు మాట్లాడుచు తాము చెప్పవలసినది శ్రీ తమ్మయ్యనాయుడు గారే చెప్పిరనియు, హెచ్చుగా త్యాగమొనర్చిన మాజీ అధ్యక్షులు శ్రీ రాజుగారికి తమపదవి నిచ్చి సన్మానింపవలె ననియు నొక్కివక్కాణించిరి. పిమ్మట కార్యక్రమము ప్రారంభించబడెను.

విద్యాపన్ను

"విశాఖపట్నం జిల్లాబోర్డు జ్యూరిస్‌డిక్షనులో ప్రస్తుతము చెల్లింపబడుతున్న భూమిపన్నుపైన రూపాయి 1 కి 2¼ పైసలు విద్యాపన్ను హెచ్చుచేయ ఆజ్ఞాపించుచు మదరాసు ప్రభుత్వమువారు గత సెప్టెంబరు మాసంలో ఒకతాఖీదును పంపిరి" బోర్డువారివిషయమై ఆనెలలో జరిగినసమావేశంలో చర్చించి తమతాలూకావిద్యావిషయ మగు ఖర్చువెచ్చములలో ఆరికక్లుప్తములను ఒనరించే ఉద్దేశంతో తమ జ్యూరిస్‌డిక్షనులో విద్యాపన్నును హెచ్చుచేయుట కిష్టంలేదని ప్రభుత్వమునకు తెలియజేసిరి.

ఇందువెని ప్రభుత్వమువారు తమ పూర్వపు తాఖీదును రద్దుపరచుటకు వీలు లేదనియు, పన్ను హెచ్చుచేయ తీర్మానించవలెననియు, కోరుచు బోర్డువారికి ఉత్తరువు పంపిరి.

నేటి సమావేశంలో బోర్డువారు పై విషయముపై సమగ్రమైనచర్చ సలిపి "ప్రజలపైన ఇప్పటికే పన్నుభారము హెచ్చుగా ఉన్నందున పన్ను హెచ్చింప నిరాకరించుచు, తమ బడ్జెటులో తగు ఫర్దుబాటు లొనరించెదమని తీర్మానించిరి.

మదరాసు కార్పొరేషను పాఠశాలలు

విద్యాసౌకర్యములు సరిగా లేవనుట

కమిషనరు సంజాయిషీ

మదరాసు, నవంబర్ 26:—

మదరాసు కార్పొరేషను సామాన్య సమావేశము నిన్న సాయంకాలం జరిగినపుడు విద్యాశాఖ బడ్జెటు ఆమోదించబడెను. కె. శ్రీరాములునాయుడుగారు పన్నులస్థాయి సంఘమునందు సభ్యులుగ ఎన్నుకొనబడిరి.

1942-43 విద్యాశాఖ బడ్జెటు అంచనాలను జి. రాజమన్నారు. చెట్టిగారు ప్రవేశపెట్టిరి. దీనిలో ఆదాయం రూ 11,48,200 ఖర్చు రూ 11,82,200 ఉండుటచే లోటు రూ 34000 అనుపడెను. క్రొత్త పాఠశాలలు ఏడు స్థాపించుటకు 25 మంది క్రొత్త ఉపాధ్యాయులను నియమించుటకు, కరువుభత్యాలిచ్చుటకు మరో రూ 30000 కావలసియుండెను. కావున రూ 64000. కావలసియున్నది. పేష్టరుల జీతాలవ్యయంలో 2000 వరకు తగ్గించి కుర్చీలు బల్లలు ఖర్చులో రూ 2000 ముత్తం 4000 మిగుల్పుటకు ఏర్పాటు చేయబడెను. మిగిలియున్నలోటు రూ60,000 లకు కార్పొరేషను జనరలు నిధినుండి విద్యాశాఖకు ఇస్తున్న రూ 380,000 లను 4,40000 లుగా పెంచి లోటు పూర్తి చేయవలెనని విద్యాసంఘంవారు నిర్ణయించియుండిరి.

నేటి విపరీతపరిస్థితుల ననుసరించి క్రొత్త స్కీములేవి అమలు జరుపబడలేదనియు, ఇతర విద్యాశాలలందు నేర్పేవిద్యకు కార్పొరేషను నేర్పేవిద్యకు వ్యత్యాసం గలదనియు కార్పొరేషను పాఠశాలల్లో ఆటస్థలాలు సంగీతము, రేడియో యంత్రాలు ఎక్కువయుండుననియు జి. రాజమన్నారు చెట్టిగారు తెలిపిరి.

కార్పొరేషనువారికి గల 146 పాఠశాలలను తణికీ చేయుటకు కొంత సిబ్బందియుండవలెననియు, అద్దెలక్రింద సాలీనారూ83000 ఖర్చుచేయుచున్నారు గావున పాఠశాలలకు క్రమేపి స్వంతభవనములు కట్టించవలెననియు ఎస్. పక్కిరుస్వామి పిళ్లిగారు సూచించిరి.

కార్పొరేషను సభ్యులు తమడివిజనులోని పాఠశాలలు సరిగా పనిచేయుచున్నవో లేదో చూచుచుండవలెనని గోపతి నారాయణస్వామి చెట్టిగారు సూచించిరి.

బాలురు బాలికలకు ఒకే పాఠశాలల నేర్పరచి సహాధ్యాయ పద్ధతి అమలుజరిపిన చాలఖర్చు మిసులునని ఎస్. గోపాలమీనను గారు తెలిపిరి.

కమిషనరు పుల్లారెడ్డిగారు చర్చకు బదులు చెప్పుచు, ఊరికేవచ్చిన వస్తువుయం దభిమాన ముండనట్లే, కార్పొరేషను పాఠశాలలలో ఊరికే చెపుతున్నా ఎక్కువమంది చేరకున్నారనియు, చెప్పే పద్ధతిలోగాని యోగ్యతలోగాని యితర పాఠశాలలకు కార్పొరేషనుపాఠశాలలకు ఏమి వ్యత్యాసంలేదని తనవిద్యాశాఖాధికారులు చెప్పుచున్నారనియు, సౌకర్యము లెక్కువ చేయాలంటే ఖర్చుఎక్కువ చేయాలి, అందుకు కార్పొరేషను సభవారంగీకరింపరనియు తణికీలేనిది దిగువఉద్యోగులు సరిగా పని చేయనిమాట నిజమేకావున తణికీకిబ్బంది ఎక్కువచేయాలనియు తెలిపిరి. మధ్యాహ్నం పిల్లలకు ఉచితంగా భోజనంపెట్టాలంటే 50000 మందికి పెట్టవలసియుండును కావున వీలుండదనిరి నిర్బంధవిద్యావిధానంలో నిజంగా నిర్బంధంచేయ వీలులేకున్నదనియు, చట్టనిబంధనలు సరిగలేవనియు చెప్పిరి. అయినా కార్పొరేషను విద్యాలయాలలో విద్యార్థులసంఖ్య 4000 హెచ్చిందనియు అందులో 2000 నిమ్నజాతులబాలురనియు తెలిపిరి.

జనరలనిధినుండి గ్రాంటు ఎక్కువచేయాలని, ఖర్చులు 4000 తగ్గించాలని సవరణ ఎ. ఆర్. వి. ఆచారిగారు ప్రతిపాదించగ పక్కిరుస్వామిపిళ్లెగారు బలపరిచిరి. సవరణ అంగీకరించబడెను. పాఠశాలలకు భవనములుకట్టించడానికి రూ 2 లక్షలు ఋణంచేయాలని పక్కిరుస్వామిపిళ్లెగారు ప్రతిపాదించినసవరణ ఓడిపోయింది.

మగమేష్టరుల జీతాలు తగ్గించి ఆడమేష్టరుల జీతాలు హెచ్చించాలని ఎస్. వెంకట్రాంగారు సవరణ ప్రతిపాదించిరి స్థిగపుచున ఉద్యోగులజీతాలు తగ్గించరాదని దామోదర నాయుడుగారు ఆక్షేపించిరి. కొంతచర్చ జరిగినపిదప ఎక్కువమంది ఉపాధ్యాయినులనునియమించుట అవసరమని కమిషనరుకి నచ్చజెప్పుటకే యీ సవరణ ప్రతిపాదించితినని వెంకట్రాంగారనిరి. సవరణ ఉపసంహరించుకొనిరి.

కె. వెంకటస్వామినాయుడుగారు, ప్రతిమూలపక్ష నాయకులుచేచి, విద్యాశాఖగారు అన్ని డివిజనులను సరిసమానంగా చూడలేదనియు, తమపక్షం సభ్యులున్న డివిజనులను అశ్రద్ధచేయుచున్నారనియు నుడివిరి. క్రొత్త పాఠశాలలు స్థాపించి క్రొత్త ఉపాధ్యాయులను నియమించునపుడు తమ పార్టీవారినిగూడ కొంత గ్రహించాలని కమిషనరుగారిని కోరిరి.

కమిషనరుగారు లేచి బాధ్యతగల సభ్యులు యిట్లు నిందాగర్భంగా మాట్లాడుట భావ్యంకాదనియు, వారట్లనుటకు కారణాలున్నట్లుకనపడనియు, ఏప్రాంతాన్ని అశ్రద్ధచేయలేదనియు, కొందరినే, అభిమానిస్తున్నామనుట అభిప్రాయం ఎవ్వరికి ఉండరాదు, అట్లైనన్నటికి జరుగకుండునట్లు నాశక్తికొలది పాటుబడెదనని కమిషనరుగారునమ్మబలికిరి.

మేయరుగారుకూడ అటువంటి అభిప్రాయం ప్రబలరాదనియు, అట్లుజరగకుండ కమిషనరుగారు శ్రద్ధవహించెదరనియు చెప్పిరి.

కరువుభత్య బడ్జెటుసూచనలన్నియు అంగీకరించబడెను.

సభజరుగుటకు ముందుగ ప్రత్యేక సమావేశమందు రాజాసర్ రామస్వామి ముదల్యారు పురుల్ల ఆస్పత్రి అభివృద్ధికి రూ 50000 ఋణంచేయుటను తీర్మానం అంగీకరించబడెను.

ఎమెరీగారి ప్రకటన

పండితపంతుగారి విమర్శ

మనప్రయత్నమువలననే స్వాతంత్ర్యము లభింపవలసియున్నది

ధేరాడూన్, నవంబరు 24:—

ప్రపంచమును పంచలింప జేయుచున్నముఖ్యసమస్యలు సంకుచిత భావమువలన నెన్నడు పరిష్కారము కాజాలవు. ప్రపంచమునకు నైతికోన్నతి కలిగింపవలెనని మనము కోరుచున్నాము. ఇట్లుచేయుచో మానవులు సోదరులవలె వ్యవహరించి, పరస్పరము మేలుచేసుకొన వీలగును" అని యిచ్చట మహాసభలో సమవ్యసించుచు సం॥ రాజుల మాజీప్రధాని పండిత గోవిందవల్లభ పంతుగారు చెప్పిరి.

ఆయన యిట్లుచెప్పెను

ప్రపంచములో శాంతిసౌఖ్యము లుండవలెనని మనము కోరుచున్నాము. భయము వలన, ఆకలి బాధవలన నెవ్వరు కష్టపడరాదని మనము కోరుచున్నాము. అన్నిదేశములు స్వతంత్రుగానుండి తమ వ్యవహారములు తాము పరిష్కరించుకొన గలిగినగాని యిది సాధ్యము కాదు. కాంగ్రెస్‌వారు అహింసయందు నమ్మకము కలిగియున్నారు. ఇతరులు హింసయందు నమ్మకము కలిగియున్నారు. అహింస యెంత ప్రశస్తమైనదో మనము రుజువుచేయగలము. మహాత్ముని సలహా మనకున్నది అహింసవలని ప్రపంచకష్టములన్నియు తొలగిపోవును.

ఎమెరీ ప్రకటన

1940 సం॥ ఆగస్టు ప్రకటన అట్లాంటిక్ చార్టరుకంటె తక్కువకాదనియు, ప్రపంచములోగల ప్రతిపక్షములలో అధికవిశేషప్రతిపత్తి ఉత్తమమైనదనియు ఎమెరీగారు చెప్పినదాని విషయమై ప్రస్తావించుచు పండితుడిట్లు చెప్పెను:— భారతీయులను వెళ్లిపోవాలనిచేయుటకు ఎమెరీగారు నవ్వులాటగా మాటలాడుచున్నారు. అట్లాంటిక్ చార్టరు ఏదేశములకు వర్తించునో ఆ దేశములన్నిటిలోను ప్రజలు తమ కిష్టమునచ్చిన రాజ్యాంగవిధాన మేర్పరుచుకొనఫలిసగుచున్నది. స్వాతంత్ర్యము ఒకరు మరియొకరికిచ్చునది కాదు. స్వప్రయత్నముచే దేశప్రజలుదాని నిసాధించుకొనవలెను అని ఎమెరీగారు చెప్పినమాటలు వాస్తవమైనవే కాని అట్లాంటిక్ చార్టరుతోగాని, ఆగస్టు ప్రకటనతోగాని మనకు ప్రసక్తిలేదు. అన్నిదేశములస్థితి మారుచున్నది. ప్రపంచ స్థితిగతులు మనకు అనుకూలముగా పరిణమించుచున్నవి ఈ స్థితిగతులకు తోడు, మనము స్థిరసంకల్పముతో, సర్వశక్తుల ప్రయత్నించితి మేని స్వాతంత్ర్యమును నిరాకరింపగలవా లెవ్వరుంటారు? పరిస్థితులన్నియు ధర్మస్థాపనమునకు అనుకూలమగుచున్నవి. స్వశక్తివలన స్వరాజ్యసౌధమును మనము నిర్మింపబోవుచున్నాము. కాంగ్రెసును బలపరిచి, కాంగ్రెసు ఆజ్ఞలను శిరసావహించుటవలన మనకు స్వాతంత్ర్యము లభింపగలదు. ధైర్యముతో మనము ముందుకు వెళ్లెదము గాక!

నిర్మాణ కార్యక్రమము

సత్యాగ్రహములో కొద్దిమంది మాత్రము పాల్గొనగలరు. కాని ప్రతివారు నిర్మాణ కార్యక్రమములో తమశక్తి ననుసరించి పాల్గొనవచ్చును. కాంగ్రెస్ వారి సిద్ధాంతములు అన్ని జాతులవారికిని, అన్ని మతములవారికిని లాభకరములే. అందరు భారతీయులే. ఒకరికి లాభకరమగునది అందరికి లాభకరమే, ఒకరికి నష్టదాయకమగునది అందరికి నష్టదాయకమే" అని పండిత పంతుగారు చెప్పిరి.

క్రి॥ శే॥

నాగదేవర సూర్యరావుగారు

రామచంద్రాపురం, నవంబర్ 21:—

సుప్రసిద్ధ దేశ

గంటల పంచాంగం

శ్రీ వ్యయ సం॥ మార్గశిర శు॥ నవమి 1941 సం॥ నవంబరు 27 గురు వారం

సూ॥ నవ 8-49 పూర్వా రా 10-56 శే వర్జ్యం ఉ 6-30 కు.

శు॥ దశమి నవంబరు 28 శుక్ర వారం

సూ॥ ద సా 5-1 ఉప రా 12-5 వర్జ్యం ప 9-1 మొ 10-41 కు.

ఆంధ్రపత్రిక

1941 సం॥ నవంబరు 26 వ తేది బుధవారము

ఒకేదేశము - ఒకేజాతి

"హిందువులు, ముసల్మానులు, బౌద్ధులు, క్రైస్తవులు, యూదులు, పార్సీలు సర్వమతస్థులును గర్వముతో పాల్గొనజాలు భారతవర్షమునకై పాటుపడుట విశ్వవిద్యాలయములయొక్క ఆదర్శమై యుండవలెను." అని కాశీ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులైన సర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారు డక్కా విశ్వవిద్యాలయ స్నాతకోపన్యాసమందు నుడివిరి. మతకలహములకు డక్కా-నగర మీ మధ్య ఆటపట్టయిన హేతువు చే శ్రీ రాధాకృష్ణ పండితుని హితోపదేశము సమంజసముగను, సమయోచితముగ నున్నదని చెప్పవచ్చును. నిజ మాలోచించిన, సర్ రాధాకృష్ణన్‌గారనినట్లు, మతద్వేషము మానవుడు తెచ్చిపెట్టుకొనిన గుణమే గాని స్వతస్సిద్ధ మెన్నటికిని కాదు. సర్వభూత సమహితత్వమును, ఈశ్వరుని సర్వవ్యాపకత్వమును ప్రబోధించు మతమే రాగద్వేషములకు మూలకారణ మగుచో, నిక గత్యంతర మేమి? కంచెయే చేను మేయుటకంటె విపరీత ముండునా? కావున, అనాదిసిద్ధములైన మతము లేవిగాని కామక్రోధాది అరిషడ్వర్గమును ప్రేరేపించుననుట మూఢజన విశ్వాసము. హిందూ, బౌద్ధమతములవలెనే ఇస్లాం మతము కూడ పరమత సహిష్ణుతను బోధించుచున్న దని నిత్యాన్వేషణబద్ధులు ఖురాన్ పఠించు వారలకు తెలియక పోదు. హిందూ రాజులవలెనే, అన్యమతములను, సంఘములను సమదృష్టితో ఆదరించిన ముస్లింపాలకులును లేకపోలేదు. ప్రజ లందరియొక్క మత విశ్వాసములకు, ఆచార వ్యవహారములకు భంగము కలుగకుండునట్లు నిష్పాక్షికముగను, న్యాయముగను రాజ్యమునుపాలించవలసినదనియు, ముఖ్యముగ గోవధను మానవలసినదనియు బేబరుచక్రవర్తి తన వీలునామాలో కుమారుడగు హుమయూనుకు సలహా నొసంగినాడట. ముస్లిం రాజులు హిందువుల కిచ్చిన జాగీరులు, మడిమాన్యములెన్నియో నేటికిని కలవు. హిందువులు మహమ్మదీయులయొక్కయు మహమ్మదీయులు హిందువులయొక్కయు దేవాదాయములను పోషించిన నిదర్శనములుగూడ అనేకము లున్నవి. ఇంతేగాక, భారతదేశమున హిందూమహమ్మదీయు లందరును ఒకేజాతికి చెందినవారనువిషయమును మనమెన్నటికిని మరువరాదు. ఈ దేశమందలి మహమ్మదీయులలో నాల్గింట మూడుపాళ్లు కారణాంతరములచే అన్యమతమును స్వీకరించినను జాతిచే ఇప్పటికిని భారతీయులనుట స్పష్టము. నేటికిని అనేక రాష్ట్రములలో హిందువులకును, ముస్లిములకును ఆచారవ్యవహారములందు ఆనంతయు భేదముకన్పింపదు. వీనికంటెను కూడ దృఢమైనది ఏకభాషాబాంధవ్యము. పరదేశములనుండి వచ్చిన ముసల్మానులు కొందరుండినప్పటికిని, అనేకశతాబ్దములుగ వారీదేశమునందు స్థిరపడిపోయినందునను, భారతదేశమే వారికి మాతృభూమి యగుటవల్లను వారును భారతజాతికి చెందినవారే. ఏకజాతీయతను నిరూపించుటకు ఇంతకంటె నిదర్శనమేమి కావలెను? పలుమతములు, పలుభాషలు జాతీయతకు ప్రతిబంధకము లని వాదించెడివారు ప్రపంచ పరిజ్ఞానశూన్యులైనను కావలెను లేదా భారతదేశము స్వాతంత్ర్యమును బడయుటకు యిష్టములేని వారైనను ఐయుండవలెను. స్వపరిపాలనము కలిగిన ఏ దేశమునందు మత, భాషాభేదము లేకున్నది? రష్యాదేశమున పది, పదునారు భాషలున్నంతమాత్రమున రష్యా స్వపరిపాలనార్హతను గాంచలేదా? చైనాయందలి ముస్లిములు, బౌద్ధులు కన్‌ఫ్యూషియనులకంటె తమ దేశమును తక్కువగ ప్రేమించుచున్నారా? చారిత్రిక దృష్టితో చూచినను, వర్తమాన ప్రపంచ పరిస్థితులనవలోకించినను భారతదేశమునందేకజాతీయత ప్రవర్ధిల్లుట కెట్టియాటంకమును కనుపింపదు. ప్రస్తుతము దేశమునందక్కడక్కడ తలచూపు సాంఘిక కలహములు రాజకీయాధికార వ్యామోహము గల స్వార్థపరులు కొందరు స్వబుద్ధి చేతనో, పరప్రేరణముననో, తెలిసియో, తెలియకయో పురికొల్పనట్టివే గాని ఏకముగ ప్రజాహృదయమునందు వీనికి తావు లేనే లేదు. ప్రకృత మెంత నిరాశాజనకముగ తోచినను సర్ రాధాకృష్ణన్‌గారనినట్లు ఈ పరిస్థితులు చిరకాల మిట్లే నిలిచియుండజాలవు. జాతీయభావోపేతులైన యువజనులు, సంస్కార హృదయులు నడుముకట్టినచో ఈ మతకలహములన్నియు విస్మృతగాధలు కాగలవు. అపుడు ఆసేతుశీతాచల స్థమగు భారతభూమి యంతయు ఏకఖండముగను, నలువది కోట్ల భారతీయులు ఏకజాతిగను ఆసియాఖండమునకేగాక, యావత్ప్రపంచమునకును మకుటాయమానమై వెలయగలరు. ఇట్టి జాతీయత సర్వమానవ సౌభ్రాతృత్వమునకు విరుద్ధమైనదికాదు. ఈ మహదాశయములను పెంపొందించవలసిన బాధ్యత తక్కిన సంస్థలపై కంటె విజ్ఞానవిలయములగు విశ్వవిద్యాలయములపై ఎక్కువగ నున్నది. భారతీయ విశ్వవిద్యాలయములన్నియు ఈ విషయములో ఒకఉత్సాహమును ప్రదర్శించి, బెంగాలు గవర్నరుగారు చెప్పినట్లుగా తమ సంస్థాపనలందు విద్యనభ్యసించెడి యువతీయువకులలో నిర్మాణశక్తి, ధైర్యసాహసములతోబాటు సహనమును, ఔదార్యమును ప్రోత్సహించెద రని ఆశించుచున్నాము.

కార్పొరేషను పాఠశాలలు

నిన్న మద్రాసు కార్పొరేషను సమావేశమునందు ప్రాథమిక పాఠశాలల ఆయవ్యయపట్టిక చర్చ సమయమున మద్రాసు కార్పొరేషను పాఠశాలలందు గరపుచున్న విద్యను గూర్చి పెక్కు విమర్శలు వచ్చెను. ఆ విమర్శల కన్నింటికిని కమిషనరుగారు సమాధానములను జెప్పినను మద్రాసు నగరమున నిరక్షరాస్యతను తొలగించు నట్టి సంకల్పముతో నొకకార్యప్రణాళికను నిర్ణయించనట్టి లోపము ఏ మాత్రమును క్షంతవ్యముగాదు. ఆర్థిక క్లిష్టపరిస్థితులలో నేమియును జేయజాలకపోతి మనిరి. నిర్బంధ ప్రాథమిక విద్యావిధానము తృప్తికరముగ పనిజేయ లేదను విమర్శకు సమాధానము జెప్పుచు, తగినన్ని పాఠశాలలు ఉపాధ్యాయులు లేకపోవుటచేతను, తత్సంబంధ నిబంధనలు పటుతరముగ లేకపోవుట చేతను ఆచరణలో కొన్ని యిబ్బందులవల్ల తగినంత అభివృద్ధి లేకపోయె ననిరి. ఈ సమాధానములందు దెలుపబడిన వాదము నిజమే కావచ్చును. ఇట్టి యిబ్బందులు ఎల్లకాలమును గాన్పించుచుండును. కాని యెప్పటికైనను ఒకకార్యప్రణాళికతో నభివృద్ధి జరుగునుపాయములను కార్పొరేషను వారు ఆలోచింపకతప్పదు. కార్పొరేషను ధనమును నిరక్షరత్వనిర్మూలనమునకు, పురపారిశుద్ధ్యమునకును గాకున్న నితర ప్రయోజనముల కెందు కుపయోగించవలెను? సెకెండరీ ఉన్నతవిద్యలకుగాను కార్పొరేషను ధనమును వెచ్చింపకుండ ప్రాథమిక విద్యాభివృద్ధినే ముఖ్యముగ నెంచియు, ఉచిత ప్రాథమిక పాఠశాలలకు ధనసహాయము జేయుచును ప్రాథమిక విద్యాభివృద్ధికి దోడ్పడ వచ్చును. ఒక కార్యప్రణాళికను నిర్ణయించుకొన్నయెడల కసీసము అయిదుసంవత్సరములలో నైనను మద్రాసులో నిరక్షరత్వము లేకుండ జేయుటకు సాధ్యముగాగలదని మానవమ్మకము. ఈ విషయమును గురించి విద్యా విషయిక స్థాయిసంఘమువారాలోచించునట్లు కార్పొరేషనులో నొక తీర్మానము గావించి సభ్యులు ప్రోత్సహింపవలసియున్నది.

ఈ సందర్భమున మద్రాసు కార్పొరేషను తెలుగు పాఠశాలల విషయమున బాధ్యతవహించవలసియున్నదని చెప్పగోరెదము. ఈనగరమున తెలుగువారు లేనిడివిజను లేదు. కాని తెలుగునేర్పు పాఠశాల లంతటను లేవు. ప్రతిడివిజనులోను కసీస మొకటియైనను ప్రత్యేకము తెలుగు పిల్లలకు ప్రాథమికపాఠశాల యుండునటుల కార్పొరేషను నిర్ణయించి పనిచేయుట కర్తవ్య మని సూచింపగోరెదము. అట్టి పాఠశాలలు లేని కారణముచేత అరవము నేర్పించవలసిన అవస్థ పట్టుచున్నది. కార్పొరేషను పాఠశాల లన్నింటిలోను తెలుగు సెక్షను తప్పకుండ యేర్పరచినను కొంత వరకీ కష్టము తొలగగలదు. శ్రీ కే. వెంకటస్వామినాయుడుగారు కాంగ్రెసు పక్షమున మాట్లాడుచు ఆ సభ్యులు తమ డివిజనుల విషయమున జేయు సూచనలను కార్యనిర్వాహకులు శ్రద్ధతో గమనించుట లేదని ఆక్షేపించినపుడు వారి మనస్సులో నీయంశము గూడ యుండియుండవచ్చును. కమిషనరుగారు బహిరంగముగ అట్టి పక్షపాతముండ దని చెప్పినందువల్ల కొన్నిలర్లును, రేటుపేయర్లును తెలుగు పాఠశాలలు లేనందువలన గలుగుచున్న కష్టమును వారికి చెలియజేసి న్యాయము జరుగునటుల పనిజేసెద రని నమ్మెదము.

ఆంధ్రమహాసభ నూతన స్థాయీసంఘ సమావేశము

ఇండో-బర్మా ఒడంబడిక సవరణావసర నిర్ణయము

ఆంధ్ర పారిశ్రామికాభ్యుదయసంఘ స్థాపన

ఆంధ్రులచరిత్రరచన - ఉపసంఘ నియామకము

(మా ప్రత్యేకవిలేఖరి)

విశాఖపట్నం, నవంబర్ 24:—

నిన్నసాయంకాలం ఆంధ్రమహాసభ మునిసిపిమ్మట మహాసభ నూతన స్థాయిసంఘమువారు రాత్రి 7-30 గంటలకు టౌనహాలులో సర్ విజయరాగారి అధ్యక్షతన సమావేశమై, యీక్రిందితీర్మానము లన్నిటినీ ఏకగ్రీవముగా ఆమోదించిరి.

ఆంధ్రదేశ ఉత్తర సరిహద్దుల సవరణ

ఒరిస్సారాష్ట్ర నిర్మాణ సమయమున అధికసంఖ్యాకులగు ఆంధ్రులు నివసించుచున్నట్టి బరంపురం, భద్రపురం, గుణపురం, పర్లాకిమిడి, జయపురం మొదలగు ప్రాంతములు అక్రమముగా అన్యాయముగా అప్రతిక్రితముగా ఒరిస్సాలో చేర్చబడి యుండుటచేతను, ఆర్థికముగాను, చరిత్రాత్మకముగను, వైజ్ఞానికముగాను వ్యావహారికముగాను ఈ భాగములు ఆంధ్రదేశమునకు చేరినవే యగుటచేతను, ఈ ప్రదేశములను నిర్మింపబడబోవు ఆంధ్రరాష్ట్రములో చేర్చవలెను. ఉ॥ గండికోట సత్యనారాయణ - పర్లాకిమిడి ఆ. దేవరాజు వెంకట కృష్ణారావుగారు- బరంపురం.

రాష్ట్రేతరాంధ్రుల సమస్యలు

రాష్ట్రేతరాంధ్రుల నెదుర్కొనుచున్న ఆర్థిక సాంఘిక విద్య మున్నగు సమస్యల విచారించి వారికి వలయు నివారణోపాయములు కలుగజేయుటకు ఈ దినమువారి సుపసంఘముగా ఎన్నుకొనుటయైంది.

1. గండికోట సత్యనారాయణగారు పర్లాకిమిడి, 2. దూర్వాసుల కామేశ్వరరావుగారు జయపురం, 3 దేవరాజు వెంకటకృష్ణారావుగారు బరంపురం, 4. నుమ్మలూరి లక్ష్మీనృసింహశర్మగారు ఖరగ్‌పూర్, 5 శ్రీ. సదానందమూర్తి బెజవాడ, 6 బక్షి నారాయణమూర్తి జంషెడ్‌పూరు, 7. వాయువేగుల వెంకటసుబ్బారావు కళ్యాణి — బొంబాయి, 8. నుమ్మడిదల వెంకటసుబ్బారావు బెజవాడ, 9. సాధు వరదరాజంపంతులుగారు తిన్నవెల్లి, 10. మాగంటి బాపినీడుగారు, 11. పంజ్రంగి కేశవరావుగారు, 12. అవుటపల్లి నారాయణరావుగారు, 13. మద్దిరాల గోపాలరావుగారు కాశీ.

ఇండియా - బర్మా ఒడంబడిక

ఈ సభవారు బర్మా - హిందూదేశ ఒడంబడికను తీవ్రముగ ప్రతిఘటించుచున్నారు. ఇండియాప్రభుత్వ చట్టము యేర్పడి పుడు, బర్మాలో నిరాటంకముగ ప్రవేశించుటకును అక్కడ వర్తకము చేయుటకును, వృత్తులలో నియుక్తు లగుటకును మున్నగాగల హైందవులహక్కులకు గూర్చి శాసనపూర్వకముగాను, యితరవిధములను యిచ్చిన వాగ్దానములను, ఈ యొడంబడిక విరుద్ధముగా నున్నదని ఈ సభవారు భావించుచున్నారు. బర్మాప్రభుత్వచట్టము వలన హైందవ వర్తకమునకును, వృత్తులలో నియుక్తులైనవారికిని గల్పింపబడిన సంరక్షణము యీ యొడంబడికే నిరర్థకముజేయుచున్నదని ఈసభవారి అభిప్రాయము.

ఈ యొడంబడిక తగినవిధమున సవరింపబడి హైందవుల నివాసులనుండి వేరుపరచి వారికి అవమానము కలుగచేయువిషయములు నందుండి తీసివేసినగాని, యెట్టి ఆర్డర్-యిన్-కౌన్సిలైనను జారీచేయబడకూడదని ప్రభుత్వమువారిని కోరుచు కేంద్రశాసనసభవారిచే గావింపబడిన తీర్మానము నను సరింపవలయునని ప్రభుత్వమువారిని ఈ సభవారు హెచ్చరించుచున్నారు.

అసంఖ్యాకులగు వాంగ్రులు బర్మాకు వెడలుచుండుటగాన, ఈసభవారి కీవిషయముతో నెక్కువనుమిత్త మున్నది. ఇకముందు జరుగగల చర్చయందు ఆంధ్రమహాసభ స్థాయీసంఘమువారి సలహా కైకొనవలెనని ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

ఉపపాదకుడు: విన్నకోట దుర్గారావు

ఆమోదకులు: బిత్తి బలరామయ్య-బొరువ

విశాఖపట్నంజిల్లా విభజన

విశాఖపట్టణం జిల్లా కాంగ్రెస్ పరిపాలనా సౌకర్యముల నిమిత్తమై ఉత్తర దక్షిణ, విశాఖపట్నం జిల్లాలు రెండు ప్రత్యేక జిల్లాలుగా విభజింపబడినట్లే, ఆంధ్రమహాసభ వ్యవహారముల విషయములోకూడా ఉత్తరదక్షిణ విశాఖజిల్లా లను పేరున ప్రత్యేకముగా విభజించవలెనని ఈ సంఘమువారు తీర్మానించుచున్నారు.

ప్రపోజరు:-భమిడిపాటి కృష్ణమూర్తి

ఆమోదకులు:-గరిమెళ్ల కుమారస్వామి

ఆంధ్రదేశ నిరుద్యోగ నిర్మూలము

(a) ఆంధ్రదేశములో నిరుద్యోగ సమస్య చాలా తీవ్రమైనస్థితిలో యున్నదనిన్నీ, తన్నివారణకు, ఆంధ్రదేశములో విస్తారముగా పరిశ్రమలను స్థాపించుట అత్యావసరమనిన్నీ ఈ సభవారు గుర్తించుచు, పారిశ్రమముగా ఈ రాష్ట్రము వెనుకబడియుండుటచే మన్నందు జరుగు సేవనల్ ప్లానింగునందు ఆంధ్రదేశమునకు అగ్రస్థానముండవలెనని, ఈ సభవారు సేవనల్ ప్లానింగు కమిటీవారిని కోరుచున్నారు.

(b) ఆంధ్రదేశములోని నిరుద్యోగమును తొలగించుటకుగాను ఆంధ్రదేశములనే స్థానిక పరిశ్రమములలో ఉద్యోగులుగా తీసుకొనవలెనని ఆంధ్రదేశములోయున్న పరిశ్రమాధికారులను ఈ సభవారు కోరుచున్నారు.

(c) అందునిమిత్తమై మద్రాసు ప్రభుత్వమువారు గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఆక్టు ఆఫ్ 1935 సెక్షన్ 298 క్రింద ఫేక్టరీలలోను, వ్యాపారములయందున్ను, ఉద్యోగస్థులుగా నియమించుటలోగల నిబంధనలను ఆనులలో పెట్టవలసినదని ఈ సభవారు కోరుచున్నారు.

ఆంధ్రపరిశ్రమలలో ఆంధ్రకార్మికులనే నియమింపవలెను

ఆంధ్రదేశ పరిశ్రమలలో కార్మికుల నియమించుటలో మొదట ఆంధ్రులనుతీసికొనుట న్యాయమైనప్పటికి, ఆంధ్రేతర కార్మికులకు ప్రాముఖ్యతనిచ్చుచు జీతబత్తెములలో ప్రత్యేకతజూపుట అసంతృప్తికి ఆశాంతికి కారణమవుచున్నందున ఈ అన్యాయమును తొలగించుటకునూ, ఆంధ్రకార్మికుల హక్కులు భద్రపర్చుటకునూ గట్టికృషి వెంటనేచేయవలసినదిగా ఈ సభవారు తీర్మానించుచున్నారు.

ఆంధ్రపారిశ్రామికాభ్యుదయ సంఘం

6. ఆంధ్రాభ్యుదయమునకు సాధనముగా ఆంధ్రదేశీయకృషి ఆర్థిక, వాణిజ్య, పారిశ్రామిక పరిస్థితులను సర్వతోముఖముగా పరిశీలించుటకును, గృహపరిశ్రమలను పారిశ్రామిక విద్యాలయములను విరివిగా స్థాపింపజేయుటకును, పరిశ్రమల అభివృద్ధికి వలయు సహకారమును కలుగజేయుటకును, ప్రస్తుత పరిశ్రమలను, వాని ఆర్థిక పరిస్థితిని చక్కగా పరిశీలించి వాని పునర్నిర్మాణమునకు కావలసిన ప్రణాళికను యేర్పరచి, పారిశ్రామిక డైరెక్టరీని ప్రచురింపజేయుటకును, ప్రస్తుతము తీవ్రముగానున్న నిరుద్యోగతను సంపూర్ణముగా నిర్మూలము ఒనర్చుటకు వలయుసూచనల చేయుటకును ఆంధ్రదేశములోని సంస్థలయందును, మిల్లులయందును, కర్మాగారములందును ఉద్యోగములను ఆంధ్రులకే ఈయబడునట్లు చేయుటకునూ, ప్రస్తుతయుద్ధపరిస్థితులబట్టి వాణిజ్య వ్యాపారములలో జరగుచున్న తారుమారులను గుర్తించి, అట్టిపరిస్థితులనుండి తప్పించుపద్ధతులనుగూర్చి సలహానిచ్చుటకును.

అవుసరమైనపుడెల్ల దేశీయపరిశ్రమలకు కావలసిన పరిశోధనసహాయమును చేయుటకు ఆంధ్రకళాపరిషత్తు మొదలగువారిని కోరుటకును, యీ క్రింది సభ్యులతో అవుసరమైనపుడు యితరసభ్యులను చేర్చుకొనుఅధికారముతో ఆంధ్ర (ఆర్థిక) పారిశ్రామిక సంఘము స్థాపించుటకు యీసభవారు తీర్మానించుచున్నారు. సభ్యులు:— మాగంటి బాపినీడు, యం. అనంతశయనం, వి. ఆర్ గజపతిరాజు, పైడా వెంకటనారాయణ, రా॥ బి॥ తెల్లాప్రగడజాయ్యశ్రేష్ఠిగారు (కన్వీనరు) బారు గోవిందరావు, వెన్నేటి సత్యనారాయణ, డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు; మోటుపల్లి బాబూరావు; తేకుమళ్ల వెంకాజీ, గొల్లపూడి సీతారామశాస్త్రి; సి. హెచ్. పేర్రాజు; దిగుమర్తి రామస్వామి, బి. యన్. మల్లికార్జునరావు; డబ్ల్యు వి. రమణారావు; ఆర్. కె యన్. గజపతిరాజుగార్లు.

ఆంధ్రుల చరిత్ర

(7) ఆంధ్రదేశపురోభివృద్ధికి సమగ్రమైన ఆంధ్రదేశచరిత్ర ముఖ్యము గనుక అట్టిచరిత్ర రచించుటకు ఈ క్రింది యుపసంఘమును మహాసభవా రేర్పర్చుచున్నారు.

1. మామిడిపూడి వెంకటరంగయ్యగారు, 2. మల్లంపల్లి సోమశేఖరశర్మగారు, 3 భావరాజు వెంకటకృష్ణారావుగారు, 4. డాక్టరు పుట్టపర్తి శ్రీనివాసాచారిగారు, 5 డాక్టరు మాకేమండ రామరావుగారు, 6 రాళ్ళపల్లి సుబ్బారావుగారు, 7 ప్రాత నరసింహం పంతులుగారు, 8 శ్రీరాం వీరబ్రహ్మకవిగారు, 9. దిగవల్లి వెంకట శివరావుగారు, 10 గండికోట సత్యనారాయణగారు, 11. పింగళి లక్ష్మీకాంతంగారు, 12. తేకుమళ్ళ రామచంద్రరావుగారు

ఆంధ్రవిశ్వవిద్యాలయము

(8) ఆంధ్రుల అభ్యుదయమునకు ఈ క్రింది కార్యక్రమము ముఖ్యావసర మగుటచే ఆంధ్ర విశ్వవిద్యాలయమువారు వీటిని నిర్వహించు విషయమై వెంటనే శ్రద్ధ వహింపవలెనని ఈ మహాసభవారు హెచ్చరించుచున్నారు.

1. వ్యావసాయిక కళాశాల, 2 లా కాలేజీ, 3. ఇంజనీరింగు కళాశాల, (మెరీన్ ఇంజనీరింగుతో సహా), 4 సంగీతములోనూ పబ్లికు అడ్మిన్స్ట్రేషన్‌లోనూ డిప్లొమాలు, 5. సైనిక, నౌకాశాస్త్రములు, 6 గ్రంథాలయ శిక్షణ, 7 భారతదేశ చరిత్రము, ముఖ్యముగ ఆంధ్రదేశచరిత్రను సంస్కృతులను పరిశోధించు ప్రత్యేక శాఖ 8 యూనివర్సిటీ ట్రేయినింగ్ కోర్సు, 9 ఇంటర్మీడియేటు తరగతులలో మాతృభాషలో బోధనము. (9) స్త్రీలకు ఒక ప్రత్యేకకళాశాల, వసతిగృహము. (10) తెలంగాణములోని పాఠశాలలను మదరాస్ యూనివర్శిటీనుండి ఆంధ్రవిశ్వకళాపరిషత్తుపర్యవేక్షణలోనికిమార్చుట.

స్త్రీల కాంధ్ర విశ్వవిద్యాలయమం దుచిత విద్య

(9) ఆంధ్రదేశములోని స్త్రీలు ఉన్నత విద్యను సంపాదించుటకు కావలసిన వసతులు కల్పించుట అత్యావశ్యకమగుటచేత (1) ఆనర్సు తరగతులలోచేరు విద్యార్థినులవద్దనుండి జీతములు పుచ్చుకొనక ఉచితముగ వారికి విద్యనొసగవలెనని ఆంధ్రవిశ్వవిద్యాలయాధికారులను ఈ మహాసభవారు కోరుచున్నారు. (2) జిల్లాబోర్డులు, మునిసిపాలిటీలు ఆంధ్రవిశ్వవిద్యాలయమున కిచ్చు విరాళములలో కొంతభాగమును ఆనర్సు తరగతులందున; పరిశోధకశాఖలందును, ఉండువిద్యార్థినుల సహాయార్థమై ఉపయోగించునటు ఏర్పాటు గావించవలెనని, జిల్లాబోర్డులను, మునిసిపాలిటీలను ఈ మహాసభవారు కోరుచున్నారు.

రాష్ట్రేతర రాంధ్రులవద్దన సౌహార్దరాయబారము

(10) రాష్ట్రేతరాంధ్రులను కలసికొని వారితో సంబంధబాంధవ్యములు, పెంపొందించుట నిమిత్తం సౌహార్దరాయబారము నొకదానిం బంపి ఈమహాసభ స్థాయీసంఘం వారిని కోరుచున్నారు.

(6-వ పేజి చూడుడు)

★ వ్యాఖ్యలు - విమర్శలు ★

యుద్ధసంబంధమైన పనులు చెయ్యడానికి చదువుకొన్న యువకులు కావాలని గవర్నమెంటువారు పత్రికలలో ప్రకటనచేస్తున్నారు. ఇంగ్లీషుచదవడం వ్రాయడం చేతనైనవాళ్లు, జమాఖర్చులెక్కలు వ్రాయగలిగినవాళ్లు చాలామంది సైనికశాఖా కార్యాలయములో పనిచేయడానికి కావలెనని ప్రకటనలు చేస్తున్నారు. ఈ దేశంలో ఇంగ్లీషు చదువు కొంతవరకు వ్యాపించింది గనుకనూ చదువుకొన్నవాళ్లలో చాలామంది ఉపాధ్యాయులేకుండా అవస్థబుపడుతూ ఉండడం చేతను ఈ కోజున యుద్ధావసరకార్యాలకు కావలసినగుమాస్తాల సిబ్బందీ సర్కారువారికి కోరగానే కొదువలేకుండా లభిస్తోంది.

* * *

కాని, యంత్రపరికరములతో పనిచేయగల కర్మకారులు మాత్రము సిద్ధాన్నంగా సమృద్ధిగా తయారైలేరు. అందువల్ల యంత్రపరికరములతో కమ్మరిపని వడ్రంగిపని ఇతర మరమ్మతులు వగైరాపనులు చేయగలవాళ్లను ఇప్పుడు కొత్తగా గవర్నమెంటు తర్ఫీదుయతు చేసుకుంటున్నారు. వారి తర్ఫీయతుకోసం కొత్తగా కొన్ని శిల్పకర్మ శిక్షణాలయములు ఏర్పాటుచేస్తున్నారు ఈ విధమైన పారిశ్రామిక విద్యాలయాలను ఇదివరకే గవర్నమెంటువారు నిద్రమేల్కొని ఈ దేశంలో విరివిగా ఏర్పాటుచేసి, యువకులను తయారుచేసి యుండినట్లయితే, దేశరక్షణావసరములైన యిటువంటి సందర్భములలో కోరినంత మంది కర్మకుశలులు సర్వసంసిద్ధంగా సమృద్ధిగా లభించేవారు. ఆయుధసామగ్రిని తయారుచెయ్యడానికి కాలహరణం ఉండేదికాదు.

* * *

కాబట్టి దేశంలో విద్యాభివృద్ధికోసం సర్కారువారు సమృద్ధిగా ద్రవ్యంవచ్చిస్తే, అది గిట్టుబడిలేని పెట్టుబడి ఎన్నటికీ కాదు. ఒక కుటుంబంలోనే చూడండి. కుటుంబయజమానియైనవాడు కష్టమని ఎంచకుండా కొంత ద్రవ్యం ఖర్చుచేసి తన పిల్లలకు చదువు చెప్పించి, వాళ్లకు ఏదైన ఒక వృత్తికి తగిన సామర్థ్యం కలుగచేస్తే, ఆపిల్లలే పెద్దవాళ్లయి తండ్రికి పృష్ఠాప్యంలో చేతికి అక్కరకు వస్తారు వాళ్లే కుటుంబాన్ని వృద్ధిలోకి తేగల్గుతారు. కుటుంబాన్ని వాళ్లే రక్షించగల్గుతారు. విద్యాభివృద్ధికోసం వెచ్చించిన సొమ్ము యావత్తూ వృథావ్యయంకాదు. మూటకట్టి దాచినసొమ్ముకన్నా అనేకరెటు ఎక్కువగా అక్కరకు వస్తుంది. కనుక, విద్యావసరముల విషయంలో ద్రవ్యం వెచ్చించడానికి ప్రభుత్వమెప్పుడూ కక్కుర్తిగా ప్రవర్తించగూడదు. అట్లా ప్రవర్తించడం వారికి గాని దేశానికి గాని క్షేమకరం కాదు. మీదు మిక్కిలి, అనర్థదాయకం.

* * *

మొన్న నీమధ్య దక్షిణార్కాడు జిల్లాలో 250 ఎలిమెంటరీ స్కూళ్లకు ప్రభుత్వ విద్యాశాఖాధికారి యికనుంచి గ్రాంటులు యివ్వడానికి వీలవుండదని తెలియజేశాడు. ఆపాఠశాలకు ప్రభుత్వానుమతి కూడా వుండదన్నాడు. కారణమేమంటే, ఆ స్కూళ్లు ఉండే ప్రాంతాలలోని బాలికలలో అధమపక్షం నూటికి 25 వంతు మంది అయినా, ఆ ఎలిమెంటరీ స్కూళ్లలో బాలురతో కలిసి చదువుకుంటూ ఉండవలెనని విద్యాశాఖాధికారి యిదివరలో ఉత్తర్వు జారీచేసియుండినప్పటికీ, ఆ ప్రకారంగా తగినంతమంది బాలికలు ఆ స్కూళ్లలో చదువుకొనడం లేదట. అట్లా బోర్డువారు ఆ విషయంలో ఉన్న సాధకబాధకాలు అధికార్లతో విన్నవించుకొన్నారు. జనవరి మాసం నాటికి ఆడపిల్లలు ప్రభుత్వ నిర్ణీత ప్రమాణంవరకైనా ఆ పాఠశాలలలో చేరేటట్లు చెయ్యవలసిందని జిల్లాబోర్డువారికి మద్రాసు ప్రభుత్వాధికారులు జవాబు చెప్పారు.

* * *

అది అట్లా ఉండగా, స్కూళ్లలో హరిజన బాలబాలికలు చేరి చదువుకొనడం లేదనే కారణంచేత అటువంటిస్కూళ్లకుకూడా ప్రభుత్వానుమతిని తొలగించివేయవలసినదిగా విద్యాశాఖా డైరెక్టరు ఉత్తర్వు జారీచేసినాడు. కాబట్టి ప్రస్తుతం జారీచేసిన ఉత్తరువు చాలునని మద్రాసు గవర్నమెంటువారు తమ అభిప్రాయం తెలియజేసారు.

తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, బళ్ళారి, కడప, నీలగిరి, మలబారు జిల్లాలయందు గల కొన్ని పాఠశాలలందు హరిజన బాలబాలికలు (షెడ్యూల్డు జాతులవారి పిల్లలు) నిరభ్యంతరంగా చేర్చుకోబడుటలేదని విద్యాశాఖాధికారి తెలియజేసినాడు. కనుక ఆయాజిల్లాలలోని విద్యాశాఖాధికారులు ఆయాపాఠశాలా నిర్వాహకులను ఆ విషయంలో ఒత్తిడి చెయ్యవలసినదిగా వారికి విద్యాశాఖా డైరెక్టరు యాదాస్తులను పంపించవలెనని గవర్నమెంటు కోరుతున్నారు.

* * *

తంజావూరుజిల్లాలో ప్రభుత్వ ద్రవ్యసహాయం పొందుతున్న ఒక పాఠశాలలో హరిజనవిద్యార్థులను చేర్చుకొనుటకు ఆపాఠశాలానిర్వాహకులు నిరాకరించినందున, ఆ పాఠశాలకు గవర్నమెంటు ద్రవ్యసహాయం (గ్రాంటు) యివ్వబడకూడదని రద్దుచేయడమైంది. 1939-40 సం॥లో ఇదేవిధంగా 7 పాఠశాలలకు గ్రాంట్లు తీసివేయబడినవి.

* * *

ఇదంతా చూస్తే విద్యాశాఖాధికారులు తమ ద్రవ్యసహాయం రద్దుచేస్తామనే బెదరింపుతో విద్యాశాలలను వృద్ధిలోకి తేవలెనని ప్రయత్నిస్తున్నట్లుగా వుంది "విధవా! సర్దిగా పాఠాలు కంఠోపాఠంచేసి ఒప్పచెప్పకపోతే, ఇవేళ నీకు అన్నంపెట్టము" అని పిల్లవాళ్లను తల్లిదండ్రులు బెదరించి పాఠాలు చదివించినట్లుగావుంది. అది మంచి విద్యాపద్ధతికాదు. "ఒరే అబ్బాయీ! ఈపాఠం చక్కగా చదివి ఒప్పగింపితే నీకు ఇవేళ చక్కని మీగడపెరుగుపోసి అన్నంపెడ్తాను. బాగాచదివితేపాఠంకూడావేసిపెడ్తాను" అనిచెప్పి పిల్లవానికి ఉత్సాహం ప్రోత్సాహం కలుగజేసి చదివిస్తే విద్యాభ్యాసములో ఒకవిధమైన తీపికలుగుతుంది. మనోల్లాసంతోకూడిన బుద్ధివికాసం కలుగుతుంది.

* * *

కనుక ప్రభుత్వ విద్యాశాఖాధికారులు కూడా దడోపాయం అవలంబించడంకంటె వానోపాయం అవలంబించడం మంచిది. హరిజన బాలబాలికలను ఎక్కువగా నిరాక్షేపణగా చేర్చుకొనేపాఠశాలలకు గ్రాంట్లు హెచ్చిస్తామని వాగ్దానంచేసి, హరిజనులను చేర్చుకొనేపాఠశాలలసంఖ్య వృద్ధిచెయ్యడం చాలాఉత్తమం. ఉదారభావంతో కూడిన పద్ధతి ఇది.

* * *

మొట్టమొదట మనదేశంలో క్రియిస్తవ ఫాదిరీలు స్కూళ్లుపెట్టినప్పుడు, ఆమిషనరీల పాఠశాలలకు పిల్లలను అనేక విధాల సౌమ్యంగా ఆకర్షించారు. పిల్లలవద్ద స్కూలుజీతం పుచ్చుకోకుండా, ఉచితంగా చదువు చెప్తామన్నారు పిల్లలకు పుస్తకాలు, బట్టలుకూడా మేమే కొనియిస్తామని వాగ్దానంచేసి ఆప్రకారంగానే కొనియిచ్చేవారు. ఈవిధంగా మిషనరీ స్కూళ్లు శాలక్రమేణ చాలా వృద్ధిలోకి వచ్చినవి. ఇటువంటి పద్ధతి విద్యావికాసానికి ఇదివరలో చాలా అక్కరకు వచ్చింది. ఇకముందుకూడా అక్కరకు రాగలదు సర్కారువారిది గ్ర

లెనినుగ్రాడు, రాస్టావు రంగములందు సోవియటు విజృంభణ

టిఖివిన్ నైరృతిభాగంలోనికి రష్యను సేనలు చొరబడినవి

దక్షిణరంగమున అనేకమైళ్లు ముందుకు సాగినవి

మాస్కోరంగమున జర్మనులు కొంతముందుకు నడచిరి

లండను, నవంబరు 25:—

తూర్పురంగమున మధ్యప్రాంతమునందు జర్మనుసేనల విజృంభణ విజయప్రదంగా సాగుచున్నదని జర్మన్ ప్రకటన తెలిపినది.

సోవియటు ప్రకటనలు

మాస్కో, నవంబరు, 25:—

నవంబరు 24 రాత్రి అంతా అన్నిరంగములందును రష్యనుసేనలు శత్రువుతో పోరాడిన వని మిట్టమధ్యాహ్న ప్రకటన తెలిపినది.

నడిరాత్రి ప్రకటనలో ఇట్లు తెలిపిరి:—

"నవంబరు 25 పగలంతా మాసేనలు శత్రువుతో అన్నిరంగములందును పోరాడినవి. వాలకొటాంస్కు, స్టాలినోగోర్స్కు, రాస్టావుప్రాంతములందు యుద్ధంమరీ మొండిగా జరిగినది. నవంబరు 24న ఆకాశపోరాటములందు అయిదు జర్మనువిమానములు కూల్చబడినవి. మావిరెండు విమానములు నష్టమైనవి. నిన్న మాస్కోసమీపమున మూడు జర్మన్ విమానములు కూల్చబడినవి."

జర్మనులు కొంతముందుకు సాగుట

లండన్, నవంబర్ 25:—

మాస్కోరంగమున జర్మన్‌లు కొంత ముందుకుసాగిరని ఇక్కడ అధికారవర్గములంటున్నారు. నాజీ ఒత్తిడి తగ్గలేదు. రాస్టావురంగమునుగురించి మరేమీ వికరములు రాలేదు.

జర్మను సోవియటునష్టములు

సోవియటుకు 21,22,000 సైనికులు నష్టమైరి. అందులో 4,90,000 మంది హతులు, 11,12,000 క్షతులు, 5,20,000 మంది కనపడుటలేదు.

జర్మన్‌ల 15 వేల టాంకులు, 18 వేల విమానములు, 19 వేల శతఘ్నులు నష్టమైనవి.

సోవియటుకు 7900 టాంకులు, 6400 విమానములు 12900 శతఘ్నులు నష్టమైనవి.

రష్యాయుద్ధంలో జర్మనులకు హతక్షతులు ఖైదీలు సుమారు 60 లక్షల మందిసైనికులు నష్టమైరి, అని సోవియటు ప్రచారవర్గము తెలిపిన లెక్కలను మాస్కో రేడియో ప్రకటించినది.

జర్మనుటాంకులలో సగం మాస్కోరంగమున నున్నవి

జర్మను టాంకుదినజులలో సగంకంటె ఎక్కువభాగము మాస్కో చుట్టూ పనిచేయుచున్నవని మాస్కోరేడియో ఎర్రసేనకు చేసిన ప్రసారమునందు తెలిపినది. ప్రస్తుతం జరుగుచున్న ఘోర, రక్తమయ పోరాటములు మాస్కోభవిష్యత్తును నిర్ణయించును. నాజీలు ఈ సమయమున ఈ రంగమున సంఖ్యాధిక్యతను సాధించుగలిగిరి కానిఫాసిస్టు సేనయొక్క దండన శక్తి యుద్ధం తొలి రోజులలో నున్నంతగలేదు. ఇటీవలతో పోల్చిచూస్తే జర్మనుల పోటుశక్తి తగ్గిపోయింది అని ప్రసారకుడు చెప్పెను.

సోవియటుస్థితి కొంచెం బాగుపడుట

మాస్కో, నవంబరు 25:—

"గత 24 ఘంటలలో మాస్కోరంగమున సోవియటు కొద్దిగా బాగుపడినది. అనిప్రవ్దా పత్రికయొక్క ప్రత్యేక యుద్ధ విలేఖరి తెలుపుతున్నాడు. ఈ రంగమున రెండు పక్క భాగముల యుద్ధం తీవ్రతర మైనది. వాలకొలాంస్కు ఉపరంగములలో సోవియటు సేనలు దిట్టంగా నిలచి, బరులు దాడులు జరుపుచున్నవి. మాస్కోరంగమున ఇతర ప్రాంతములందు సోవియటుసేనలు నష్టము పొందకుండా సక్రమముగా కొత్త శ్రేణులకు పారిపోయినవి. మొజెయిస్కువద్ద అనేక శత్రుదాడులు భగ్నమొనర్పబడినవి. మొజెయిస్కు-మాస్కో రాజబాటరక్షణను తప్పించుకొని వెళ్లుటకు జర్మనులు చేసిన యత్నమును సోవియటుశతఘ్నులు అరికట్టినవి. మలయారోస్లావెట్జు, నారఫోమింస్కు ప్రాంతములందు కొన్నాళ్లు సందడి లేకుండెను. నిన్న మళ్లీ సోవియటు ముందరిశ్రేణులపైశత్రు శతఘ్నులు తీవ్రంగా ప్రయోగించబడినవి. టులా ఈ శాసనమున మాస్కో దక్షిణ ప్రక్కన యుద్ధం జరుగుచున్నది. శత్రుబలము అధికంగానున్నది. ఒక శత్రు కాల్బల రెజిమెంటు రూపుమాపబడినది. 14 టాంకులు నాశనం చేయబడినవి. ఆరువిమానములు కూల్చబడినవి. మాస్కోపై కొత్త పోటు ప్రారంభించి తొమ్మిదిదినములైనది. కాని, ఎక్కడను మాస్కో సమీప మార్గములను శత్రువు చేరలేకపోయెను. శత్రువువేసిన కత్తెరవ్యూహము విఫలమైనది.

లెనిన్‌గ్రాడురంగమున సోవియటు విజృంభణ

మాస్కో, నవంబర్ 25:—

సోవియటుసేనలు టిఖివిన్‌పై ఋతిభాగంలోనికి చొచ్చుకొని వెళ్లిరి. వీధులలో తీవ్రంగా యుద్ధంజరుగుచున్నదని రెడ్‌స్టార్ పత్రిక తెలుపుచున్నది. నిన్న (సోమవారం) రష్యనుసేనలు టిఖివిన్‌కు, జర్మనుసేనల వెనకభాగమునున్న ఒక్కటే రస్తానుండి నాజీలను తరుమివేసినవి. లెనిన్‌గ్రాడు రంగమున కూడ సోవియటుసేనలు బరులుదాడులు జరుపుచున్నవి. మలయా విషెరాకు పడమరగా అనేక కిలామిటర్లదూరము చొచ్చుకొని పోయిరి.

టిఖివిన్‌లోనికి చొరబడినది కోషివాయి నాయకత్వమునన్న దళములు. జర్మను బరులుదాడిని భగ్నమొనర్చిన తర్వాత అవి విజృంభించినవి. జర్మనులు సహాయసేనలను పంపించ యత్నించిరికాని దారి అడ్డగింపబడెను. రస్తానుండి జర్మనులను తరిమివేయుటలో రష్యనులు ఒక శత్రుపటాలములను రూపుమాపి, ఆయుధములను మందుగుండు సామగ్రిని పట్టుకొనిరి. రష్యను విజృంభణ అనేక దినములుగా సాగుచున్నది. టిఖివిన్‌ను ఆక్రమించియున్న జర్మనుదళములో పైనికులు సగంమంది ఇప్పటికే నాశనమైనారు.

మరికొన్ని రష్యను విజయములు

నోవాగరాడు, చుడావో తూర్పుప్రాంతములందు రష్యను బరులుదాడులు జయప్రదమైనట్లు ఇజ్వెస్టియా యుద్ధవిలేఖరి తెలుపుచున్నాడు. స్పానిషు బ్లూడివిజనుకు చాలా నష్టము కలిగించి, నవంబరు 12 న ఒక రష్యనుదళము పోసిలాకు గ్రామమును పట్టుకొన్నది. నవంబరు 15 న రష్యా ఆశ్వికులు, కాల్బలము క్రాస్నాయా విషెర్కాను పట్టుకొనిరి. మరికొన్ని దళములు పుస్టునాయాలి షెర్కా, బొర్సాయాలి షెర్కా, గ్నూష్నోలనుండి జర్మనులను మరికొన్ని రష్యనుదళములు తరిమివేసినవి. నవంబరు 20 సాయంత్రమునకు ఒక ముఖ్యరైలు స్టేషనునుండి శత్రువును తరిమివేసి రష్యను సేనలు 10 కిలామిటర్లు ముందుకుసాగినవి. ఒక ముఖ్యరస్తాలోనున్న నెక్రాసోవోలో యుద్ధం జరుగుచున్నది. రష్యనుసేనలు ఒక ముఖ్య రైలుస్టేషన్‌పై పోటు సాగించుచున్నవి. ముందువెనకనుండి శత్రువుపై బరులు దాడులు ఈ బరులుదాడులలో విశేషము. ఈవిధంగా స్పానిషు బ్లూడివిజనుకు చెందిన 269 వ రెజిమెంటులోని 500 మంది సైనికులు అధికార్లు నాశనమొనర్పబడిరి. అనేక శత్రు

రష్యా-ప్రతికూల ఒడంబడిక

—(o)—

యూరోపురాజ్యాల సంతకములు

జపాను వైఖరి

రషియా విషయమున తటస్థముగానే యుండును

బర్లిను, నవంబరు 25:—

రషియా సోషలిస్టు ప్రచారమును నిరోధించుటకుగాను జర్మనీ ఇటలీ జపానులాక ఒడంబడిక చేసికొనియుండెను. ఆఒడంబడిక యొక్క కాలపరిమితి ఆఖరు కావచ్చుటచేత మరి 5 ఏళ్ళపాటు దానిని పొడిగించుటకు నిశ్చయించిరి. ఇందుకు జపాను-జర్మను ఇటలీలేగాక జర్మను అధీనమను యూరోపు రాజ్యములును స్పెయినుగూడ ఒప్పుకొనినవి. కాలపరిమితి విస్తరింపబడిన ఈ ఒడంబడిక క్రొత్తగా ఈ యూరోపు రాజ్యాలు గూడ సంతకము పెట్టినవి. యూరోపు రాజ్యాల ప్రతినిధులకు బర్లినులోసమావేశ పరచినదియిందుకొరకే.

రిబ్బనుట్రాపుగారి ప్రసంగం

ఈ సమావేశము ముగిసినది. సమావేశమును ముగించుచు జర్మను విదేశాంగ మంత్రి యగు రిబ్బను ట్రాపుగారిట్లు చెప్పిరి:—

రషియా సోషలిస్టు తత్వప్రచారమువల్ల ప్రపంచమునకు ఏర్పడు ఆపదను తొలగించుట కొరకు ఈ ఒడంబడిక చేసికొంటిమి. ఈఒడంబడిక మరికొంత కాలమములలోనుండుట ఆవశ్యకము. రషియామీద జర్మనీ దెబ్బకొట్టినదిగనుక ఇక సోషలిస్టు తత్వము విజృంభించునను భయముండదు."

ఒడంబడికలో ఇప్పుడు క్రొత్తగా సంతకముపెట్టిన యూరోపుదేశాలలో స్పెయిను బల్గేరియా డెన్మార్కు ఫిన్లాండు క్రోషియా రుమేనియా స్లోవేకియాలు ముఖ్యమైనవి. ఉత్తరచైనాలో జపాను ఏర్పరచిన చైనీయ ప్రభుత్వముగూడ ఈ ఒడంబడికలో చేరుచున్నట్లు తంతిమూలంగా తెలియచేసెను.

జపానువైఖరి

టోకియో, నవంబరు 25:—

ఈ ఒడంబడికను మరి 5 ఏళ్లపాటు అమలుజరుపుట కొప్పుకొని జపాను సంతకము పెట్టినదిగదా, ఇప్పటి సందర్భనలో రషియాకు ప్రతికూలమగు ఈ ఒడంబడికను ఆమోదించుటనుబట్టి రషియాపట్ల జపాను వైఖరి మారునని తలపవచ్చునాయని యడుగగా జపాను ప్రభుత్వాధికారులు, రషియాతో కరుగుర్చుకొన్న తాటస్థ్యపు ఒడంబడిక అమలులోనుండునని బదులుచెప్పిరి. ఆ ఒడంబడికప్రకారము జపాను, రషియాలు పరస్పరము యుద్ధము పెట్టుకొనకుండ తటస్థముగా నుండుట కొప్పుకొనెను.

తాయిలాండు యుద్ధసన్నాహం

ఇతరదేశసహాయము నంగీకరించు సంసిద్ధత

తాయిలాండు రేడియో ప్రకటన

జపాను చర్యలకు ఇండో-చైనా అసమ్మతి

బ్యాంకాక్, నవంబరు 25:—

తాయిలాండు రేడియో యిట్లు ప్రకటించినది.

"పరిస్థితుల బలిమివల్ల తాయిలాండు తన తాటస్థ్యమును వదలుకొని స్వరక్షణగాను యుద్ధముచేయవలసి రావచ్చును. అప్పుడు మిత్రదేశముల సహాయమును స్వీకరించును. తాయిలాండుకు యుద్ధము తప్పదని యేతోచుచున్నది" (మిత్రదేశములనగా బ్రిటను అమెరికాలని యర్థము).

చాలమందిని క్రొత్తగా సైన్యములో చేర్చుకొనుచున్నట్లు తాయిలాండు ప్రభుత్వ ప్రకటనలోగలదు. యుద్ధసన్నాహములు చురుకుగా జరుగుచున్నవనుట కిది తార్కాణ.

ఇండో-చైనా వైఖరి

హానోయి, నవంబరు 25:—

జపాను సెదిరించుటకు తాయిలాండు ఈ విధముగా సిద్ధమగుచుండగా ఇండో-చైనాలోని ఫ్రెంచి ప్రభుత్వాధికారులు జపాను చర్యలపట్ల తీవ్రమగు అసమ్మతి తెలియజేయుచున్నారు. ఇండో-చైనాలో ఫ్రెంచి ప్రభుత్వాధికారులు నిర్వహించవలసిన కార్యములను జపానుసైనికులే సొంతంగా నిర్వర్తించుచున్నారు. సెయిగాను చోలోను పట్టణములలో కొన్ని భాగములలోనికి ఎవ్వరును రాగూడదని జపాను సైనికులే ఆజ్ఞపెట్టి ఆజ్ఞను అమలుజరిపిరి. శనివారం నాడు 40 మందిని జపానుసైనికులే అరెస్టు చేసిరి. ఇండో-చైనాను పరిపాలించుచున్న ఫ్రెంచి ప్రభుత్వమును పాటించకుండ దాని అధికారమును తృణీకరించి జపానుసైనికులిట్టి చర్యలు గైకొనుట, ఇండో-చైనాలో ఫ్రెంచి ప్రభుత్వముయొక్క అధికారమున కేవిధముగాను భంగము కలిగింపకుండుట కొప్పుకొనుచు జపాను ఇటీవల చేసికొన్న ఒడంబడికకు విరుద్ధము.

జపానునిశ్చయం-ప్రధాని వివరణము

టోకియో, నవంబరు 25:—

జపాను ప్రధాని టోజో గారిట్లుపన్యసించిరి:—

"జపాను చరిత్రలో ఇంతవరకు ఇప్పటియంత విషమమగు పరిస్థితు లేర్పడలేదు. కాని జపాను ధైర్యముతో ప్రవర్తించికొప్పేరు ప్రతిష్ఠలను సంపాదించుకు."

ప్రధాని ఆజ్ఞల ననుసరించి మెలగుటకు జపాను సిద్ధముగా నున్నదని నేవనల్ పర్వీను అపోసియేమను ఉపాధ్యక్షులగు కిసబూరో అండోగారు చెప్పిరి.

అమెరికాతో రాయబారములు

జపాను ప్రభుత్వాధికారి వివరింప నిరాకరించుట

టోకియో, నవంబరు 25:—

జపాను ప్రచురణ శాఖాసహాయాధికారియగు ఇషిగారి నడుగగా అమెరికా సంయుక్త రాష్ట్రములలో జరుగుచున్న రాయబారములను వెల్లడించుటకు నిరాకరించిరి ఎట్టి మరతులపై కుదుర్చుకొనుట కిచ్ఛగించునో అమెరికాసంయుక్తరాష్ట్రములు తెలియజేసినదా యనియడుగగా ఆప్రశ్నకును వారు సమాధానము చెప్పలేదు.

ఆగిలాను భారతీయసైనికులు పట్టుకొనిరి

లిబియాలో మరొక బ్రిటిషు విజయము

టొబ్రూకు నేన రెండువేలమంది ఖైదీలను పట్టుకొనెను

టాంకు యుద్ధం అణగి కాల్బలములు డీకొనుచున్నవి

119 శత్రువిమానములు నాశనమైనవి

కైయిరో, నవంబరు 25:—

ఆగిలాను భారతీయసైనికులు పట్టుకొన్నట్లు మధ్యప్రాచ్య ప్రకటన తెలిపినది. టొబ్రూకునుండి బయటకు దూకిన బ్రిటిషుసైనికులు రెండువేలమందికి పైగా ఖైదీలను పట్టుకొనిరని ఆ ప్రకటన తెలిపినది. లిబియాలో నవంబరు 18 తెల్లవారినుండి 23 నడి రాత్రివరకు 119 శత్రువిమానములు నాశనమొనర్పబడినవని ఈధికారిత్యా తెలుపబడెను.

లిబియా యుద్ధస్థితి ఇంకా గందరగోళముగనే యున్నదని బ్రిటిషుసైన్యప్రతినిధి ఒకడు తెలిపెను. కాని టాంకుయుద్ధ ఉద్ధృతము తగ్గినట్లును, కాల్బలములు డీకొనుచున్నట్లును తెలియుచున్నది అందువల్ల బ్రిటిషుగమనము మందగించినది, కాల్బల నష్టములు విశేషముగా నుండునని ప్రకటనలో తెలుపగలరు. సాధ్యమైనప్పుడల్లా ఉభయపక్షముల టాంకులు కాల్బలములపై దూకినవి. సిద్దిరేజెను పైదాడిలో టాంకులను బాగా తప్పించుకొనిరి. టాంకువిధ్వంసక శతఘ్ని సరిగా తూలితే గట్టి ఆయుధమే అని అతడు చెప్పెను.

అధికారప్రకటన

బ్రిటిషు సైన్యప్రధానస్థానమువారిట్లు ప్రకటించిరి:—

"జర్మను, బ్రిటిషు కవచితబలములమధ్య యుద్ధము తీవ్రముగనే సిద్దిరేజేశ చుట్టుప్రక్కల జరుగుచున్నది. నిన్న ఆప్రాంతమునకుచేరిన సహాయసేనలు కూడ యుద్ధంలో దిగినవి. మొదట పంపబడిన దక్షిణాఫ్రికా సైనికులపైకి లారీలలోనున్న జర్మనుసైనికులు టాంకులసహాయంతో దూకిరి. దక్షిణాఫ్రికాసైనికులు బాధ్యతవహించినప్రాంతమున శత్రుబలము చాలా ఎక్కువగానుండెను. దక్షిణాఫ్రికాసైనికులు అద్భుతధైర్యముతో పోరాడిరి. అప్పుడు బ్రిటిషుకవచితబలములు బరులు దాడి జరిపి, జర్మనులకు అమితనష్టం కలిగించి వారిని తరిమివేసినవి.

న్యూజిలాండుసేనలు బ్రిటిషు టాంకుల సహాయంతో ట్రిగ్-కాపులా రస్తాలో టొబ్రూకువైపునకు నడుచుచున్నవి.

ఈ యుద్ధం జరిగినంతసేపు అతిదారుణంగా నున్నది. ఉభయపక్షములు తీవ్రంగా పోరాడిన మీదటనే వెనకకు తగ్గుచున్నారు. పరస్పర కవచిత బలనాశకమే లక్ష్యముగా నున్నది. ఉభయపక్షములకు టాంకులు అమితంగా నష్టమైనవి. కాని యుద్ధస్వరూపము వల్ల లెక్క సరిగావేయ వీలులేదు.

టొబ్రూకునుండి బయల్వెడలిన బ్రిటిషు సేనపట్టుకొన్న స్థలమును గట్టిపరచుకొన్నది. రెండువేలమంది ఖైదుచేసినది. అందులో సగంమంది జర్మనులు.

సరిహద్దుప్రాంతమున వేయిమందికి పైగా ఖైదీలు పట్టువడిరి. ఇంకా అనేకులు పట్టువడుచున్నారు.

యుద్ధక్షేత్రదక్షిణభాగమున జరబూబు నుండి మన శీఘ్రగామి బలములు చాలా ముందుకు సాగినవి. అయిదవ ఇండియన్ డివిజనుసైనికులు అగ్విలాను పట్టుకొనిరి.

దినమంతా మన విమానములు తమ ఆధిక్యతను నిలుపుకొని, జర్మను సేనలపైన, లారీలపై బాంబులు వేసినవి. పోరాటవిమానములు క్రిందికిదిగి దెబ్బతీసినవి. సైన్యం, విమానబలము బాగా సహకరించుచున్నవి. నాకాదళము జయప్రదంగా తోడ్పడుచున్నది.

భారతీయ విజయము

లండను, నవంబరు 25:—

కైయిరోప్రకటనలో పట్టుకొనబడినట్లు తెలిపిన అగ్విలా గిరూలో యెడారిలంకకు



దగ్గరగానున్నవి. ఈ లంకను బలిష్టమైన బ్రిటిషుమోటారుసేన సోమవారంనాడుపట్టుకొన్నట్లు సోమవారంనాటి, ఇవాళటి ఇటాలియనుప్రకటనలలో తెలుపబడెను. భారతీయసైనికుల ఈ విజయమువల్ల ఈ సైన్య విజృంభణ బెంగాలీకి 225 మైళ్లదూరమున్నూ ఇప్పుడు గొప్ప టాంకుయుద్ధం జరుగుచున్న ప్రదేశానికి 200 మైళ్లదూరమునకు చేరుచున్నవి.

బ్రిటిషు విమానచర్యలు

కైయిరో, నవంబరు 25:—

విమానశాఖవారిట్లు ప్రకటించిరి:—

"నవంబరు 18 తెల్లవారినుండి నవంబరు 23 నడిరాత్రివరకు యీ యుద్ధరంగమున మనవిమానములు 119 శత్రు విమానములను నాశనం చేసినవి. అందులో 51 ఆకాశపోరాటములందును, 68 నేలమీదను నాశనమొనర్పబడినవి. ప్రదేశస్థితివల్ల, మెట్ట యుద్ధక్షేత్రం మాటి మాటికి మారుటవల్ల ఏ దినానికి ఆ దినము శత్రు నష్టములు లెక్క పెట్ట వీలులేకపోయినది. నవంబరు 19 నుండి నవంబరు 24 వరకు బ్రిటిషువిమానశాఖ ప్రకటనబట్టి పదునాలుగు ఎడారిలో ఆకాలమున 100 శత్రువిమానములు నష్టమైనట్లు తెలియగలదు. వాటికిప్పుడు కొత్తలెక్కలు చేర్చవలసియున్నది. ఆకాశయుద్ధములలో మన విమానములు 51 జర్మన్, ఇటాలియన్ విమానములను వివిధరకాలను కూల్చినవి. నేలమీద 68 అన్నిరకాల శత్రువిమానములను నాశనంచేసినవి ఈలెక్కలలో నిశ్చయంగా తెలిసినవే చెప్పబడెను. అందువల్ల శత్రునష్టం ఇంకా ఎక్కువగనే ఉండవచ్చును.

"నిన్నటిదినము యుద్ధక్షేత్రమునమన బాంబర్లు టాంకులు, లారీలు, కవచితశకటములు, ముకాములపై దాడి జరిపినవి. ఒక రస్తాలో 12 శత్రుటాంకులకు బాంబులు తగిలినవి. ఎవ్ ఆడెంపడమట శత్రులారీలపై క్రిందినుండి బాంబులు మరఫిరంగులు ప్రయోగించబడెను జాలోప్రాంతమున ఒక సవోయాబాంబరు కూల్చబడెను. ఒక మెస్సర్‌స్మిట్టు పాడయినది. ఆదివారం రాత్రి బెర్కా, బేనినా విమానాశ్రయములపై దాడి జరుపబడెను అబిసీనియాలో అంబాజో, గర్గోరాప్రాంతములపై దాడి జరుపబడెను. ఈ అన్నిచర్యలనుండి మన విమానములన్నీ భద్రంగా తిరిగి వచ్చినవి.

లండను అభిప్రాయములు

లండను, నవంబరు 25:—

లిబియాయుద్ధం ఇంకా లేచుచున్నది. రెండోఘట్టము ముగియలేదు. ఎడతెగని దారుణయుద్ధం గందరగోళముగా అన్నివైపుల జరుగుచున్నదని లండను అధికారబృందములు ఇవాళ తెలిపిరి.

ఈరకంయుద్ధం ముఖ్యంగా కవచిత బలములమధ్య జరుగుచున్నందున విస్తారంగా ఖైదీలను పట్టుకొన వీలులేదు. ఒక బ్రిటిషు సేనానిని పట్టుకొన్నసంగతి ఏమీ తెలియదు. కాని ఇలాంటియుద్ధంలో నాయకుని పట్టుకొనుట అసాధ్యంకాదు.

ఈజిప్టు సరిహద్దుకు పడమట 250 మైళ్లలోనున్న గియాలోను ఒక బ్రిటిషు మోటారు సేన పట్టుకొన్నట్లు ఇటాలియనులు తెలిపిరి. అందుకుంచి లండనులో వార్తలేదు.

(6 వ పేజి చూడుడు)

ఆక్రమిత ఫ్రాన్సుకు బ్రిటిషు గస్తీ సైనికదళము

అక్షతముగా బ్రిటనుకు తిరిగివచ్చినది

యూరోపు ఖండమువైపు బ్రిటను దండెత్తుటకు ప్రారంభ సూచనయా?

జర్మనుల విపరీతమగు ఆందోళన

లండను, నవంబరు 25:—

"ఆదివారం రాత్రి ఒక బ్రిటిషు గస్తీసైనికదళము జర్మను ఆక్రమణములోనున్న ఉత్తరఫ్రాన్సులో నార్మండీకోస్తాలో దిగెను. సైనికనష్టము లేకుండ బ్రిటనుకు తిరిగి వచ్చెను. ఒక్క బ్రిటిషుసైనికునికి మాత్రము మరఫిరంగిగుండు దెబ్బవల్ల భుజమువద్ద గాయము తగిలెను." అని బ్రిటిషుప్రభుత్వ ప్రకటనవెలువడినది.

బ్రిటిషు సైనికదళము ఎందుకువచ్చెను, యూరోపుఖండములో తా నాక్రమించిన దేశములపై చండయాత్ర సాగించుటకు బ్రిటను తలపెట్టినదా అని జర్మనీ ఆందోళన పడుచున్నది.

జర్మను ప్రకటన

లండన్, నవంబర్ 25:—

చిన్నపడవలపై ఉత్తర ఫ్రెంచికోస్తాలో దినులకు బ్రిటిషు సైనికులు ప్రయత్నించిరనియు, వారిని జర్మన్‌లు తరిమివేసిరనియు జర్మను సైనిక ప్రకటన వెలువడినది.

చీకటియగుటచే బ్రిటిషుసైనికు లందరు తప్పించుకొని పారిపోయిరిగాని పారిపోవు తొందరలో యుద్ధ సామగ్రిని వదలిపెట్టి పోయిరని జర్మన్ రేడియో నేడు ప్రకటించెను.

బ్రిటిషుప్రభుత్వ ప్రకటన

జర్మన్‌లు తెలిపిన పైసంగతులలోని నిజానిజములను బ్రిటిషు ప్రకటన యిట్లువివరించుచున్నది:—

"దివ్య గస్తీసైనికదళము ఉత్తరఫ్రాన్సులో నార్మండీకోస్తాలో దిగెను. బ్రిటనుకు సురక్షితముగా తిరిగివచ్చినది. ఒక్కసైనికునికి మాత్రమే మరఫిరంగి గుండుదెబ్బ తగిలెను. తాను ఆక్రమించిన యూరోపుదేశాల కోస్తాలపై బ్రిటనుదండయాత్ర ప్రారంభించునాయని జర్మన్‌లకుసందేహముగలిగి బ్రిటనుకుఅట్టిఉద్దేశ్యమున్నదా లేదా అను సంగతి తెలిసికొనుట కాతురపడుచున్నారు. ఈ ప్రశ్నకు సమాధానము సూచనగానైనను బ్రిటిషుప్రభుత్వంవారు జర్మనీకి తెలియనియ్యరు. ప్రకటనలు చేయునప్పుడు చాలా జాగ్రత్తగా నుండరు."

అత్యంతదారుణమైన భూకంపం

పోర్చుగలులో సంభవం

అదృష్టవశమున నష్టం కలుగలేదు

కొన్ని క్షణములపాటు ఇండ్లు ఉగ్రముగా కంపించెను

లిస్బన్, నవంబరు 25:—

పోర్చుగలు అంతటను 6-10 గంటలపుడు అతిదారుణమైన భూకంపం సంభవించెను.

లిస్బనులో భూకంపం తీవ్రత

లిస్బను, నవంబరు 25:—

గ్రీన్‌విచ్ సైము అనుసరించి సాయం 5 గం 7 నిమిషములపుడు లిస్బనులో అత్యంత తీవ్రముగా భూమి కంపించెను. ఇండ్లన్నియు ఊగిపోయెను. భూకంపం కొన్నిక్షణముల సేపుయుండెను. జనులు యిండ్లు అంగళ్లు వదిలి బయటవచ్చిరి. కొంతసేపు రాకపోకలు ఆగిపోయెను. గాని తరువాత వెంటనే వ్యాపారము రాకపోకలు మళ్లీ ప్రారంభమయ్యెను.

1755 సంవత్సరమున అత్యంతతీక్షణమైన భూకంపం జరిగినప్పటినుండి భూకంపం సంభవించిననూ నిలువగల యిండ్లు లిస్బనులో కట్టబడెను. ఈ భూకంపంయొక్క తీవ్రత దేశం ఉత్తరభాగమున ఎక్కువగానుండెను. అయితే ఆస్తినష్టంగాని, ప్రాణనష్టంగాని తెలుపబడలేదు.

శాస్త్రజ్ఞుల అభిప్రాయాలు

న్యూయార్కు, నవంబరు 25:—

ఫోర్డాము యూనివర్సిటీలో 1910 సంవత్సరమున కంపనాయంత్రం స్థాపించిననాటినుండి నేడు సంభవించినంతటి అత్యంత ఉగ్రమైన భూకంపం ఎప్పుడూ సంభవించలేదు. మొదటి కంపనము మధ్యాహ్నము 1-11 గంటలకు (తూర్పు స్టాండర్డు టైము) రెండో మారు మధ్యాహ్నము 1-18 గంటలకును సంభవించెను. భూకంపం జరిగిన చోటు న్యూయార్కుకు యీశాన్యముగా 2700 మైళ్ళ దూరమున నుండవచ్చును.

ఈ భూకంపం పట్టిన స్థలముయొక్క కేంద్రం తెలిసికొనుట శాస్త్రజ్ఞులకు సాధ్యంకాలేదు. ఇంతటి ఉగ్రమైన కంపన మరెప్పుడు జరుగలేదు. ఐస్‌లాండు సమీపమున జరిగియుండవచ్చునని అమెరికా మ్యూజియం శాస్త్రజ్ఞుడు డా॥ ఫ్రెడరికుపాగారి అభిప్రాయం. అజీర్ణసర్దనుండవచ్చునని కీన్ సినాటిలో జేవియరు యూనివర్సిటీ శాస్త్రజ్ఞుడు రెవరెండు విట్టగుస్పెస్చులెట్ గారు తెలిపిరి. వాషింగ్టనకు తూర్పుగా 3000 మైళ్లదూరమున జరిగియుండునని జార్జిటౌను యూనివర్సిటీవారు నిర్ణయించిరి.

లండను శాస్త్రజ్ఞుని అభిప్రాయం

లండను, నవంబరు 25:—

సాయంత్రం 5-08 గంటలపుడు తీవ్రమైన భూకంపం జరిగినవిషయం వెస్టు బ్రాంచ్ కంపనాయంత్రమున నూచింపబడెను. కంపనము అతి ఉగ్రముగా నుండినందువల్ల దానిని గ్రహించుటానికి యంత్రానికి సాధ్యపడలేదు. ఇట్టిదారుణమైన కంపనము ఎన్నడు తనయంత్రములో నూచింపబడలేదని జే. జేషా గారు తెలిపిరి.

హిందూ మహమ్మదీయ విభేదములు తాత్కాలికములే!

భారత దేశ మవిభాజ్యము

సర్ యస్. రాధాకృష్ణన్ ప్రసంగము

ఢాకా విశ్వవిద్యాలయం కాన్వొకేషను

ఢాకా విశ్వవిద్యాలయ పట్టప్రదానసభలో సర్ సర్వేపల్లి రాధాకృష్ణనుగారు ప్రసన్యసించుచు యుద్ధానికి ముఖ్యమగు కారణం విశ్వమానవ ఆశయమును అగ్రస్థానమునుంచి తొలగించి జాతీయ ఆశయమునకు అగ్రస్థానము నొసగుటయే యనియు, వివిధజాతులవారు నిష్కాపట్యమును, సౌజన్యమును, ఉదారసాహసమును కలిగివుండనంత కాలమూ ప్రపంచంలో శాంతి యేర్పడదనియు చెప్పిరి.

"ఈ యుద్ధము ప్రారంభమగుట ప్రపంచంలో జాతీయతకు ఉన్మాదావస్థ కలుగుటకు పాయశ్చిత్తమే అగునెడల వివిధజాతులవారు నిరంకుశ ప్రభుత్వాశయమును అవలంబించుటయే వీనికి మూలము అనిరి.

జాతీయత నిజమైన అంతర్జాతీయతకు ముఖ్యమైన పూర్వాంగమే. నిజమైన అంతర్జాతీయతకు విరుద్ధమైన దేదీ జాతీయతలో లేదు.

ఉదారదృక్పథంవల్ల దేశాభిమానమునకు విపులమైన అర్థమునూ, అధికమైన అవకాశమునూ కూడా కలుగుతాయి గనుక విశాలదృక్పథము దేశాభిమానమును బలపరుస్తుందేగాని దాని నంతరింపచెయ్యదు.

ప్రస్తుతం ప్రపంచంలో అన్ని దేశాలున్నూ ఒకదానిపై ఒకటి ఆధారపడివున్నాయి. కనుక యిప్పుడు యేదేశమును స్వతంత్రంగా వుండడానికి వీలులేదు గనుక భారతీయులు జాతీయస్వపరిపాలననుమే కోరుతున్నారు గాని స్వాతంత్ర్యమును కోరడంలేదు" అని యుద్ఘోషించిరి.

డక్కా, నవంబరు 25:—

ఈవారాళ ఢక్కాలో ఢక్కా విశ్వవిద్యాలయ పట్టప్రదానసభ ఛాన్సలరున్నూ, బెంగాలు గవర్నరునూ అయిన సర్ జాను హెర్బర్టుగారి అధ్యక్షతకింద జరిగింది. ఆసభలో వుపన్యసిస్తూ సర్ ఎస్. రాధాకృష్ణగారీరీతిగా చెప్పారు.

అఖండభారతం

"భారతదేశంలోని ప్రజలందరిలోను ఐకమత్యమును కలిగించడమునకే విఖ్యాతులైన భారతీయులందరు ముఖ్యంగా ప్రయత్నిస్తున్నారు. ఆ ధునిక భూగోళంలో కూడా భారతభూమి యావత్తూ ఏక అఖండదేశమనే వ్రాయబడెను. ప్రాచీనకాలంలో రాకపోకల సౌకర్యాలు చాలా తక్కువగావున్నప్పటికిన్నీ దేశం మిక్కిలి విశాలంగావున్నప్పటికిన్నీ మౌర్య గుప్తవంశాలరాజుల పరిపాలనలో దేశమంతయూ రాజకీయమైన యేకీభావమును కలిగించుటకు వారు చాలా ప్రయత్నాలు చేశారు. ఖిల్జీ, మోగ్లాకుమెగటు వంశాల రాజులు భారతదేశమునకంతటికి యేకఛత్రాధిపతులుగానే వున్నారు ఆర్థికంగా దేశంలో వివిధ ప్రాంతాలకు అన్యోన్యాశ్రయం వుంది. ఒక జాతి అనగా ఆ దేశంలో వున్న స్త్రీలూ పురుషులే అని అంగీకరించేయడలబహుప్రాచీన కాలమునుంచిన్నీ కూడా భారతజాతివున్నదని స్థిరపడకమానదు. దీనిమూలములు ప్రాచీన కాలంలో వేరూనాయి. అతి దీర్ఘకాలం నుంచిన్నీ చారిత్రకంగా భారతీయుల లో జాతీయభావం క్రమక్రమంగా వృద్ధి పొందుతూ వుంది. సహన సిద్ధాంతంపైని ఆధారపడి దేశంలో వున్న వివిధ తెగలవారిని మతములవారిని యేకీభవింపజేయడానికి విఖ్యాతులయిన భారత రాజ్యాంగ వేత్తలు ప్రయత్నములను చేస్తునేవున్నారు

అశోకచక్రవర్తి యేకఛత్రాధిపత్యం

మౌర్యగుప్త మొగలు మహారాష్ట్రి కాలాల్లోను, బ్రిటిషు శకంలోను కూడా యీ ఆశయం వుండనేవుంది. అశోక చక్రవర్తి యావద్భారతమును కాశ్మీరు నేపాళదేశములను కూడా పరిపాలించాడు. దేశంలోవున్న వివిధజాతి మతాలను నిర్మూలించడాని కతడు ప్రయత్నించలేదు. అన్ని జాతులవారున్నూ, మతాలవారున్నూ సమానమును సమరపభావమును కలిగివుండవలెననిఅతడుపట్టుపట్టాడు. అశోకుడు మూఢవిశ్వాసమును దురభిమానమును పూర్తిగా నిరసించి, నిజమైన నమ్మకం గలవారిని చాలా గౌరవించాడు. మతముల పట్ల నతడు ఉపేక్షగా వుండలేదు. రాజకీయమైన ఆవశ్యకతలవల్ల అతడు తనపద్ధతిని యేర్పరుచుకోలేదు.

ఖురానులోని ఉపదేశాలు

ఇండియా హిందూ బౌద్ధమతములవారు అనాదికాలంనుంచిన్నీ సామరస్య విధానమునే అనుసరిస్తున్నారు. వేరు వేరు జాతులవారున్నూ మతాలవారున్నూ సోదరభావతో కలసి పనిచేయడమే వారిపద్ధతి. ఇస్లాం మతంవారు యీ పద్ధతికి ప్రతికూలురుగావున్నారు" అని కొందరంటున్నారుగాని యిది నిజంకాదు. ఖురానులో చాలా చోట్ల మిక్కిలి ఉదారములైన వుపదేశాలున్నాయి సమానభావమునకే ఖురానులో అధికమైన ప్రాధాన్యము యివ్వబడెను. "ఒక్కవంతునిచే పంపబడిన దివ్యపురుషులైన దేవదూతలు ఇండియాలోకూడా వున్నా"రని ఖురానులో వున్నందువల్ల ముస్లిములు యీ విషయమును నమ్ముతున్నారు. హిందూ ధర్మశాస్త్రాలలోని రాజులవలెనే మొగలు చక్రవర్తులు మిక్కిలి ప్రబలిన సిపాయీల తిరుగుబాటు జరిగినప్పుడు సిపాయీలలో హిందువులు ముస్లిములు కలిసియే యూరోపియనులతో పోరాడారు. ఇండియాలో అనేకశతాబ్దాలనుంచి యీరీతిగా హిందువులు ముస్లిములు అత్యధికమైనఅన్యోన్యభావంతో కలిసి నివసిస్తున్నారు.

తాత్కాలిక విరోధాలు

ఇటీవల కొంతకాలంనుంచి యీ రెండు మతాలవారికీ అన్యోన్యం చెడిపోయింది విరోధాలధికమవుతున్నాయి. ఇది మనుష్యస్వభావానికిన్నీ ప్రాచీనుల పద్ధతికిన్నీకూడా విరుద్ధమేగనక యిది కేవలం తాత్కాలికమే అని నేను నమ్ముతున్నాను.

హిందూ ముస్లిం మైత్రికి నిదర్శనాలు

ఇప్పుడుకూడా ఇండియాలో హిందూ ముస్లిం యువజనుల కన్యోన్యం చాలా అధికంగానే వుంది. విదేశాలలోవున్న ముస్లింల ఇండియాపట్ల అత్యధికమైన దేశాభిమానం వెల్లడిస్తున్నారు. ఈ రెండు మతాలవారిలోను జాతీయభావం అధికమవుతూవున్నకొలది ఈ 2 మతాలవారికీ సామరస్యంకూడా అధికమవుతూవుంది.

ఇండియాకు వెలుపలనున్న ముస్లింరాజ్యాలు

ఇండియాకు వెలుపల ముస్లిము దొరతనాల పరిపాలనకింద వున్న దేశాలలోని ముస్లిములు ఇండియాలో వున్న ముస్లిముల విషయంలో ప్రత్యేకమయిన శ్రద్ధను చూపించలేదు. ఆయాదేశాల అభివృద్ధికి సాధకులైన వారిలో రాష్ట్రీయమయిన జాతీయభావమే ప్రధానశక్తిగా పనిచేస్తూవుంది. ఓటమాను (ముస్లిం) సామ్రాజ్యానికి లోబడివున్న (ముస్లిం) దేశాలవారు 1918 లో తిరుగుబాటుచేసి స్వాతంత్ర్యమును పొందారు. వారిలో 4 జాతులున్నాయి.

టర్కీలో ముస్తఫా కెమలుపాషా పరిపాలన

దేవుడే సర్వాధికారి అనే నమ్మకంతో మధ్యయుగంలో యేర్పడిన రాజ్యాంగవిధానమును అంతరింపజేసి టర్కీలో ముస్తఫా కెమలుపాషా నవీనరాజ్యాంగ విధానమును యేర్పరిచాడు. ఖాలిఫా పదవిని రద్దుచేశాడు. ప్రజల సర్వాధికారంతోకూడిన ప్రజాపరిపాలన పద్ధతిని యేర్పరిచాడు. ఈ తనిపరిపాలనలో టర్కీవారి కందరికి జాతీయతయె ముఖ్య సిద్ధాంతంగా యేర్పడెను. టర్కీదేశ సరిహద్దులలోపలనివసిస్తూ టర్కీ భాషమాట్లాడుతూ టర్కీ జాతీయఆశయము కలవారిస్తూ వుండేవారందరూ తురుష్కులే అని కెమలుపాషా ప్రకటించాడు.

ఈజిప్టుదేశంవారు ఆదేశమును స్వతంత్రదేశంగా వృద్ధినొందించడం నిమిత్తం చాలా శ్రద్ధగా పనిచేస్తున్నారు.

పారసీకం మరియక స్వతంత్రదేశం. మతముల ప్రచారమునకు సంబంధించిన గ్రంథాలు మొదలైనవాటి నెవరూ పారసీకములోకి తీసుకొనిరాకూడదని అక్కడి దొరతనమువా రాజ్ఞాపించారు.

ఆఫఘనుదేశమువారు కూడా ఆదేశంలో జాతీయ ప్రభుత్వమునే యేర్పరుస్తున్నారు. చీనాలోవున్న ముస్లిములు జపానులోవున్న ముస్లిములతో యుద్ధంచేస్తున్నారు.

భారతీయ సమస్యలన్నీ భారతీయుల కందరికి సంబంధించినవె

ఇండియా దేశంలోని సమస్యలన్నీ దేశీయుల కందరికి సంబంధించినవే గాని యేదో ఒకమతం వారికి మాత్రమే సంబంధించినవి కావు. అవి మతములకు సంఘములకు లెగలకు సంబంధించినవికావు. శాంతికాలములోను యుద్ధకాలములోను కూడా ప్రజలందరూ అయికమత్యంగానే వుండవలెను.

ఇప్పుడు కలిగిన ఆపద దేశీయులకందరికీ సమానమైనదే మన దేశమునకు స్వాతంత్ర్యం లభించేలాగుచేయడంలోను, దానిని నిలుపుకోగలగడంలోను దేశీయులందరూ యేకీభావంతోనే పని చెయ్యవలెను. దేశంలో అన్ని మతాలవారికీ కూడా అన్నవస్త్రాదులూ ఆత్మగౌరవమూ ముఖ్యంగా లభించవలెను. సాంఘికములైన లోపాలన్నీ తొలగవలెను.

అధికారం తొలగవలెను

వీటినన్నిటిని మనం సాధించ గలిగినట్లయితే యిప్పుడు దేశంలో మత కలహాలు రూపంగా యేర్పడిన అంధకారం పటాపంచలవుతుంది. మతకలహాలనే యీ అంధకారం తొలగకపోతేనూ దేశంలో స్వపరిపాలనం యేర్పడకపోతేనూ తక్కినవి యెన్నివున్నాకూడా యేమీ లాభం లేదు.

విశ్వవిద్యాలయాలముఖ్యకర్తవ్యము

ఇండియా దేశంలోవున్న హిందువులు, ముస్లిములు, బౌద్ధులు, క్రైస్తవులు, యూదులు, పార్సీలు మొదలైనవారికందరికీ కూడా ఇండియాదేశంపైని గాఢతమమైన అభిమానమును కలగజేయడమే దేశంలోని విశ్వవిద్యాలయాలన్నిటికి ముఖ్యకర్తవ్యమై వుంది వీరు మతద్వేషంతెచ్చిపెట్టుకోవడంవల్ల కలిగిందేగాని యిది సహజంగా కలిగినది కాదు. చవకరకంపత్రికలున్ను ప్రజలకలహాలను కలిగించడమే వృత్తిగాపెట్టుకున్నవారు న్ను ఇటువంటి పూత పలుకులను బిగ్గరగా వెబుతూ ప్రజలలో స్వార్థపరత్వం అధికమయ్యేలాగుచేస్తూవుంటారు. ఈరీతిగా వాలున మూలలనుండి వెలువడుతూ వున్నగావు కేకల గగ్గోలులో నకరి భామలు మరివకరికి సరిగా ధ్వనడవు.

భావములనే నూతులలో విషప్రయోగం

ప్రజల కందరకు స్నానపానములకు నీటిని సమకూర్చే రిజర్వాయరులలోనినీటిలో విషం చేరినట్టయితే మన మందరము మన ఆస్మత్తిని మిక్కిలి బిగ్గరగా వెల్లడిస్తాము. అవిషమును పూర్తిగా నిర్మూలించేవరకు మనకు సంతృప్తి కలుగదు. ఇప్పుడు మన భావాలనే నూతులలో స్వలాభం కోసం స్వార్థపరులైన మన నాయకులే నిరంతరము విషమును కలుపుతూనే వున్నారు కాని దీనిని నిరోధించుటకు మనకు శక్తిలేనందున మనం కోయుగాసుకొనిచూస్తూ వుండవలసిన గతిలో మన మిప్పుడున్నాము. జీవితమును గురించి సరియైన దృక్పథం మళ్లీ మనకు కలగవలెనంటే పౌరసత్వాశయం మహోన్నతస్థితిలో వుండవలెను. స్వలాభంకోసము స్వపక్షస్వమతస్వసంఘాల లాభంకోసమూ ప్రజలుపని చెయ్యకూడదు. పరస్పర సద్భావం కలగడానికిపుడు యేర్పడిన నిరోధాల నన్నిటిని విద్యాసంస్థలే తొలగించవలెను. విద్యార్థులకు భోజనమునకు బసలకు కూడా విశ్వవిద్యాలయాలవారే యేర్పాటులనుచేస్తే అటువంటి విశ్వవిద్యాలయాలలో చదివేవిద్యార్థులకందరికి అన్నిమతాలవారికీ నిరంతరసాహచర్యం తప్పనిసరిగా కలుగుతుంది. అందువల్ల అనుమానాలు అపోహలు మొదలైనవన్నీ వెంటనే తొలగిపోతాయి. పరస్పర సహకారసద్భావాలు చాలా అధికమవుతాయి. ఇటువంటి విశ్వవిద్యాలయాలలో మనకు కలిగిన అలవాటులున్నూ, భావాలున్నూ ప్రజలలో నిర్మలబీజాలను వెదచల్లడానికి మాత్ర వుపయోగపడేయెడల అటువంటి విశ్వవిద్యాలయాలనన్నిటిని పూర్తిగా నిర్మూలించవలసిందే. ఈ రెండు మతాలవారిలోను విభేదాలను కలిగించడానికి పూనుకున్నవారికిప్పుడు బలం చాలా అధికంగా వున్నమాట నిజమేగాని అంతమాత్రంవల్ల దేశీయులు హతాశులు కాగూడదు. వారిని మనంద్వేషించగూడదు. ప్రజలమృదుస్వభావమునుసత్యమునొక్క పవిత్రతను మీరెన్నటికి మరువగూడదు. ప్రజల ఆవశ్యకతలనిమిత్తము మీరు వీటిని వుపయోగిస్తూవుండవలెను.

యీ యుద్ధ విషయంలో భారతీయులందరు మనకు పూర్వకంగా బ్రిటిషువారి పక్షమునే వున్నారు. ప్రజలలో యిప్పుడు కలిగిన అవిశ్వాసమును అభిప్రాయ భేదమును దొరతనంవారు వెంటనే తొలగిస్తే ప్రజలందరు యింకా చాలా అధికమైన వుత్సాహంతో యుద్ధ కార్యాలుకేరవేరుస్తారు.

* * *

ఛాన్సలరు ఉపన్యాసం

దేశంలోకిరాతకత్వం ప్రబలమగుట

సర్ రాధాకృష్ణగారు మాట్లాడినతరువాత గవర్నరున్నూ ఛాన్సలరున్నూ అయిన సర్ జాను హెర్బర్టుగారు వుపన్యసిస్తూ యీలాగు చెప్పారు.

"దేశంలో చాలాచోట్ల కిరాతకత్వంతో కూడిన హిందూముస్లిం కొట్లాటలు తరుచుగా జరుగుతూవున్నప్పటికీ వీటిని ప్రోత్సాహపరుస్తూవున్న తుంటరు విశ్వవిద్యాలయాలవారిని ఛేదించడం నిరుత్సాహపరచడం మొదలైనవి యెంతమాత్రం జరగగూడదు ఇటువంటి సమయాలలోనే విశ్వవిద్యాలయాలవారు తమ సిద్ధాంతాలను సమర్థించడంలో సర్వశక్తులను వినియోగించవలెను. నాగరిక సిద్ధాంతాలను స్థిరపరచడానికి దీక్షబూనిన విశ్వవిద్యాలయాలవారు యేమాత్రం దౌర్బల్యమును చూపినా మతకలహములను ప్రోత్సాహపరుస్తూవున్న తుంటరులకు బలం చాలా అధికమవుతుంది.

ఇండియాకు జర్మనీకి తేడా

ఇప్పుడు జర్మనీలోని విశ్వవిద్యాలయాలే విద్యార్థులకురాతకసిద్ధాంతాలనునూరిపోస్తూ వాటినిగురించి ప్రచారం కూడా చేస్తున్నాయి. ఇండియాలో యీ కిరాతకత్వం విశ్వవిద్యాలయాలకు వెలుపలను మాత్రమేవుంది కాని యిప్పటివరకిది విశ్వవిద్యాయాలలో ప్రవేశించలేదు. దీనిని నిర్మూలించడానికి ఇండియాలోని విశ్వవిద్యాలయాలన్నీ మిక్కిలి గట్టిగా ప్రయత్నమును చెయ్యవలెను.

దేశరక్షణ:-పట్టములను బడసినవారి కర్తవ్యం

ప్రస్తుతకాలంలో ప్రపంచమందంతట అతిశీఘ్రంగా చాలాగొప్పమార్పులు కలుగుతున్నాయి. ఇండియాలోకూడా చాలామార్పులు కలుగుతున్నాయి. ఈ దేశానికి నాలుగువైపులలోనువుండి, భూమిమీదనుంచిన్నీ సముద్రంమీదనుంచిన్నీ ఆకాశంమీదనుంచిన్నీ యీ దేశమును కాపాడుతూవున్న పదాతి, నౌకా, విమానదళాలవారికి కావలసిన ఆయుధసామగ్రులు ఫిరంగులు మొదలయిన వాటినన్నిటిని యిండియాలోనే యిప్పుడు మిక్కిలి హెచ్చుగా తయారు చేస్తున్నారు.

యువజనులు సేనలో చేరవలెను

ఇప్పుడు శత్రువులు ఇండియామీదకూడా తమ ఫిరంగులను గుమిపెట్టి వాటిని కాల్చడానికి సిద్ధంగావున్నారు. ఈఫిరంగులనన్నిటిని మనం వెంటనే ధ్వంసం చెయ్యవలెను. 150 యేళ్ళ మధ్య ఇండియాదేశంమీదికి మనదేశంవారు యుద్ధానికిరాలేదు. ఈవారాళ ఈ సభలో విశ్వవిద్యాలయపట్టాలను బడసిన యువజనులలో చాలా మందికి పేరు వేరు విభాలైన దేశరక్షణ కార్యాలలో పనిచేయడానికి అవకాశములు వుండవచ్చును. మీలోఅర్హతలు గలవారందరు సేనలోనైనకు లుగానో, నావికులుగానో వైమానికులుగానో చేరవలెను. ఆలాగు చేరలేనివారు యెన్నికలశాఖలలో చేరవలెను. తక్కిన వారు యుద్ధపరికరాలను తయారు చేస్తూవున్న యంత్రశాలలలో చేరవలెను. ఈ పనులలో మీరు దేనిని చేసినా కూడా నాజీలవల్ల ఇండియాకు వుపద్రవం కలుగకుండా కాపాడినవారే వుతారు. ఇప్పుడు యుద్ధము నిమిత్తము యేర్పరచబడిన పరిశ్రమలు యుద్ధము ముగిసిన తరువాత కూడా దేశములో పనిచేస్తూనే వుండవలెను.

నూతన ప్రపంచములో నాగరికత నేర్పరుచుట

ప్రస్తుతము మీరు వివిధ దేశాలకు సంబంధించిన సమస్యల నన్నటిని సరిగా తెలుసుకోవలెను. ఇప్పుడు చాలా దేశాలు వకదానిపై నొకటి ఆధారపడుతూవున్నాయి ఇప్పుడు రాకపోకలు అతిశీఘ్రంగా జరుగుతున్నాయి. గ్రామాలపరిస్థితులకు దేశాలపరిస్థితులకు చాలా తేడావుంది. నవీన ప్రపంచంలో నాగరకతను వృద్ధిపొందించకోవేరానికి మనోజయం, శక్తి, ఉత్సాహం, ధైర్యం, సహనం, త్యాగం యివన్నీ ముఖ్యంగా వుండాలి. నూతనపరిస్థితుల కనుగుణంగా పనిచేయడానికి మనుష్యులు పూర్తిగా మీకు స్వాధీనత కావాలి.

ఈ యుద్ధంలో జయం కలిగిన తరువాత ప్రపంచంలో అధికమైన అనుకూల స్థితి యేర్పడుతుంది. దానిలో మీరందరూ పని చేయవలెను. మీ విద్యను మీ దృక్పథమును బట్టి మీప్రయత్నాలు సఫలంకావడం కాకపోవడం జరుగుతూ వుంటుంది. ఇప్పుడేర్పడిన పరిశ్రమలు ప్రజల నిరుత్సాహంవల్లనే అంతరించిపోయాయన్న అపఖ్యాతి కలగగూడదు.

వైసుఛాన్సలరు డాక్టరు ఆర్. సి. ముజుందారుగారందరికీ స్వాగతమిస్తూవక్కాల్లరులను గురించి డాట్లాడారు.

(అ. ప్రె.)

నెల్లూరు పరిస్థితులు

హిందువులకు చెడిలువేసి కోర్టుకు తీసికొనిపోవుట

(స్వకీయవిలేఖరి)

నెల్లూరు, నవంబరు 25:—

నిన్నటిదినము పోలీసువారు 8 మంది హిందువులను అరెస్టుచేసి చేతులకు బేడీలను తగిలించి సబ్ మేజిస్ట్రేటుకోర్టుకు తీసికొనిపోయిరి. దీనివల్ల నగరమున ఒకవిధమగు ఉద్రేకము వ్యాపించినది.

నిన్నరాత్రి ఒక మహమ్మదీయుని ఇల్లు తగులబడెను.

శ్రీ ప్రకాశంపంతులుగారు ఈ నగరమునకువచ్చి స్థానిక ప్రముఖులతో సంభాషణలు జరుపుచున్నారు:

నెల్లూరు, నవంబరు 26:—

ఒక ముస్లిము పోలీసు జమాను బేడ్రీసులో సైకిలుమీద స్టోవుహాసు పేటలో పోవుచుండగ ఒక హిందువుచే పొడుచబడెను. పొడువబడినచోటునుండి రక్తపుమరకల నను సరించిపోయి ఒకయిల్లు సోదా చేయబడెను. జవాను ఆస్పత్రిలో చేర్చబడెను.

బజారు పడమర కొన్నియిండ్లు కాల్చబడినవి. అని జిల్లాకలక్టరుగారు ప్రకటించిరి.

ఇంగ్లాండుపై శత్రువిమానదాడి

కొంత ఆస్తినష్టం ప్రాణనష్టం కలిగెను

ఒక శత్రువిమానం కూల్చబడెను

లండన్, నవంబరు 26:—

నిన్నరాత్రి ఇంగ్లాండువైరృతిభాగమందు పలుచోట్ల కొన్నిశత్రువిమానాలు దాడిచలిపి బాంబులు పడవేసెను. కొన్నియిండ్లు ధ్వంసమయ్యెను. కొందరు చనిపోవుటయు కొద్దిమంది గాయపడుటయు సంభవించెను. ఒక శత్రువిమానం కూల్చబడెను. అని విమానమంత్రివర్గ ప్రకటన తెలుపుచున్నది.

మదరాసుబస్సుసమ్మె విచారణ

మదరాసు, నవంబరు 26:—

మదరాసు బస్సుపనివారి సమ్మెకట్టును గూర్చి విచారించుటకు న్యాయమూర్తి బర్నుగారిని ప్రభుత్వంవారు నియమించిరి.

(1) 13-4-41 తేదీన ప్రభుత్వంవారు ప్రకటించిన పరిష్కార నియమములను, 12-6-41 తేదీన ఒప్పందపడికమరతులను బస్సు యజమానులు సరిగా అర్థంచేసుకొని అమలు జరిపిరా లేదా యనువిషయమును, (2) దౌర్జన్యసేరములకై శిక్షింపబడిన పనివారు తప్ప తక్కినవారిని తిరిగి పనిలో చేర్చుకొనవలెనని (9-7-41) తేదీన ప్రభుత్వంవారు ఒసంగిన సలహా అప్పటి పరిస్థితుల ప్రకారం న్యాయంగానున్నదా యనియు బర్నుగారు విచారింతురు.

బస్సుల వన్న

మోటారుబసుల పన్ను నిర్ణయింపబడిన మూడుమాసముల మధ్యకాలంలో వాటికి అవిగాసు యంత్రాలు నిర్మింపబడినచో, వాటిపైపన్ను పోలేటూప్రకారమే మిగిలియున్న కాలమునకు పుచ్చుకోవలెనుగాని, పూర్తిగ మూడుమాసాలకు కాదని ప్రభుత్వంవారు ఉత్తరువు చేసిరి.

(5-వ పేజి తరువాయి)

ఇది నిజమైనా అందువల్ల కలిగే యుక్తి ప్రయోజనంగురించి ఏమీ చెప్పవీలులేదు.

జర్మన్ ప్రకటన

ఉత్తరాఫ్రికా అన్నిరంగములందు భీకర యుద్ధము జరుగుచున్నదనిమాత్రం లిబియాగురించి జర్మను అధికారప్రకటనలో తెలుపబడెను.

ఒక్కొకఖైదీకి అణా చందా

లండన్, నవంబరు 24:—

సైరినేకాలోని సామ్రాజ్యసేనలకు సౌకర్యములు ఏర్పాటు చేయడానికి గాను ఇవాళ ఏర్పడిన కెయిరోక్లబ్బువందా లిబియాలో పట్టుకొనబడు ప్రతి జర్మనుఖైదీకి ఒక ఫార్తింగు అని నిశ్చయించబడినది. గత శితాకాలయుద్ధంలో 1,50,000 మంది ఇటాలియనులు పట్టువడిరి. కాబట్టి ఇప్పుడు పట్టుకొనబడు ప్రతిఇటాలియనుకొరకుగాను అర ఫార్తింగు మాత్రమే చందా నిర్ణయింపబడినదని డెయిలీ ఎక్స్ప్రెస్సు కెయిరోవిలేఖరి నవంబరు 23న తెలిపెను.

హాస్య ఘట్టములు

లిబియాలో రాయిటరు ప్రత్యేకవిలేఖరి ఇట్లు తెలుపుచున్నాడు:—

లిబియాయుద్ధం దారుణంగానున్నా నమ్మదగిన అంశములు కూడ ఉన్నవి. ఒక జర్మను మోటారుసైకిలువాడు పక్కబండిలో ఒకనిని ఎక్కించుకొని బ్రిటిషుశ్రేణికి నేరుగా వచ్చి, గంభీరముగా సెల్యూట్ చేసి, నాయకుడెక్కడ అని జర్మనుభాషలో అడిగెను. వారిద్దరిని ఖైదుచేసిరి.

ఒక బ్రిటిషుటాంకు తగలబడెను అందులోని లెఫ్టినెంటు నాకర్లతో దిగి, ప్రక్కన పొదలలో చచ్చినట్లు నటించిపడియుండెను. జర్మనులు వారిపక్కన చూడకుండానే వెళ్లిపోయిరి. చీకటిపడిన మీదట వారులేచి టాంకుటోనిమాపులను ఇతర వస్తువులను నాశనంచేసి బ్రిటిషుశ్రేణి చేరిరి.

భారతీయ సైనికుల సాహసము

సిద్ధీ ఒమారునోవాను పట్టుకొనుటలో భారతీయ సైనికులు చూపిన అద్భుత సాహసము గురించి డిల్లీ ప్రకటనలో తెలుపబడెను.

జర్మను సరఫరా ఏర్పాట్లు

లండన్, నవంబరు 25:—

సలోనికాలోనికి జర్మనులు టాంకులను, ఆయుధములను, సామగ్రిని చేర్చుచున్నారు. అక్కడ నుండి క్రీటుకు పోవుటకు సులభము. అక్కడనుండి విమానరక్షణ క్రింద లిబియాకు అవి పంపబడును, అని అంకారా నుండి మార్టిన్ అగ్రాంస్కీ ఇవాళ ఉదయం తెలిపెను.

ఒక జర్మను టాంకును పట్టుకొనుట

కెయిరో, నవంబర్ 25:—

దక్షిణాఫ్రికను లెఫ్టినెంటు ఒకడు ఒంటరిగా అతి సాహసంగా ఒక జర్మను టాంకును పట్టుకొనెను. అందులోని జర్మనులచేత దానిని మరమ్మతు చేయించి, దక్షిణాఫ్రికను సైన్యములున్నచోటికి నడిపించెను. అతడు అతి ధైర్యము, నెమ్మది చూపెను అతని చర్యవల్ల కొత్తరకం జర్మను టాంకును పరిశీలించే అవకాశం కలిగింది.

ఆఖరుకు కాల్బలమే నిర్ణయించును

సిడ్నీ, నవంబరు 25:—

టాంకులు, విమానములు, తుపాకులు ఉన్నా, సైనికులు అన్ని యుద్ధాలలోవలెనే ఈ లిబియా యుద్ధంలో కూడ ప్రధానమే. ఆఖరు ఘట్టములు ముష్టాముష్టి యుద్ధాలే తేలునని ఆస్ట్రేలియాసేనాని సర్ తామస్ బ్లామీ చెప్పెను.

కావ్యకవి నీరూరూపు ఊరూర

పళ్కీ-ఇండ్లునిబ్బు! నాత్రోత్త కావ్యమమ్మ వేయింపుడు మీభాటతో! హృదయమూపువాడేకవి. 'పల్నాటి (నాటక), అశోక; రామదాసు; ఖరంగి (కావ్య) పాపులలో! (వంగవాముల రామచంద్రరావు, బ్రాడీపేట, గుంటూరు.)

కుష్టు, బొల్లి వగైరా

మేవ మచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

(4 వ పేజి తరువాయి)

ఆర్థికోపసంఘం

(11) ఆంధ్రమహాసభనిమిత్తం ధనము సేకరించుటకై క్రిందివారి నుపసంఘముగా నియమించుచున్నారు.

1. శ్రీ చల్లపల్లి రాజాగారు, 2. శ్రీ పైడా వెంకటనారాయణగారు, 3. రా. బ. తెల్లాపల జాలయ్యగారు, 4. కంచర్ల రామబ్రహ్మంగారు, 5. జల్లు వెంకటసుబ్బారావుగారు,
6. పైడా సుబ్రహ్మణ్య శ్రేష్ఠిగారు.
7. కొప్పరపు సుబ్బయ్య చెట్టిగారు
8. దేశపాండ్య సుబ్బారావుపంతులుగారు
9, మ. పట్టాభిరామరెడ్డిగారు
10. భూ. వెంకటపతిరాజుగారు.
11. కాకరపర్తి భావన్నారాయణగారు.

మహాసభా ప్రచార సంఘం

12. ఆంధ్రదేశంలో వివిధప్రాంతాలకును ఈ మహాసభా నిర్ణయములను ప్రచారము చేయుటకుగాను ఈ దిగువవారిని ప్రచార కమిటీగా నియమించిరి.

1. మారేపల్లి రామచంద్రశాస్త్రిగారు, 2. డా॥ మారేమండ రామారావు, 3. పి. భీమలింగమూర్తి, 4. చింతమనేని భావయ్య చౌదరి, 5. అయ్యంకి వెంకటరమణయ్య 6. మల్లెల శ్రీరామమూర్తి, 7. యం. ఫాపన్నసుప్త, 8. పుడ్రంగి కేశవరావు, 9. కె. లక్ష్మీపతిరావు, 10. ఏ. వెంకటరత్నమూంబ, 11. చేకుమళ్ళ రామచంద్రరావు, 12. గుమ్మిడిదల దుర్గాబాయమ్మ, 13. గుమ్మిడిదల సుబ్బారావు, 14. డబ్ల్యు. వి. రామారావు, 15. మాగంటి బాపినీడు, 16. యం. బాబూరావు, 17. బి. యస్. మూర్తి, 18. పి. సూర్యనారాయణరావు, 19. నేతు మాధవరావుగారు (గుంటూరు) 20. తట్టా రాఘవాచారి, 21. గండికోట సత్యనారాయణమూర్తిగార్లు.

బెజవాడలో కార్యాలయం

13. వచ్చేసంవత్సరములో మహాసభ కార్యాలయం బెజవాడలో ఉండుటకు తీర్మానించడమైనది.

14. యితర తీర్మానము లన్నియు కార్యనిర్వాహకవర్గమువారి పరిష్కారమునకువదిలి వేయడమైనది.

ఇంగాక ఎం. ఎస్. ఎం, బి. ఎస్. ఆర్ రైల్వేలలో ఆంధ్రులకు కల్గుచున్న యిబ్బందులనుగురించి తన్నివారణచేయు నవసరమును గురించియూ తీర్మానములు గావింపబడెను

స్థాయీసంఘ సమావేశానంతరము కార్యదర్శి శ్రీ గుమ్మిడిదల వెంకటసుబ్బారావుగారు స్థాయీసంఘ సభ్యులను సర్ విజయాగారి కెరుకపర్చిరి.

అధ్యక్షునకు సభ్యుల విన్నపము

మహారాజకుమార్ గారిని ఆంధ్రదేశములో సంచారము చేయవలసినదిగా, వివిధజిల్లాల ప్రతినిధులు కోరిరి. ముఖ్యముగా ఖరగ్పూర్, జంషెడ్పూర్ మున్నగు రాష్ట్రేతరమందు నివసించుచున్న ఆంధ్రులు తాము పడుచున్న యిబ్బందుల వివరించి, అఖిలభారత ఖ్యాతిగల్గిన సర్ విజయాగారు ఆప్రాంతములలో సంచారమొనర్చిన, తప్పక అటి ఆంధ్రులకష్టములు నివారణ కాగలవని.

కార్యదర్శి శ్రీగుమ్మిడిదల వెంకటసుబ్బారావుగారు మహారాజకుమార్ గారు కారాగృహమునకుపోవు ప్రయత్నం మానుకొనవలెననియు, ఆంధ్రదేశమందు బాగుగా సంచారముచేయవలయుననియూ కోరిరి.

ఇంతటితో సభ పూర్తియయ్యెను.

పత్రికా సంపాదకులకు విందు

విశాఖపట్నంలో జరిగిన ఆంధ్రమహాసభకు వచ్చిన పత్రికా సంపాదకులు విలేఖరులందరికి శ్రీ ఉప్పులూరి కాళిదాసుగారు, ఆనందవాణి సంపాదకులు తమ స్వగృహమున విందు చేసిరి. శ్రీ. శంభుప్రసాదు (ఆంధ్రపత్రిక), కో. రామారావు (నేవనలు హెరాల్డు), కో. రామకోటీశ్వరరావు (త్రివేణి) గార్లు సంపాదకులును, విలేఖరు లందరును విందులో పాల్గొన్రిరి.

లండను మార్కెట్టు

(యూ. ప్రెస్. కేబిల్)

లండను, నవంబరు 25:—

స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం మందంగానుండెను. ముఖ్యపారిశ్రామిక వాటాల వెలలు మొదట మందగించి తరువాత స్థిరపడెను. గిల్టుఎడ్జీలు మార్పులేకుండెను. రైలు పట్టాలవెల తగ్గెను. విదేశీయ బాండ్లలో జపానుబాండ్లు అస్థిరంగానుండెను. బ్రేజిల్ ఈజిప్టుబాండ్లధరలు బాగానుండెను. వాల్‌స్ట్రీటు వ్యాపారం మందంగానుండెను.

విదేశ ధరలు

(యూటగు ప్రత్యేక సర్వీసు)

లండను వెండి బంగారు

లండను, నవంబరు 25:—

	కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23-1/2	23-1/2
వాయిదా	23-1/2	23-1/2
కొన్సులార్ బంగారు పా.	8-8 ని	8-8 ని

లండను స్టాక్ మారకము

లండను, నవంబరు 25.

	కడపటిధర	నేటిధర
యూనాయిటెడ్ స్టేటుల ఋణపత్రములు 3½% పా	69½	69½
కాన్సోల్సు 2½%	82⅞	82 1/8
కన్వర్షనులోను 3½%	105-1/2	106-1/2
యుద్ధపత్రములు 3½	104-1/2	104-1/2
ఫండింగులోన్ 4%	114-1/2	114-1/2
విక్టరీబాండ్లు 4%	113-7/8	113-7/8
చార్టర్డుబ్యాంకు ఐ & సి.	9-3/8	9-3/8
ఈస్టరను బ్యాంకు పా	5/-	4⅞
హాంగ్ కాంగ్ స్యాంగేబ్యాంకు	80/-	81/-
నేషనల్ బ్యాంకుఆఫ్ ఇండియా	36½	36½

న్యూయార్కు దూది

న్యూయార్కు, నవంబరు 25

	సోమవారము క్లోజింగు	మంగళవారము క్లోజింగు
డిసెంబరు	15.83/15 84	15 85/15 85
జనవరి 1942	15.89 15.89	15.91 15.91
మార్చి	16.08/16 10	16 16/16 19
మే	16.20/16 21	16.27/16 28
జూలై	16.23/16 25	16.33/16 33
అక్టోబరు	16.28/16.28	16 34/16 34
మధ్యరకము హాజరు	7.09	17.14

March (Highest) 16.22 at 11.54 Am
,, (Lowest) 16.04 at 10.01 Pm

న్యూయార్కు మారకము

న్యూయార్కు, నవంబరు 25:—

వెనుకటి ముగింపు నేటి ముగింపు

టి న్యూయార్కు లండను మీద 4.08¾ 4.08¾

కలకత్తా మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, నవంబరు 25:—

షేర్ మార్కెటులో ధరలు స్థిరంగానుండి అన్నిటిలో వేరం బాగా జరిగెను. దూది బొగ్గులు నారమరలు తేయాకులు ముఖ్యపారిశ్రామిక వాటాల వెలలు గిరాకివల్ల మరింత పెరిగెను. ఇంజనీరింగు వాటాలుకూడా అభివృద్ధి గాంచెను. గనుల వాటాలు స్థిరంగానుండెను. గవర్నమెంటుసెక్యూరిటీలు మార్పులేకుండెను.

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, నవంబరు 25:—

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపు వేళకు ధర లీ క్రిందివిధముగా ఉన్నవి:—

బ్రోచ్ (క్రొత్త ఎప్రిల్-మే 1942)	236 4 0	
ఉమ్రా (డిసెంబరు-జనవరి)	198-12-0	
,, (మార్చి-1942)	189-8-0	
బెంగాల్ (డిసెంబరు-జనవరి)	142-4-0	
,, (మార్చి-1942)	145-4-0	
బ్రోచ్ ఏప్రిల్-మే అత్యల్పధర	240-4-0	
,, ,, అత్యల్పధర	235-12-0	

దూదిధర నిలుకడతో ప్రారంభమై వేరంవల్ల హెచ్చి మళ్లీ తగ్గి తరువాత హెచ్చి మరొకమారు తగ్గి ముగింపువేళకు నిలుకడతో నుండెను.

కొలొంబో రబ్బరు

కొలొంబో, నవంబరు 25:—

నేడు రబ్బరువెల చాప 56 సెంట్లు.
క్రేప్ 57½ ,,
నిన్నటి ముగింపువెలలు అవే.

సింహళపు పంటలు

కొబ్బెర (బారువ 1-కి) రూ. 34/75
కొబ్బెరనూనె తెల్లది (యూ. ఓ. బి. లన్సు 1-కి) రూ. 330/00 (నామకం)

(అ. ప్రె.)

బొంబాయి మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, నవంబరు 25:—

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజిలో యీవారం ధరలు హెచ్చే ధోరణిలో నుండి వేరం జరిగేకొద్దీ అభివృద్ధిగాంచెను మిల్లు వాటాలకు మంచిగిరాకియుండెను. అందువల్ల ధరలు బాగాపెరిగెను. స్వదేశీ వాటాల వెలరూ 554 తో స్థిరంగా ముగిసెను ఉక్కు వాటాలుకూడా పెరిగెను. పేపరు నిలుకడతో నుండెను.

గవర్నమెంటు సెక్యూరిటీలు

2¾% 1948/52 98/2, 3% ఋణము 1941 100/-, 3% 1951/54 99/13, 3% 1963-65 95/-, 3½% వడ్డీ ప్రభుత్వపత్రములు 96/-, 3½% ఋణము 1947/50 103/4 4% 1943 103/12, 4% ఋణపత్రం 1960-70 111/-, 4½% 1955-60 114/13, 5% 1945-55 110/15, 3% 1946 102/-

మిల్లుల వాటాలు

అహమ్మదాబాదు అడ్వాన్సు 395/-, బొంబాయి కలంకారి 1482/8, సెంట్రల్ ఇండియా 483/9 సెంచరీ 512/-, కోలాబా 267/-, గోకాక్ 342/8, ఇండియన్ స్లీచింగ్ 272/-, కోహినూర్ 614/-, మోనిక్సు 483/-, పోలాపూరు 6200/-, సింప్లెక్సు 222/-, స్వదేశీ 554/-, విష్ణుమిల్లు మూది 1600/-,

మిశ్రమములు

ఆల్‌కాక్ 690/-, బిలాపూర్ షుగర్ 284/-, బొంబాయి, బర్మా 606/4 బొంబాయి బర్మా (కొత్తది) 192/8 బొంబాయి స్టీం 480/-, బొంబాయి టెలిఫోన్ 85/-, బొంబాయిట్రామ్ 165/-, బ్రిటిష్ బర్మా పెట్రోల్ 3-14.0, సింధియా స్టీం 28/13, భవరాజ్‌పూరు 54-8-0, ఆంధ్రవల్లి 1755/-, తాతా పవర్ 1842/8, తాతా హైడ్రో 90/-, తాతా స్టీల్ (డిఫర్డు) 2320/-, తాతా (ఆర్డినరి) 423/8, ప్రెమియర్ కన్‌స్ట్రక్షన్ 137/8, ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ 36/14, బర్మా కార్పొరేషన్ 4/15/, ఇండియన్ కాపర్ 2/9/6, ఎలెక్ట్రిక్ లైటింగు 13/-, బొంబాయినుబర్మా 185/-

సిమెంటు

అసోసియేటెడ్ సిమెంటు కంపెని 199/8 న్యూ ఇండియా ఇష్షుబెల్సు 60/-, తాతా స్టీల్ 1-వ ఋణము 216/4
,, 2-వ ఋణము 154/12

బ్యాంకు

సెంట్రల్ బ్యాంకి 54/12, ఇంపీరియల్ పూర్తిగా చెల్లించినది 1625/-, సగము చెల్లించినది 405/-, బ్యాంకు ఆఫ్ ఇండియా 150-0, రిజర్వు బ్యాంకు 112/8

చెన్నపురి ధరలు

చెన్నపురి, నవంబరు 26:—

ఇండియాప్రభుత్వ ఋణపత్రములు 2¾% 1948-52 98/2/0 3% 1941 100/-, 3% 1951-54 99-13-0 3% డిఫన్సు ఋణము 1946 102-0-0 3% 1963-65 95-0-0 3½% జి. పి. 96-0-0 3½% 1947-50 103-4-0 4% 1948 103/12 4% 1960-70 111-0-0, 4½% 1955-60 114-13-0 5% 1945-55 111/0.

వేరుసెనగలు

చెన్నపురి, నవంబరు 26

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

మెషిన్‌పప్పు ఆఫీసురకం	33-10-0	
స్థానిక రకం		
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) వెల చెక్కురకం	65 -	66/-
ఎక్స్‌పెల్లర్	71-0-0	72 0-0
పెంకాయనూనె కాండి పెనాంగ్ 500 పౌనులది వెల కొలొంబో	76-0-0	77-0-0
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు		
సర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం	80-0-0	

చక్కెర ధరలు

ప్యారీ		స్థానికలేదు
కాన్పూరు	31-0-9	31-8-9
ఉయ్యూరు		స్థానికలేదు
పామర్లకోట		31-8-9

వెండి బంగారు ధరలు

చెన్నపురి, నవంబరు 26:—

సవరను 1-కి (బోకుధర)	29-14-6
సవరను 1-కి (చిల్లరధర)	29-15-0
మింటుబార్ గోల్డు తు॥1-కి (రెడి)	44-7-0
,, ,, (వా)	44-5 0
గోల్డుమూసా తులము 1-కి	44-4-0
సీసు వెండి తులము 100-కి (రెడి)	63-13-0
వెండి ,, (వాయి)	62-14-0
వెండి తులము 1-కి	0-10-6

రేడియోవార్తలు

(27-11-1941)

మదరాసు స్టేషను

(వి. యు. యం. 211 మరియు 41-27 మీటర్లు) ఉదయం 7-30 గం. తెలుగులో వార్తలు. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. వర్తమాన విషయాల ప్రసంగం లేదా సంగీతం. 8-0 గం. హిందూస్థానీ రికార్డులు. 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. శ్రీ యస్. ఇంద్రగోపాలచెట్టి (ఫిడేలు) 9-0 గం. ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నం: 1-0 గం. శ్రీ సి. వి. కృష్ణమూర్తి అయ్యగారు (గాత్రం) 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. కళాశాలలకై ప్రసారం. 1-50 గం. గ్రామఫోను రికార్డులు. 2-0 గం. తమిళము: వార్తలు. 2-5 గం. తెలుగులో వార్తలు. 2-10 గం. శ్రీ సి. వి. కృష్ణమూర్తిఅయ్యగారు (గాత్రం) 2-40 గం. ఫిలింపాటల రికార్డులు. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయంకాలం: 4-0 గం. పిల్లలకై ప్రసారం. (తమిళం) 4-30 గం. యూరోపియనుసంగీతపు రికార్డులు. 5-0 గం శ్రీ యస్. ఇంద్రగోపాలచెట్టి (ఫిడేలు) 5-45 గం. ఇటీవల గ్రామఫోను రికార్డులు. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం శ్రోతలనుండి లేఖలు. 6 15 గం. "ఆంబరీష" (తెలుగునాటకం) (ప్రయోగ్) 6 35 గం. శ్రీ యస్. కోదండపాణి (మురళి) 7-0 గం. వార్తావిశేషాలు (శ్రీ నార్ల వెంకటేశ్వరరావు) 7-10 గం. జంతుశాస్త్రేళ్లినం. 7-25 గం. వాణిజ్యవార్తలు. 7-30 గం. తెలుగులో వార్తలు. 7-45 గం. తమిళమున వార్తలు. 8-0 గం. తిరుచినాపల్లిలోవలె. 9-15 గం స్థానికవార్తలు, ప్రకటనలు. 9 20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి వార్తలు. 9-45 గం. యుద్ధవార్తల విమర్శ (బి. బి. సి. ప్రసారం) 10-0 గం. నుండి 87-34 మీటర్లలో వలె. 10-30 ముగింపు

(60 98 మీటర్లు.) సాయంకాలం: 4-0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్లలోవలె. 5-45 గం. విరామం.

(87-34 మీటర్లు.) 6-0 గం. నుండి 6-35 గం. వరకు 211 మీటర్లలో వలె. 6-35 గం. మళయాళంలో వార్తలు. 6-45 గం నుండి 7-45 గం. వరకు 211 మీటర్లలోవలె 7-45 గం. గ్రామఫోను రికార్డులు 8-0 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలోవలె 9-30 గం. శ్రీ యస్. కోదండపాణి (మురళి) 10-0 గం. హిందూస్థానీ రికార్డులు. 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

1 వ ప్రసారం (396 మీటర్లు.) ఉదయం: 7-30 గం. సంగీతం. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. కుమారి కే. లక్ష్మి కుమారి కే. వేదం (గాత్రం) 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8.25 గం. గ్రామఫోను రికార్డులు. 9-0 గం. ముగింపు.

2-వ ప్రసారం. మధ్యాహ్నం: 1-0 గం. ఫిలింపాటల రికార్డులు. 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. కుమారి కే. లక్ష్మి, కుమారి కే. వేదం (గాత్రం) 2-0 గం. తమిళమునవార్తలు. 2-5 గం. విద్యావిషయిక ప్రసారం. 2-30 గం. ముగింపు.

3-వ ప్రసారం. సాయంకాలం 5-0 గం. శ్రీ మైసూరు వి. దొరస్వామి అయ్యంగారు (వీణ) 5-45 గం. సంగీతపాఠం. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. గ్రామీయులకై ప్రసారం. 6-30 గం. శ్రీ మైసూరు వి. దొరస్వామి అయ్యంగారు (వీణ) 7-0 గం. వర్తమాన విశేషాలు. 7-15 గం. తమిళమున యుద్ధసహాయ్య ప్రసంగం. (శ్రీ వి. శేషశాయి) 7-30 గం. ప్రకటనలు, ప్రభాత్ రికార్డులు. 7-45 గం. తమిళమున వార్తలు. 8-0 గం. శ్రీ వెంబై వైద్యనాథభాగవతగణ (గాత్రం), శ్రీ మైరూరు టి. సురరాజప్ప (ఫిడేలు), శ్రీ ఉమయాల్పురం యస్. గణేశయ్యరు (మృదంగం) 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. యుద్ధవార్తల విమర్శ (బి. బి. సి. ప్రసారం.) 10-0 గం. ముగింపు.

(28-11-1941)

మదరాసు స్టేషను

(వి. యు. యం. 211 మీటర్లు 41-27 మీటర్లు) ఉదయం: 7-30 గం. తెలుగులో వార్తలు. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. సంగీతం లేదా వర్తమానవిషయాల ప్రసంగం. 8-0 గం. శ్రీమతి యం. ఆర్. సంతానలక్ష్మి రికార్డులు. 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. శ్రీ యం. అబ్రహాము భాగవతరు (గాత్రం) 9-0 గం. ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నము 1-0 గం. శ్రీ యం. అబ్రహాము భాగవతరు (గాత్రం) 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం శ్రీలకై ప్రసారం (తమిళం) 2-0 గం తమిళమున వార్తలు. 2-5 గం. తెలుగులో వార్తలు. 2-10 గం. హైస్కూళ్లకై ప్రసారం. 2-30 గం. ట్రాఫల్గరులో సెల్సన్ ప్రభు (నాటిక) 2-40 గం. గ్రామఫోను రికార్డులు. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయంకాలం: 4-0 గం. పిల్లలకై విద్యావిషయిక ప్రసారం. (తెలుగు) 4-30 గం. యూరోపియను సంగీతపు రికార్డులు. 5-0 కుమారి చూడామణి (గాత్రం) 5-45 గం. ఏ. ఐ. ఆర్. గోష్టిగానం. 6-0 గం. ఆంగ్లమున వార్తలు 6-5 గం. శ్రీ యం. యస్. వెంకటవరదపిళ్లై (గాత్రం) 6-35 గం. శ్రీ శిష్టు శ్రీరామశాస్త్రి (వీణ) 7-0 గం. తమిళమున ప్రపంచవార్తల విమర్శ (శ్రీ ఏ. యస్. శివరామన్) 7-10 గం కుమారి చూడామణి (గాత్రం) 7-25 గం వాణిజ్యవార్తలు. 7-30 గం. తెలుగులో వార్తలు, 7-45 గం. తమిళమున వార్తలు 8-0 గం. కుమారి చూడామణి (గాత్రం) 8-15 గం. వెనిశ్వరకుడు షేక్స్పియరు నాటకం. 9-0 గం. ప్రపంచ విషయాలు బి. బి. సి. ప్రసారం) 9-15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు 9-30 గం. బి. బి. సి. వార్తలు 9-45 గం. యుద్ధవార్తల విమర్శ (బి. బి. సి. ప్రసారం.) 10-0 గం. ఢిల్లీలో వలె (హిందూస్థానీ సంగీతం) 10-30గం. ముగింపు.

(60-98 మీటర్లు.) సాయంకాలము 4-0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్లలో వలె. 5-45 గం. విరామం.

(87.34 మీటర్లు) సా. 6-0 గం. నుండి 6-5 గం. వరకు 211 మీటర్లలో వలె. 6-5 గం. గ్రామీయులకై ప్రసారం (తెలుగు) 6-35 గం. కన్నడమున వార్తలు 6-45 గం. నుండి 7-45 గం. వరకు 211 మీటర్లలో వలె 7-45 గం. శ్రీయం. యస్. వెంకటవరదపిళ్లై (గాత్రం) 8-0 గం. నుండి 9-30 గం వరకు 211 మీటర్లలో వలె. 9-30 గం. శ్రీ శిష్టు శ్రీరామశాస్త్రి (వీణ) 10-0 గం. యూరోపియను సంగీతం. 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లిస్టేషను

1-వ ప్రసారం. (396 మీటర్లు.) ఉదయం: 7-30 గం. గ్రామఫోను రికార్డులు. 7-40 గం తమిళమున వార్తలు. 7-50 గం కొరానుపఠనం. 8-0 గం. గ్రామఫోను రికార్డులు. 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. ఫిలింపాటల రికార్డులు. 9-0 గం. ముగింపు.

2-వ ప్రసారము. మధ్యా: 1-0 గం. గ్రామఫోను రికార్డులు. 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. వాద్యసంగీతం. 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. విద్యావిషయిక ప్రసారం. 2-30 ముగింపు.

3 వ ప్రసారం. సాయంకాలం: 5-0 గం. శ్రీమతి కమలా కృష్ణమూర్తి (గాత్రం) 5-45 గం. రేడియో వాద్యగోష్టి. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. గ్రామీయులకై ప్రసారం. 6-30 గం. శ్రీ కంజీవరం వి. గంగాధరంపిళ్లై (నాగస్వరం) 7 0 గం. మహాకావ్యాల పఠనం. 7-15 గం. ప్రపంచ విషయాలు (బి. బి. సి ప్రసారం) 7-30 గం. ప్రకటనలు, తమిళనాటిక. 7-45 గం. తమిళమున వార్తలు. 8-0 గం. శ్రీ కంజీవరం గంగాధరంపిళ్లై (నాగస్వరం) 8-45 గం. శ్రీమతి కమలా కృష్ణమూర్తి (గాత్రం) 9 20 ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి వార్తలు. 9-45 గం. యుద్ధవార్తల విమర్శ బి. బి. సి ప్రసారం.) 10-0 గం. ముగింపు.

చెన్నరాష్ట్రపు లాయరులసభ మదరాసులో క్రిష్టమునందు జరుగును.

బొంబాయి పంటలు

బొంబాయి, నవంబరు 25:—

గోధుమలు	(మే)	రూ	6-14-6
జవిశెగింజలు	(మే)	రూ	9-5-9
వేరుసెనగలు	(ఫిబ్రవరి)	రూ	44-6-6

(అ. ప్రె.)

మద్రాసు గవర్నరు యుద్ధనిధి

మదరాసు, నవంబరు 25:—

మదరాసు గవర్నరు యుద్ధనిధికి నిన్నటి వరకు 1,68,27,894-7-1 రూపాయిలు వసూలయినట్లునునిన్నటిరోజున 34 268 11-8 రూపాయలు వచ్చినట్లును గౌ॥ రెజిస్ట్రారు తెలుపుచున్నారు. పశ్చిమగోదావరి నుంచి నిన్న మాత్రము 30 వేల రూపాయలువచ్చినవి ఇప్పటికిని ప్రధానస్థానము తూర్పుగోదావరి ఆక్రమించుచున్నది. నిన్నటివరకు 12,25,648-8-11 రూపాయ లిచ్చినది.

మదరాసు విక్రయపన్ను

67 లక్షలు వసూలయింది

మదరాసు, నవంబర్ 25:—

1940-41 సం॥నందు మదరాసు వస్తువిక్రయపన్ను చట్టం అమలుజరిగిన విధం రివెన్యూ బోర్డు వారు ప్రకటించిరి. ఈ సాలు నరూ 68, 21, 889 పన్ను, నిరిటి బాకీలతోగూడ వసూలు కావలసి యుండగ రూ 67,40,641 వసూలయింది. బాకీయున్న మొత్తం నూటిలో 1.2 మాత్రమే నిరుడు 7.7% బాకీ మిగిలింది.

యుద్ధంవలన సరకు రవాణాకు నౌకలు లేక తోళ్లవ్యాపారము తగ్గిపోయింది. చట్టములో 6 వ సెక్షను ప్రకారము ఒసంగబడిన సౌకర్యంవలన పని కొంచెం కష్టముగానేయుంది. కాని యిదివరకు కన్న యిప్పుడు బాగున్నది. పన్ను ఎగవేతలు పెద్దగా లేవు. అడితిదారుల వ్యాపారానికి వేరే లెక్కలు వేయడం చాల మంది చేయకుండావున్నారు, కాని 8 వ సెక్షను అమలుజరుపుటకు కడవతడవకు పంపే ఉత్తరువులు ఉద్యోగులకు తోడ్పడిగలవు. వ్యాపారస్థులు ఎక్కువ ప్రతికూలంగా లేరు. వారు యీపన్ను భారం వస్తువులు కొన్నవారిమీదే తోసేస్తున్నారు. పన్నునుండి మినహాయింపబడిన వ్యాపారస్థులుగూడ వస్తువులు కొనేవారివద్ద పన్నుమాత్రం వసూలుచేయుచున్నారు. పన్నునుండి తప్పించుకొనే అవకాశాలు చాలా యుంకా వుంటున్నాయని రివెన్యూబోర్డు వారు తెలిపిరి.

నిమ్నజాతుల పాఠశాలలు

1940-41 సం॥నందు చన్నరాష్ట్రములో షెడ్యూల్డు తరగతుల ప్రత్యేక పాఠశాలల సంఖ్యయు, అందు చేరిన విద్యార్థులసంఖ్యకూడ హెచ్చింది. సవర్ణుల కుద్దేశింపబడిన పాఠశాలలో ఉపాధ్యాయులు 1-గను న్న షెడ్యూల్డు తరగతి ఉపాధ్యాయుల సంఖ్య 1001 నుండి 1159 వరకు పెరిగినందుకు ప్రభుత్వంవారు సంతసించుచున్నారు.

తూర్పు గోదావరి, పడమట గోదావరి, కృష్ణ, గుంటూరు, బళ్లారి, కడప, నీలగిరి, మలబారు, దక్షిణకన్నడా జిల్లాలందు అవర్ణ తరగతి బాలబాలికలకు పోర్టుకొనుట లేదని విద్యాశాఖ డైరక్టరుగారు విమర్శించుచున్నారు. పాఠశాలల యజమానులకు జిల్లా విద్యాశాఖాధికారులు ఒత్తిడి కలిగించేటట్లు డైరక్టరుగారు ఉత్తరువులు పంపెదరని ప్రభుత్వంవారు ఆశించుచున్నారు.

నిమ్నజాతుల విద్యార్థులకు ప్రవేశలేక పాఠశాలకు ప్రభుత్వంవారి రికగ్నిషను తొలగించవలెనని డైరక్టరుగారు ఉత్తరువుచేసిరి. ఇతరు మించిన ఉత్తరువులు అవసరంలేదని ప్రభుత్వంవారు తలచుచున్నారు.

ఉద్యోగుల మార్పులు

కింగు ఇన్‌స్టిట్యూటుడైరక్టరు లెఫ్. తియడారుగారు పేరే పని యుండున్నందున మేజరు పద్మనాభమీననుగారు డైరక్టరుగను, శేషాద్రినాథనుగారు 1 వ అసిస్టెంటు, రావు బహదూరు సి. రామమూర్తిగారు 2 వ అసిస్టెంటు డైరక్టరులుగను నియమింపబడిరి.

ఎస్. దొరైరాజయ్యరుగారు, మదరాసు సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరుగ నియమించిరి.

సి. పి. సుబ్రహ్మణ్యంగారు కృష్ణాజిల్లా పంచాయతీ ఆఫీసరుగ నియమింపబడిరి.

మదరాసు విశ్వవిద్యాలయం రిజిస్ట్రారు మకుటిమగారి సెలరోజులసెలవులో సి. ఆర్. గణపతిగారు రిజిస్ట్రారుగ నియమింపబడిరి.

పశువభివృద్ధి సంఘము

మదరాసుప్రభుత్వంవారు నియమించిన పశువభివృద్ధిసంఘంవారు సాధారణ సమావేశము నేడు అడ్వొకేటుగారి అధ్యక్షతను సమావేశమయిరి. బొంబాయిలో జరుగు పశుప్రదర్శనమునకు రైతులుపంపు పశువులు గాడ్రెజు ఖర్చులకుగాను రైతులకు రు 1400, రూ 1560 యిచ్చుటకు తీర్మానించబడెను పశువైద్యకాంపౌండరుల ట్రెయినింగు తరగతి స్థాపించవలెననియు, అందు రెండు స్థానములు సహకారసంఘములకు ప్రత్యేకించవలెననియు తీర్మానించిరి.

"ఉపనిషద్విహారము"

స్వస్తిశ్రీ నృప సం॥ మార్గశీర్ష శుక్ల దశమీ శుక్రవారం (28-11-41) సాయంకాలం 4-45లకు అయ్యంకోనేటి పశ్చిమగట్టున అద్వైతసభాపక్షమున నిర్మింపబడుచున్న "ఉపనిషద్విహారము" అను భవనమున గృహప్రవేశ మహోత్సవము జరుగుననియు, ఆయుత్సవమునకు శ్రీ విజయనగరం మహారాజకుమార్ సర్ విజయానందగజపతిరాజు యం. యల్. ఏ. వారు అధ్యక్షతవహింతురనియు, ఆసమయమున గ్రంథాలయ స్థాపన మహోత్సవమును శ్రీ జయపురము మహారాజ సాహిత్యసమ్రాట్టు శ్రీ విక్రమదేవవర్మ డి లిట్. వారు జరుపుదురనియు అధ్యక్షులు తాతా సుబ్బరాయశాస్త్రిగారు విజయనగరంనుంచి వ్రాయుచున్నారు.

చాల శక్తి గలిగియున్నాడు...

ఎందుకనిన ఇతడు వాడుచున్నది
డాల్డా వనస్పతి

డాల్డా వాడుటకు మొదలిడుటచే ఎక్కువ ఆరోగ్యమును అనుభవించు వేలకొలదిమంది నిరక్షరులు. చమురుతో వండు యావత్తు వంటకములకు డాల్డా చాల శ్రేష్ఠమైనది. వీర్యము వృద్ధి చేయగలదియు, శక్తి నివ్వగలదియునై, దేహమునకు అత్యావశ్యకమైన విటమిన్లను గలిగియున్నది. డాల్డాలో జంతు సంబంధమైన కొవ్వు లేనేలేదు. తయారగునపుడు ఇది శాకబడదు. శీలవేయబడిన టిన్నులలోనే అమ్మబడుటచే దీనిని కత్తిచేయుట అసాధ్యము. మఱియు నుమ్ము చేతను, ఈగలచేతను, ఇది మలినమగుటలేదు.

డాల్డాతో చేసిన పూరీలు మిగుల రుచిగానుండును.

కేకులు పులుసు, అన్నములో కలుపుకొనుటకును, తీపి భక్ష్యములను పూరీలను చేయుటకును, వెపాలీలు, ఫోలీలు వీనిపై జేకొనుటకును డాల్డా చాల యుక్తమైనది, మేలైనది. డాల్డాను వాడుట మలభరితమే. ఒక మిల్లి గరిటెడు జేకొనుము. ఈ కాలి అన్నముపై పారాగిడుగ వాడుటల్లు జేకొనుము.

డాల్డా ప్రతి నెలను పైకము చేర్చుటకు తోడ్పడును.

డాల్డా చాల బలము. పుష్టి లాభము పొందుటకు కొంత డాల్డాను వాడినను చాలు. వదలక డాల్డాను వాడిన నీ ఖర్చు తెగును. సర్వదా డాల్డా వాడుము.

సీలు వేసిన 2, 5, 10-పౌండ్ల టిన్నులు అన్ని అంగళ్లలోను అమ్మబడును.

ఇది శుద్ధమైనదనుటకు రూపాయిలు 1000 గ్యారంటీ

THE HINDUSTAN VANASPATI MANUFACTURING CO., LTD., BOMBAY HVM. 11-169 TL.

శ్వాసకోశపు, రొమ్ము బాధలకు

వేసికో
సిరోలిన్ రోజ్ ఇవ్వండి

స్వల్పతాత్కారము చేసినను తీవ్రరోగలకు లోనగును
సిరోలిన్ నిరపాయకరమైన లంగ్‌టానిక్ పిన్న పెద్ద లందరికి.

FOMBAY MUTUAL LIFE SURANCE SOCIETY, Ltd.

బాంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

(స్థాపితము 1871.)

భారతదేశమున అనాదిగానున్న గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు.

గత 70 సం॥నుండి భారతదేశమునకు సేవచేయుచున్నది

హెడ్ ఆఫీసు:
బాంబే మ్యూచుయల్ బిల్డింగు,
ఫోర్టు, బొంబాయి.

సరసమైన షరతులకు ఏజంట్లు కావలెను.

ఈదిగువ అడ్రసుకు దరఖాస్తులను పంపుడు:
యస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు,
మదరాసు రాజధాని, తిరువాన్మియూరు. కొచ్చిన్ సంస్థానములకు చీఫ్ ఏజంట్లు:
378, చైనాబజారురోడ్ మదరాసు.

అల్మండు జెమ్ము పోమేడ్
బాదమత్తైలం చేర్చినం
దున కన్నులకు చలువ చేయును

ఆంధ్రపత్రిక

రూ. సం. రత్నపురుషవటి
బలము, యౌవనము, తేజస్సు నిచ్చును.
ఈశ్వర ఫార్మసీ, పి.బి.127. మద్రాసు.

ఆంధ్రమహాసభ, విశాఖపట్టణము



పత్రికాసంపాదకులు విలేఖరులతో నున్న ఆంధ్రమహాసభాధ్యక్షులు సర్ విజయగారు ముందువరుస:- కోటగిరాజు రామారావుగారు, (లక్నో) కో. రామకోటీశ్వరరావుగారు, అధ్యక్షులు, శంభుప్రసాదుగారు ఉ. కాళిదాసుగార.

అధ్యక్షులుగల సర్ విజయగారు, ఆ. సం. అధ్యక్షులగు పట్టాభి రామరెడ్డిగారు, గౌ॥ బి. సాంబమూర్తిగార్లు



అధ్యక్షులు తమ ఉపన్యాసమును చదువుట



ఆ డిలో జరిగిన ఆయుర్వేద అధ్యాపక శిక్షాపరిషత్తు ఆఖరు సమావేశము

ఆంధ్రమహాసభ

దిగ్విజయంగా జరిగింది

సింహావలోకనం

(విమర్శకుడు)

విశాఖపట్నం, నవంబరు 25:—

శ్రీప్రకాశంపంతులుగారి గంభీరప్రసంగముతోను శ్రీసాంబమూర్తిగారి స్థాయీసంఘసారథ్యంతోను 22 వ ఆంధ్రమహాసభ మొన్నటి రాత్రి ప్రొద్దుపోయి ముగిసింది. 21, 22, 23 తేదీలలో యిక్కడ సింహాద్రి తిరునాళ్ళలాసభలు జరిగాయి. ప్రకాశంగారు సర్వత్యాగాలకు అందరూ సిద్ధంగా ఉండాలనే సవరణగూడ అవసరమైనా తీర్మాన ఆచరణ భాగానికి ప్రత్యామ్నాయంగా పెట్టకుండా ఉంటేనే సభ సార్థకమయ్యేదని కొందరనుకున్నారు. ప్రకాశంగారి ప్రసంగంతో మంత్రోచ్చారకుని మాటల పగిది, ఇంద్రజాలికుని విద్య మాదిరి సవరణలన్నీ ఎగిరిపోయాయి. ప్రజాప్రతినిధివర్గంప్రభుత్వం స్థాపించేటప్పుడు ఈరాష్ట్రవిషయం ఖండితంగా తేలితేనేగాని మంత్రి పదవులు స్వీకరించరాదని అసలు తీర్మానంలో చేసిన ఏర్పాటు ఉంటేనే మొదటిభాగానికి రెండవ భాగం కృతిగలిగిఉండేదని కొందరు ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. అధ్యక్షులు పెద్దపులి (అనగా ఆంధ్రకేసరి) వచ్చి సవరణలన్నీ మింగేసిందనే టప్పటికి సభ్యులు నవ్వారు. అంటే అధ్యక్షుడు ఇతరవరకు నే సింహాన్ని చంపలేదని పెద్దపులినేపేటాడామని అందువల్ల అట్లా చెప్పామన్నారు. స్థాయిసంఘంలో తీర్మానాలు రాష్ట్రీతరాంధ్రుల ఎడ సానుభూతి తెలుపుచు చేసిన ఇంకొంచెం ఓర్పు శాంతి కాలవ్యవధి, ఆయా తీర్మానాల ఛర్చకు ఉపయోగించి ఉంటే బాగుండేదని రాష్ట్రీతరాంధ్రులు అభిప్రాయపడ్డారు, వారితో ఒకరిని ఒకసంయుక్త కార్యదర్శిగా అన్నా తీసుకుంటే బాగుంటుందని కొందరుసూచించారు మొత్తం మీద ఖరక్‌పూర్, కలకత్తా, నాగపూర్, బొంబాయి, కల్యాణి ప్రాంతాలనుండి సర్కారుల నుండి తగినంతమంది సుమారు 650 మంది ప్రతినిధులు వచ్చినా రాయలసీమనుండి తగినంతమంది నాయకుల ప్రతినిధులు రాకపోవటం విచారణీయాంశం. సభాధ్యక్షులయిన అనంతశయనంగారుగాని కార్యదర్శిఅయిన వరదాచారిగారుగాని తాము రాలేకపోయినమాట అట్లాఉండగా ఒక సందేశమయినా పంపలేక పోయారే అని ప్రతినిధులనుకున్నారు.

శ్రీ కోటిరెడ్డి, పాపన్నగుప్త కలచర్లవేణు వెంకట్రమణాచార్యులు, పెదసుబ్బరాయుడు గారలు సభను విజయవంతంగా కోరుతూ, తాము సభకు సర్వవిధాల తోడ్పడతామని పంపిన సందేశాలు కొంత కొరతను తీర్చినవి. అధ్యక్షులు సెలవిచ్చినటుల ఈసభలు మన శాసనసభ్యులకు వదలిపెట్టేందుకు తోడ్పడినాయి. ఇకముందైనా వారు ఈరాష్ట్రం విషయం శ్రద్ధవహించకపోతే వారికి తగిన సమాధానం చెప్పటానికి సిద్ధంగా ఉండండని చెప్పిన మాటలు ప్రజలు హర్షించారు. ఆంధ్రదేశంలో సంచారంచేసి, సంగతులు తెలుసుకోవాలని సర్ విజయగారు ఆత్రతతో ఉన్నారు. పండ్రంగివారి పలుకులు ప్రేక్షకుల నుట్టూత లూగించాయి. మొన్నరాత్రి 'మధుసేవ' ఆ క్రితంరాత్రి 'ఆంధ్రజ్యోతి' నాటక ప్రదర్శాలు జరిగినాయి. ప్రతినిధులకు తగిన భోజనవసతులు చేశారు.

ఈ సభలు ఇంత జయప్రదంగా సాగించడానికి శ్రీ మారేపల్లి రామచంద్రశాస్త్రిగారి అదృశ్యహస్తం అకుంఠిత శ్రమ, అని చెప్పడం ఎంతమాత్రం అతిశయోక్తికాదు. ఆహ్వాన సంఘాధ్యక్షులు ఆంగ్లంలో ప్రసంగించకుండా, ఉంటే, కొంచెం జాగ్రత్తగా వ్యవహరించిఉంటే, ఆ కొంచెంకల భాజరిగి ఉండకపోయేది. సభఅంతా సక్రమంగా, సరసంగా, సవ్యంగా జరిగిపోయేది. వారు విషయనిర్ణయ సభానంతరం స్వచ్ఛందసేవకులు అంతగ సేవచేయడానికి సన్నద్ధమై యుండగా పోలీసువారి సహాయాన్ని అర్థించడం, మాటను సమర్థించుకోవటం అపూర్వంగానూ, అవమానకరంగానూ ఉన్నాయని కొంతమంది ప్రతినిధులు ఆక్షేపించారు. ఆ సంఘటనతప్పితే, ప్రారంభసభలు ఆశేషుగ యుద్ధాన్నిగురించి ప్రచారంగా చెప్పటానికి యత్నించిన మాటలు సభ్యుల ఆక్షేపణలు విసర్జిస్తే సభ, దివ్యజయంగానే జరిగిందనవచ్చు. పాలకేకపోవడం ఒక సుగుణం చుట్టూ పచ్చని పృథివితో ఉన్న కొండల సుందర దృశ్యం, ఉన్నతప్రదేశం, గంభీరమైన సముద్రతరంగాహోరు, చల్లనిపిల్ల వాయువులు, హాయినిగూర్చే ప్రశాంత వాతావరణం సభకు బ

(3 వ కాలము చూడుడు)

కాంగ్రెస్‌మహాసభవారి వైఖరి

డా॥ పట్టాభి ప్రకటన

వర్కింగ్ కమిటీ, అ. భా. కా. కమిటీ సభలు నిశ్చయముగా జరుగును

బందరు, నవంబరు 25:—

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ, అ. భా. కా. కమిటీ సభ త్వరలో జరుగుట నిశ్చయము. ముందు కాంగ్రెసువారేమినిర్ణయింతురో ఎవ్వరుచెప్పజాలరు. రాజకీయఖైదీలవిడుదల ఎంతత్వరగా జరిగిన అంతత్వరగా వర్కింగ్ కమిటీ, అ. భా. కా. కమిటీ సభలు జరుగును అని వార్ధాలో మహాత్మునితో మాట్లాడి వచ్చియిచ్చటికి తిరిగివచ్చిన డా॥ పట్టాభి సీతారామయ్యగారు చెప్పిరి.

వార్ధాలో కాంగ్రెసు మహానాయకుల సంభాషణల మూలకముగా కాంగ్రెసు వైఖరిలో నేమైన మార్పుండునాయని యడుగగా ప్రస్తుత స్థితిగతులలో జరగను సంభాషణలు యిష్టాగోష్ఠిగా మాత్రమే జరుగనీలుండును. వానినిలో యదమిద్ధమని నిర్ణయములు చేయవీలుండదు. అదిగాక కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడు పండిత నెహ్రూగారు సంభాషణలలో పాల్గొనవలేదు కనుక యిందు విషయమై అప్పుడే యేమియు చెప్పవీలు లేదు అని డా॥పట్టాభిగా దనిరి (యు. ప్రె)

శ్రీ సుభాష్‌చంద్రబోసు

(:)

స్త్రీ వేషమున అక్షరాజ్యములకు వెళ్లెననట

అమృతబజారు పత్రికకు ప్రత్యేక కేబిలువార్త

కలకత్తా, నవంబరు 25:—

'ఎంపైరు న్యూస్' అను పత్రిక ప్రచురించిన వార్తల నాధారము చేసుకొని లండనునుండి ఒకడు సుభాష్‌బోసుగారివిషయమై అమృతబజారుపత్రికకు ప్రత్యేక కేబిలువార్త పంపుచున్నాడు. ఆ వార్తలలో ఈ క్రింది విషయములు కలవు.

స్త్రీ వేషములో సుభాష్‌చంద్రబోసుగారు భారతదేశమునుండి వెళ్లిపోయిరి. అక్షరాజ్యముల ఏజంట్ల సహాయముతో ఆయన ఆఫ్‌గనిస్థాన్, సిరియాలమీదుగా మొదట రోము చేరెను. రోమునుండి ఆయన భారతదేశమునకు వార్తలు బ్రాడ్‌కాస్టుచేయనున్నదే శించెను. కాని ఇటాలియను ట్రాన్సమిటర్లు భారతదేశమునకు వార్తలు పంపగలవి కాకపోవుటచే ఆయన బర్లిను వెళ్లెను. అచ్చటినుండి 'ఇండియనులార్డుహాహా' అను పేర భారతదేశమునందు బ్రిటిషువారికి ప్రతికూలముగా హిట్లరు చేయించున్న ప్రచారములో నొక అంగముగా శ్రీ సుభాషుబోసుగారు బ్రాడ్‌కాస్టు వార్తలు పంపుచున్నాడు"

(యు. ప్రె)

ఒరిస్సామంత్రివర్గము

శాసనసభ నెదుర్కొనగలదా?

న్యూఢిల్లీ, నవంబర్ 25:—

ఒరిస్సాలో నూతనమంత్రివర్గనిర్మాణము న్యూఢిల్లీయందు కొంత సంచలనముకలిగించినది. మంత్రివర్గము వారు ఒరిస్సా శాసనసభ నెదుర్కొనుటకు సమర్థులమనని యిటీవల నిచ్చటికివచ్చిన ఎసెంబ్లీసభ్యులు బీ. దాసు మున్నగువారివలన తెలియుచున్నది. ప్రస్తుతము ఎదిరిపార్టీకంటె మంత్రివర్గములో నొక సభ్యుడుమాత్రం హెచ్చుగానున్నాడు. క్రమక్రముగా తన పార్టీస్థితిని బలపరుచుకొనుచు, రెండు నెలలైనతరువాత శాసనసభను సమావేశపరుచుట ప్రధానమంత్రి పర్లాకిమిడి మహారాజుగారి సంకల్పమైనట్లు కనబడుచున్నది.

బొంబాయిలో మంత్రివర్గ మేర్పరచు ప్రయత్నములు

బొంబాయిలోగూడ నిట్టి మంత్రివర్గ మేర్పరచుటకు ప్రయత్నములు జరగుచున్నవని న్యూఢిల్లీలో పుకారుగా నున్నది. ఈ సందర్భమున కొందరు యిదివరకే రాజప్రతినిధిని చూచిరనియు, నిటీవల నిచ్చటికివచ్చిన బొంబాయి గవర్నరు గూడ యిందువిషయమై రాజప్రతినిధితో మాట్లాడెననియు తెలియుచున్నది. రావోవువారును అంబేడ్కారుగారు గూడ యిచ్చటికి వచ్చి రాజప్రతినిధిని చూచెను. ఆల్జీ ప్రభుత్వముకంటె మైనారిటీల ప్రభుత్వమే ఉత్తమమనుటచేత ప్రతిపక్షవర్గములవారు మైనారిటీ మంత్రివర్గముల నేర్పరచు విషయమై కాంగ్రెసువారు విచారింపవీలైనన, కాంగ్రెస్ నాయకు లీ మంత్రివర్గములవ నడుపుట కంగీకరింపరాదని కాంగ్రెసు ప్రముఖులు తలచుచున్నట్లు తెలియుచున్నది.

(ప్ర. వి)

సమ్మెల శాసనము

ఆవశ్యకతను రిపబ్లికనుపక్షము గూడ గుర్తించుట

త్వరలో కాంగ్రెసు సభలలో చర్చకు వచ్చును

రూజ్వెల్టుగారి సంప్రతింపులు ఫలించుట

వాషింగ్టను, డిశంబరు 25:—

అమెరికా సంయుక్త రాష్ట్రముల యుద్ధపరిశ్రమలలో సమ్మెలవల్ల పని నిలిచిపోకుండ ఎట్టిశాసన మొనరింపవలెనను విషయమై రూజ్వెల్టుగారు సోమవారము రాత్రి కాంగ్రెసు సభ్యులతో సంప్రతింపులు జరిపిరి. తమ పక్షమును డెమోక్రాటిక పక్షమువారినేగాక ప్రతికూల పక్షమునకు సంబంధించిన కాంగ్రెసు సభ్యప్రముఖులను గూడ వారిందరుగారు పిలిపించిరి. యుద్ధపరిశ్రమలలో సమ్మెలు నివారించుట అవసరమని వీరందరూ అంగీకరించిరని ప్రతినిధులసభలో డెమోక్రాటిక పక్ష నాయకులగు మా కార్మాక్ గారును రిపబ్లికను పక్ష నాయకులగు మార్టిను గారు గూడ చెప్పిరి.

ధరల నిర్ణయపు బిల్లుపై చర్చ ముగియగానే కాంగ్రెసు సభలలో సమ్మెల బిల్లు చర్చకు వచ్చును.

నిర్బంధ మధ్యవర్తిత్వమును ఏర్పాటు చేయుటకు ఈబిల్లు అవకాశ మొసగును.

ఇటీవల సెనేటు సభలో కానల్లీ గారొక బిల్లును ప్రవేశపెట్టియుండిరి. సమ్మెలు జగగ యుద్ధ పరిశ్రమలను ప్రభుత్వమువారె స్వాధీన పరచుకొని నడుపుటకీ బిల్లుఅధికార మొసగు చున్నది: ఆ బిల్లును గురించి సెనేటుస్థాయి సంఘము ఎదుట సాక్ష్యమిచ్చుచు నాకాదళ శాఖ సహాయమంత్రి పోర్‌స్టాల్ గారిట్లు చెప్పిరి—

యుద్ధసన్నాహములు జరుగగలసిన సమయమున కార్మికులు యజమానులబలాబలములు పట్టి సమ్మెలఫలితము లేలనిచు పద్ధతి ఎంతమాత్రము అనుసరణీయము కాదు. ఆ విధముగా సమ్మెలుగలయవరకు మధ్యవర్తిసంఘమును కోరితి.

అబిసీనియా యుద్ధం

టడ్డామిట్టను బ్రిటిషువారు పట్టుకొనిరి

నైరోబీ, నవంబరు 25:—

కొండాటకు ఏడుమైళ్ల దూరమున నున్న టడ్డామిట్టను ఆగ్నేయప్రాంత బ్రిటిషుసేనలు పట్టుకొన్నవి. ఉత్తరమున జేరధక్తుడు ఓం అగరుమండి వెలువడి రెండువేనములు పోరాడి ఒక శత్రుస్థానమును పట్టుకొనిరి. అందులోని నూరుమంది శత్రుసైనికులను హతమొనర్చిరి. లేదా ఖైదుచేసిరి. మరొక మకాంలో యాభైమందిని ఖైదు చేసిరి బ్రిటిషు శతఘ్నులు శత్రుస్థానములపైన, అజాజో నిమూనా శిఖరంపైన అగ్ని కురిపించుచున్నవి. అజాజోవద్దగల కొండమీద కల్నల్ టాబ్లీ బలముపై దక్షిణాఫ్రికా విమానములు బాంబులు వేసెను. అని అధికార ప్రకటన తెలిపెను.

యుద్ధపరిశ్రమలలో పనిఆగిపోవుట నష్టకరము. ఇట్లు జరుగుటవల్లనే ఫ్రాన్సు పడిపోయెను.

మన దేశములో నావలకువలయు యంత్రములు సమ్మెగూలంగా తయారుకాక నిలిచిపోవుటవల్ల నావలు తయారై వాటినినడుపు యంత్రములు లేకపోవుట తటస్థించెను.

విమానఫ్యాక్టరీ సమ్మె

సెయింటులూయీ, నవంబర్ 25 —

విమానఫ్యాక్టరీలలో 8500 మంది కార్మికులు సమ్మెచేసిరి. గత మాసములో సమ్మె చేసిన వారిలో రెండువందలమంది కార్మికులను పనిలో చేర్చుకొనక పోవుట ఈసమ్మెకు కారణము.

రైల్వేసమ్మెపరిష్కారమునకు మరల యత్నము

మధ్యవర్తిసంఘము నిర్ణయించిన తీర్పుల హెచ్చింపు తమకోరికలకు తొలివడి యుండుటచేత 270000 మంది రైల్వే కార్మికులు డిసెంబరు 7వ తేదీ సమ్మెచేయుటకు నిశ్చయించిరి. తీర్పుల హెచ్చింపు విషయమై మరల విచారించి డిసెంబరు 1వ తేదీలోగా నివేదింపవలెనని రూజ్వెల్టుగారు మధ్యవర్తిసంఘమును కోరిరి.



నేను పసివాడనైనపుడు

నేను పసివాడనైయున్నప్పుడు ఫేవర్ లూబా, వారి నాజూకైన స్విస్ గడియారములలో యెక్కువ పేరు ప్రతిష్టలు సంపాదింప జొచ్చెను. నా జీవితకాలములో ప్రజలు అంతకంతకు హెచ్చుగా ఫేవర్ లూబా గడియారములను కొనుచుండుట చూచుచుంటిని. ఎందువల్లననగా గడియారములను వివేకముతో కొనుటకు యీ దేశములోని స్త్రీ పురుషులకంటె యితరులు యెచ్చటను లేరు. ఆ ఒక్కవిషయమే ఇతర గడియారము లన్నిటికంటె ఫేవర్ లూబా గడియారము ధనమునకు సరియైన విలువగలదని నమ్మకము కలిగించినది.

FAVRE-LEUBA & Co. Ltd
BOMBAY ★ RANGOON ★ CALCUTTA



గర్భిణి

గర్భధారణకాలమున "గర్భిణి" పుచ్చుకొనుట వలన సుఖ ప్రసవము, ఆరోగ్యవంతమైన బిడ్డయు కలుగును.

కెమిస్టు లందరివద్దను దొరకును

THE GARBHANI LABORATORIES, PERAMBUR, MADRAS

రాజకీయఖైదీలవిడుదల

ఇడియూ మంత్రివద్దనుండి ప్రత్యుత్తరము రాలేదు

న్యూఢిల్లీ, నవంబరు 25:—

రాజకీయఖైదీల విడుదల విషయమై నిశ్చితముగా ఇంకా యేమియు తెలియలేదు. ప్రభుత్వమువారు నిర్ణయము చేయగానే ప్రకటన గావింపబడునని అధికారులనుచున్నారు. ఇండియా మంత్రివద్దనుండి ప్రత్యుత్తరమురాలేదని యిచ్చటివారి సంభాషణలవలన తెలియుచున్నది. రాష్ట్రీయ ప్రభుత్వములవారు రాజకీయఖైదీలపట్టికను తయారుచేయుచున్నారు. ఎవరిని విడుదలచేయవచ్చునో, ఎవరిని విడుదలచేయరాదో ప్రత్యేకముగా పరిశీలించుచున్నారు. రాజకీయఖైదీలను విడుదల చేయవలెనను నూనన బయలుదేరినతరువాత మద్రాసుప్రభుత్వమువారు సత్యాగ్రహముచేసిన రాష్ట్రీయ శాసనసభ్యులను అరెస్టుచేయకపోవుటచేత, ప్రభుత్వవైఖరి మారినట్లు గ్రహింపవచ్చును.

(ప్ర. వి.)

అపూర్వ ప్రతిష్టను, తెచ్చిపెట్టినవి. నిన్న సాయింత్రం ప్యాసెంజరులో స్వీకరు సాంబమూర్తి ప్రకాశం, పళ్లంరాజు, లింగరాజు, రాఘవాచారి కోటురాజు రామారావు శంభుప్రసాదుగారలు మరికొంతమంది ప్రతినిధులు బయలుదేరి వారివారి నిర్ణీత స్థలాలకు వెళ్ళిపోయినారు. ప్రతినిధులు ఒక్కరొక్కరే వెళ్లిపోతున్నారు. అంతా నాగర్లగ్గ ముచ్చటల్లా జరిగిపోయింది. మొత్తంమీద గుంటూరు సభల అనంతరం ఇంతకాలానికి ఈ సభ జరగడం నిద్రాణమై ఉన్న ఆంధ్ర ప్రజలకు నాయకులకు ఒక హుషార్ ఇచ్చిందంటే ఆశ్చర్యం ఏముంది?

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras.